అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 01-08-2023
సంపుటి : 9 | సంచిక : 212 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు + ప్రత్యేక అనుబంధం 4 పేజీలు | వెల : 6.50

బీజేపీ ఆఫీస్ ముట్టడికి సేవాలాల్ సేన యత్నం

- ఎంపీ బాపూరావును పార్టీ నుంచి తొలగించాలని ఆందోళన
- అడ్డుకుని, అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ల నుంచి తొలగించాలని ఎంపీ సోయం బాపూరావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గిరిజనులు సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడికి యత్నించారు. బారికేడ్లను తోసుకుని ముందుకెళ్లాలని ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. బీజేపీ నుంచి బాపూరావును సస్పెండ్ చేయాలని సేవాలాల్ సేన నాయకులు నినదించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో 52 మందిని పోలీసులు అరెస్టు చేసి ఆబిడ్స్, నాంపల్లి పోలీస్‌స్టేషన్లను తరలించారు. ఆందోళన సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. బాపూరావు తన రాజకీయ లబ్ది కోసం రెండు తెగల మధ్య చిచ్చుపెట్టి లంబాడీల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మణిపూర్‌లో రెండు తెగల మధ్య చిచ్చుపెట్టిన విధంగానే తెలంగాణలోనూ ఆదివాసీలు, గిరిజనుల మధ్య గొడవలు సృష్టించి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చే కుట్ర దీని వెనుక ఉందని ఆరోపించారు. సోయం బాపూరావును బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, ఇతర నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రఘురాం రాథోడ్, ఉపాధ్యక్షులు రేఖానాయక్, నాయకులు కళ్యాణ్ నాయక్, సురేశ్ నాయక్, శంకర్ నాయక్, సంతోశ్ నాయక్, బాబూ నాయక్, పాల్గొన్నారు.

లంబాడీలకు అండగా ఉంటాం

ఎంపీ బాపూరావు వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన రిజర్వేషన్ల మీద ఆదిలాబాద్ ఎంపీ బాపూరావు చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమనీ, బీజేపీ లంబాడీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు సంజీవ్‌రావు, శ్రీదేవి ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ లంబాడీ సామాజికతెగ రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని నొక్కి చెప్పారు. గిరిజన రిజర్వేషన్లను మత రిజర్వేషన్లతో ముడి పెడుతూ.. రాజకీయం చేస్తున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎత్తేసిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇద్దరు దళిత నేతలు తమ పార్టీలో చేరడం వల్ల ఉత్తర తెలంగాణలో మరింత బలం పెరిగిందన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రం నిధులు రాష్ట్రం వద్ద ఉన్నా ఎందుకు సహకారం అందించట్లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హర్యానాలోని నుహ్‌లో ఉద్రిక్తత

మత ప్రదర్శనపై రాళ్ళు, కార్లకు నిప్పు
ఇద్దరు హెూంగార్డుల మృతి

గురుగావ్ : హర్యానాలోని నుహ్‌లో ఒక మత ప్రదర్శన సందర్భంగా రాళ్ల విసరడం, కార్లకు నిప్పంటించడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని పోలీసులు తెలిపారు. జనాలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంత ఆ ప్రాంతంలో ఉద్రికత్త నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఒక్కచోట గుమిగూడకుండా నిషేధాజ్ఞలు విధించారు. బుధవారం వరకు మొబైల్ ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేయబడ్డాయి. మతోన్మాద ఉద్రికత్తలు మరింత పెచ్చరిల్లకుండా వుండేందుకే ఈ చర్య తీసుకున్నట్లు హర్యానా ప్రభుత్వం తెలిపింది. పొరుగున గల జిల్లాల నుండి అదనపు బలగాలను తరలిస్తున్నట్లు హర్యానా హోం మంత్రి అనీల్ విజ్ తెలిపారు. హెలికాప్టర్ ద్వారా కూడా బలగాలను పంపేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. నుహ్‌లోని ఖెడ్లా మోడ్‌కి సమీపంలో వీహెచ్‌పీ చేపట్టిన బ్రిజ్ మండల్ జలాభిషేక్ యాత్రను కొంతమంది వ్యక్తులు నిలువరించారు. ప్రదర్శనపై రాళ్ళు విసిరారు, ప్రదర్శనలో పాల్గొన్న వాటిలో నాలుగు కార్లకు నిప్పంటించారని పోలీసులు తెలిపారు. కొన్ని పోలీసు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో ప్రదర్శనలో పాల్గొన్న వారు ఆ వ్యక్తులపైకి రాళ్లు విసిరారు. కొంతమంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు.కాగా ఇద్దరు హెూం గార్డులు మృతి చెందారు. గురుగావ్‌లోని సివిల్ లైన్స్ నుంచి తొలుత ఈ యాత్రను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గార్గి కక్కర్ ఆరంభించారు. ప్రదర్శనతోపాటూ పోలీసు కాన్వాయ్ కూడా సాగుతోంది. బల్లాబఘర్‌లో బజరంగ్ దళ్ కార్యకర్త ఒకరు సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన రీతిలో వీడియోను పోస్ట్ చేయడంతోనే ఘర్షణ మొదలైందని కొన్ని వార్తలు వెలువడ్డాయి. తక్షణమే పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికే తమ ప్రాధాన్యత అని హోం మంత్రి విజ్ తెలిపారు. శాంతియుతంగా వుండాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. డిజిపి, అదనపు చీఫ్ సెక్రెటరీ, ఇతర సీనియర్ అధికారులతో మాట్లాడుతున్నట్లు చెప్పారు.



రైలులో ఘోరం

- ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ కాల్పుల్లో ఎఎస్ఐసహా నలుగురు మృతి





ముంబయి : జైపూర్ - ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో భద్రత కల్పించేందుకు వెళ్లిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ జరిపిన కాల్పుల్లో తన పై అధికారి అయిన ఎఎస్ఐ, మరో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. రైలు మహారాష్ట్రలోని పాల్ఘర్ స్టేషన్ దాటి వెళుతున్న సమయంలో ఈ ఘోరం జరిగింది. ఈ ఘతుకానికి పాల్పడిన కానిస్టేబుల్ చేతన్‌కుమార్‌కు షార్ట్ టెంపర్, వెంటనే కోపం తెచ్చుకునే స్వభావం ఉందని ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రవీణ్ సిన్హా తెలిపారు. పెద్ద గొడవ జరగకపోయినా క్షణికావేశంతో తన సీనియర్ తికారాం మీనాని కాల్చివేశాడని, తర్వాత కనిపించిన వారిని కాల్చుకుంటూ పోయాడని చెప్పారు. పాల్ఘర్ తరువాతి స్టేషన్‌లో నిందితుడు రైలు నుండి దూకి పారిపోతుండగా, పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. చేతన్ ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడని, కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఎఎస్ఐ తికారామ్‌ది రాజస్తాన్ అని చెప్పారు. తికారామ్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం, అదనంగా రూ.15 లక్షల సాయం ప్రకటించిందన్నారు. మృతి చెందిన ముగ్గురు ప్రయాణికులకు కూడా పరిహారం ఇచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయని రైల్వే అధికారులు తెలిపారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 01-08-2023




సంపుటి : 9 | సంచిక : 212 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు + ప్రత్యేక అనుబంధం 4 పేజీలు | వెల : 6.50

ఎఫ్‌ఐఆర్ దాఖలుకు 14 రోజులు ఎందుకు పట్టింది?

మణిపూర్ ఘటనను ప్రత్యేక కోణంలో చూడాలి

- ఇతర ప్రాంతాల్లోనూ జరుగుతున్నాయనే సాకుతో సమర్థించలేం : సుప్రీం వ్యాఖ్యలు
- లైంగిక వేధింపులపై దర్యాప్తునకు కమిటీ



న్యూఢిల్లీ : దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా మహిళలపై నేరాలు జరుగుతున్నాయనే కారణంతో మణిపూర్‌లో మహిళలపై జరిగిన లైంగిక వేధింపులు, హింసను క్షమించలేమని, సమర్థించలేమని సుప్రీం కోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. మణిపూర్‌లో జరుగుతున్న జాతుల ఘర్షణ, హింస నేపథ్యంలో అక్కడి మహిళలపై అనూహ్యమైన రీతిలో లైంగిక హింస చోటు చేసుకుందని పేర్కొంది. మణిపూర్‌లో పరిస్థితులపై ఏం చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు ప్రశ్నలను గుప్పించింది. మే 4న సంఘటన జరిగితే 18న ఎఫ్‌ఐఆర్ నమోదైందనీ, అసలు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడానికి 14రోజులు ఎందుకు పట్టిందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

"దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అనేక మంది మహిళలపై ఇటువంటి నేరాలు జరుగుతున్నాయనే సాకుతో మణిపూర్‌లో జరుగుతున్న దానిని మనం క్షమించి ఊరుకోలేం" అని త్రిసభ్య ధర్మాసనానికి నేతృత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.

మణిపూర్‌లో పరిస్థితికి, ఇతర రాష్ట్రాల్లోని పరిస్థితులకు మధ్య తేడాను చంద్రచూడ్ వివరించారు. "దేశవ్యాప్తంగా మహిళలపై నేరాలు జరుగుతున్నాయి. అందులో సందేహం లేదు. ఈనాటి మన సామాజిక వాస్తవికత ఇది. అయితే, మణిపూర్‌లో చోటు చేసుకున్నది గతంలో ఎన్నడూ కనివినీ ఎరుగనిది, ప్రధానంగా మతోన్మాద, వేర్పాటువాద ఘర్షణలతో కూడిన పరిస్థితుల్లో జరిగిన హింసాకాండ ఇది. మిగిలిన వాటికి దీనికి తేడా అదే" అని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లో కూడా మహిళలపై నేరాలు జరుగుతున్నాయనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరని అన్నారు. అయితే, మణిపూర్‌లో పరిస్థితిని ఏ విధంగా ఎదుర్కొనగలమనేదే ఇక్కడ ప్రధాన ప్రశ్నగా వుందన్నారు.

> "కేవలం సీబీఐ లేదా సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం)కు అప్పచెబితే సరిపోదు. సహాయ శిబిరంలో 19ఏళ్ళ యువతి తన కుటుంబాన్ని మొత్తం కోల్పోవడానికి దారి తీసిన పరిస్థితులను మనం పరిశీలించాల్సి వుంది. ఆమెను మేజిస్ట్రేట్ వద్దకు వెళ్ళమని చెప్పలేం. న్యాయ క్రమమే ఆమె ఇంటి ముంగిటకు వచ్చేలా మనం చూడాల్సి వుంది. మహిళా న్యాయమూర్తులు, పౌర సమాజ సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తాం" అని న్యాయస్థానం పేర్కొంది.

బిజెపియేతర పాలిత రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, కేరళల్లో ఇటువంటి నేరాల్లోని మహిళా బాధితులు న్యాయం కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని పేర్కొంటున్న పిటిషన్‌పై బెంచ్ విచారణ జరిపింది. ఆ పిటిషన్ తరుపున న్యాయవాది బన్సూరి స్వరాజ్ వాదనలు వినిపిస్తూ, మణిపూర్‌లో బాధిత మహిళలకు న్యాయం జరగడం కోసం సుప్రీం కోర్టు రూపొందించే ఏ యంత్రాంగమైనా అది సిబిఐ దర్యాప్తు లేక సుప్రీం కోర్టు పర్యవేక్షణలోని దర్యాప్తులా అనే దానితో సంబంధం లేకుండా ఇతర రాష్ట్రాల్లోని మహిళా బాధితులకు కూడా వర్తింపచేయాలని కోరారు. వారందరూ కూడా భరతమాత కుమార్తెలేనని వ్యాఖ్యానించారు.

పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి కూడా అంతే దారుణంగా వుందని స్వరాజ్ పేర్కొన్నారు. బెంగాల్‌లో పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిపై అల్లరి మూక లైంగిక దాడులకు పాల్పడిందని, నగ్నంగా ఊరేగించారని తెలిపారు. ఇంకా వెన్నులో ...13లో



అసెంబ్లీలో బిల్లు

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం..

కార్మికులు, సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు సబ్ కమిటీ

- పంట నష్టంపై సమగ్ర నివేదికకు ఆదేశాలు
- తక్షణ వరద సాయం రూ.500 కోట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం అందుకనుగుణంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నది. తద్వారా ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనీ, దాన్ని మరింతగా ప్రజలకు చేరువ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా ఆర్టీసీని ప్రభుత్వంలో కలిపేసేందుకు నిర్ణయించింది. ఆ సంస్థలోని 43,373 మంది ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. సంబంధిత విధివిధానాలను రూపొందించేందుకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన సబ్ కమిటీని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సంబంధిత బిల్లును గురువారం నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెడతామని వివరించారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. రాత్రి 7.30 గంటల వరకు క్యాబినెట్ కొనసాగింది. అందులో తీసుకున్న నిర్ణయాలను కేటీఆర్ మీడియాకు వెల్లడించారు.

> **రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు**

రాష్ట్రంలో జులై 18 నుంచి 28 వరకు పెద్ద ఎత్తున కురిసిన వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైందనీ, వాటి వల్ల జరిగిన నష్టంపై అన్ని శాఖలతో మంత్రివర్గం చర్చించి సమగ్ర సమాచారం సేకరించేందుకు ప్రయత్నించిందని ఆయన తెలిపారు. భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, నిర్మల్, ఆదిలాబాద్, ఖమ్మం, కొత్తగూడెం తదితర 10 జిల్లాల్లో ఎక్కువగా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ నేపథ్యంలో వరద ...6లో

- వరద సాయం కోసం రూ.500 కోట్లు విడుదల
- ఖమ్మం నగరానికి అనుకుని ఉన్న మున్నేరు నది వెంట ఫ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి ఆమోదం... నివేదిక తయారు చేయాలంటూ అధికారులకు ఆదేశాలు
- రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచాలంటూ వ్యవసాయశాఖకు ఆదేశాలు
- ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన కమిటీలో రవాణా, సాధారణ పరిపాలన, కార్మికశాఖ కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు.
- మహబూబాబాద్ జిల్లాకు హార్టికల్చర్ కళాశాల
- బీడీ టేకేదార్లకు పెన్షన్
- వరంగల్ ఎయిర్ పోర్టుకు 200 ఎకరాలు
- సౌత్ ఇండియా సెంటర్ ఫర్ కాపు కమ్యూనిటీ ఏర్పాటుకు హైదరాబాద్‌లో స్థలం
- మరో 8 వైద్యకళాశాలలకు ఆమోదం
- వరదల్లో మరణించిన వారికి క్యాబినెట్ నివాళి

సంపాదకీయం

'నవ' వసంతంలోకి...

అనుదినం.. జనస్వరంతో ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక నవవసంతంలోకి అడుగుపెట్టింది. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో 2015లో నవతెలంగాణ పత్రిక ప్రారంభమైన విషయం అందరికీ విదితమే.

> "పత్రికొక్కటున్న చాలు పదివేల సైన్యంబు" అన్న నార్లవారి మాటల్ని నవతెలంగాణ నిజం చేస్తోంది. మీడియారంగాన మార్కెట్‌శక్తుల విజృంభణ పాత్రికేయ వృత్తిలోని పవిత్రతకీ, నైతికత పెనుసవాల్‌గా మారిన పరిస్థితులలో నిజాయితీకి, అంకితభావానికి పట్టం కడుతోంది. కర్తవ్యదీక్షకు నిబద్ధులై పనిచేసే పాత్రికేయ సిబ్బంది 'నవతెలంగాణ'కు కొండంత అండ. 8వ వార్షికోత్సవం సందర్భంగా, నిరంతరం ప్రజలపక్షం వహిస్తూ, ప్రజల ఆశీస్సులతో సాగే ఈ ప్రయాణానికి పునరంకితమవుతుంది.

కార్పొరేట్ కబంధ హస్తాల్లో మీడియా ఉన్న ఈ తరుణంలో ప్రజాపక్షం వహిస్తూ, ఎన్ని సవాళ్లు ఎదురైనా వాటన్నటిని అధిగమిస్తూ పత్రిక ముందుకు సాగుతుండటం మామూలు విషయం కాదు. దీనంతటికీ ప్రజల ఆదరాభిమానాలు, సిబ్బంది సహకారం పత్రికకు కొండంత అండగా నిలవడమే ముఖ్యకారణం. ఎనిమిదేండ్ల ప్రయాణంలో ఆర్థిక సమస్యలు ఎదురైనా, కోవిడ్ వంటి మహమ్మారి భయపెట్టినా సిబ్బంది అకుంఠిత దీక్షతో వాటన్నటిని పత్రిక అధిగమించి ముందుకు నడిచింది. కానీ లక్ష్యాన్ని మాత్రం విడిచిపెట్టలేదు. అణచివేతకు లోనయ్యేవారి గొంతుకగా నిలిచింది. ప్రజల ఆకాంక్షల్ని వినిపించే వాణిగా తన కర్తవ్యాన్ని నిర్వహించింది. నిజాల్ని నిర్భయంగా చెప్పడం వైపే బాధ్యతగా నిలబడింది.

సమాజాన్ని మతం పేరిట, కులం పేరిట చీల్చుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తూ దేశంలో పాలన సాగుతున్న నేపథ్యంలో వీటికి వ్యతిరేకంగా నిబద్ధతతో పోరాడే శక్తులకు ఒక వేదికగా నవతెలంగాణ నిలిచింది. ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించడంలో ముందుంది. ప్రశ్నించే వారి అభిప్రాయాలను ప్రతిఫలించే శక్తివంతమైన వేదికగా నవతెలంగాణ నిలిచింది. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపడంలో ఏ మాత్రం వెనుకాడలేదు. కులదురహంకారాలను, ఆధిపత్య సంస్కృతులను ఎండగట్టడంలో ముందుభాగాన నిలిచింది నవతెలంగాణ. రాష్ట్రంలో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, నిరుపేదలు, తదితర వర్గాలకు అండగా నిలిచింది. ప్రజా సమస్యలను ప్రస్తావించడంతో పాటు వాటిని పరిష్కారం చేయించడంలో పత్రిక ప్రముఖ పాత్ర పోషించింది. ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచింది. ప్రతీ కార్మికవర్గం విజయంలో నవతెలంగాణ పాత్ర మరువలేనిది. పారిశుధ్య కార్మికుల సమ్మెకు, ఆశావర్కర్ల ఉద్యమాలకు అండగా నిలిచింది. గ్రామపంచాయతీ కార్మికులకు భరోసానిచ్చింది. కూడు, గుడ్డే కాదు ఉండేందుకు కాసింత స్థలం కావాలని కోరుతూ ఇండ్లు, ఇండ్లస్థలాల కోసం నిరుపేదలు చేసే పోరాటాలకు అద్దం పడుతున్నది. ప్రజల ఆకాంక్షలు, ఆశలు నెరవేర్చడంలో తన బాధ్యతను పోషిస్తున్నది.

పీడనల్లేని, దుర్మార్గాలకు తావులేని నూతన తెలంగాణ ఆవిర్భావం తెలంగాణ ప్రజల ఆకాంక్ష. ఆ ఆకాంక్షల కోసం నిజాన్ని నిర్భయంగా చెప్పడంలో నిబద్ధతతో పనిచేస్తోంది. భిన్నమైన అభిప్రాయాల వ్యక్తీకరణ పట్ల అసహనం ప్రదర్శించే అప్రజాస్వామిక ధోరణిని ఎప్పుడూ ఎండగడుతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రతిపక్ష పాత్ర పోషించాలని నమ్ముతున్న నవతెలంగాణ ఎక్కడా వెనక్కి తగ్గకుండా ముందుకుసాగుతోంది.

"పత్రికొక్కటున్న చాలు పదివేల సైన్యంబు" అన్న నార్లవారి మాటల్ని నవతెలంగాణ నిజం చేస్తోంది. మీడియారంగాన మార్కెట్‌శక్తుల విజృంభణ పాత్రికేయ వృత్తిలోని పవిత్రతకీ, నైతికత పెనుసవాల్‌గా మారిన పరిస్థితులలో నిజాయితీకి, అంకితభావానికి పట్టం కడుతోంది. కర్తవ్యదీక్షకు నిబద్ధులై పనిచేసే పాత్రికేయ సిబ్బంది 'నవతెలంగాణ'కు కొండంత అండ. 8వ వార్షికోత్సవం సందర్భంగా, నిరంతరం ప్రజలపక్షం వహిస్తూ, ప్రజల ఆశీస్సులతో సాగే ఈ ప్రయాణానికి పునరంకితమవుతుంది. నవ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంలో పనిచేస్తున్న సిబ్బందికి, సహకరిస్తున్న రచయితలకు, ప్రకటనదారులకు, పాఠకులకు శుభాకాంక్షలు.

ఐక్యరాజ్యసమితి పేదరికపు అంచనాలు


ప్రభాత్ పట్నాయక్

కేంద్ర ప్లానింగ్ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్ 3న రాజ్యసభలో మాట్లాడుతూ 'మన దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి 2011-12 తర్వాత ఏ విధమైన గణాంకాలూ అందుబాటులో లేవు' అని ప్రకటించారు. అందుచేత ఆ ఏడాది తర్వాత ఎంతమంది పేదరికస్థాయి నుండి బయట పడ్డారో చెప్పలేమని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన యుఎన్‌డిపి (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) జులై 18న ఒక ప్రకటన చేసింది. దాని ప్రకారం 2005 నుండి 2019 మధ్య కాలంలో భారతదేశంలో 41 కోట్ల 50 లక్షల మంది పేదరికపు స్థాయిని అధిగమించారు. కరోనా అనంతర కాలపు పరిస్థితి గురించిన అంచనాలను యుఎన్‌డిపి చెప్పలేదు. కాని అంతకు ముందరి కాలానికి సంబంధించి యుఎన్‌డిపి చెప్పినది విపరీతంగా ప్రచారం అయ్యింది. గొప్పలు చెప్పుకోడానికి అది దారి తీసింది. కాని, ఇక్కడ గమనించని వాస్తవం ఏమంటే యుఎన్‌డిపి పేదరికానికి సంబంధించి అంచనాలు వేసే పద్ధతి, అది తీసుకున్న కొలబద్దలు వేరు, మన దేశంలో పేదరికాన్ని అధ్యయనం చేయడానికి తీసుకునే కొలబద్దలు వేరు. యుఎన్‌డిపి అంచనాలు సైద్ధాంతికంగా సమర్థించుకోగలిగినవి కావు. ఆ అంచనాలకు రావడానికి అది ఉపయోగించిన గణాంకాలు కూడా సరైనవి కావు.

> ఇప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలో మన దేశంలో ఈ తరహా ఆధునీకరణ వేగంగా జరుగుతోంది. అందుకే యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో పేదరికం తగ్గినట్టు కనిపిస్తోంది. కాని ఈ ఆధునీకరణకు మూల్యం చెల్లిస్తున్నది శ్రామిక ప్రజలే. వారి వినిమయ శక్తి (లేదా కొనుగోలు శక్తి) పడిపోతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబం చేసే ఖర్చులలో ప్రాధాన్యతలు కూడా మారిపోతున్నాయి. ముఖ్యంగా ఆహారం కోసం చేసే ఖర్చు తగ్గుతోంది. అందువల్ల పేదరికాన్ని అంచనా వేయడానికి ఆయా కుటుంబాల ఆహారపు పౌష్టిక విలువలను (ఎన్ని కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటున్నారు అన్నది) ప్రాతిపదికగా తీసుకోవడం అవసరం.

మన దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి ఒక ప్రధానమైన కొలబద్ద పౌష్టికాహారం. అది అందనివారు పేదలుగా పరిగణింపబడతారు. అంతే కాదు. మన జాతీయ శాంపిల్ సర్వే చాలా పెద్దది. ఆ సర్వే చాలా పెద్ద సంఖ్యలో ప్రజలను కలిసి వివరాలు సేకరిస్తుంది. అయితే 2011-12 తర్వాత మన ప్రభుత్వం దగ్గర ఏ గణాంక వివరాలూ లేవని ఎందుకు ప్రకటించారు? ఆ తర్వాత 2017-18 సంవత్సరంలో చేసిన సర్వేలో బయటపడ్డ చేదు వాస్తవాలను వెల్లడించే సాహసం కేంద్ర ప్రభుత్వానికి లేకుండా పోయింది. ఆ తర్వాత మోడీ ప్రభుత్వం ఎటువంటి సర్వేనూ చేపట్టనే లేదు. అందుచేత తమ వద్ద 2011-12 తర్వాత వివరాలు లేవంటూ బుకాయిస్తున్నారు.

ఇక యుఎన్‌డిపి సర్వే విధానం చూస్తే అది పూర్తిగా భిన్నమైనది. పేదరికపు అంచనాల కోసం అది తీసుకునే సూచికలు కొన్ని ఉన్నాయి. వాటన్నింటినీ బట్టి ఒక అంచనాకి వస్తారు. ఉదాహరణకి: ఒక వ్యక్తి ఎంత ఎత్తు ఉన్నాడు అన్నది కొలిచి దాని వర్గాన్ని లెక్కిస్తారు. అలా వచ్చిన అంకెను 18.5తో గుణిస్తారు. అప్పుడు వచ్చిన అంకె కన్నా ఆ వ్యక్తి తక్కువ కిలోల బరువు ఉంటే అతడు పేదవాడిగా లెక్క (ఉదా: ఎత్తు 1.5 మీటర్లు అయితే దాని వర్గం 2.25. దానిని 18.5తో గుణిస్తే 41.625 కిలోలు వస్తుంది. ఆ వ్యక్తి బరువు అంతకన్నా తక్కువ ఉంటేనే అతడిని పేదవాడుగా గుర్తిస్తారు). ఇంకొక కొలబద్ద: ఆ ఇంట్లో గత ఐదేళ్లలో 18 సంవత్సరం వయస్సు లోపు ఉన్నవారు ఎవరైనా మరణించారా? అన్నది. ఇంకొకటి: ఆ ఇంట్లో 12 ఏళ్ళ వయస్సుకు పైబడిన పిల్లలు ఉంటే వారు కనీసం 6 సంవత్సరాల స్కూలు చదువు పూర్తి చేశారా? లేదా? అన్నది. స్కూలుకు పోయే వయస్సు ఉన్న పిల్లల్లో 8వ తరగతి వరకూ చదవకుండా మధ్యలోనే ఆపివేశారా? అన్నది ఇంకొకటి.

'ఆధునిక' సమాజాలుగా పరివర్తన జరుగుతున్న ఏ సమాజంలోనైనా పైన తెలిపిన కొలబద్దల ప్రాతిపదికన చూస్తే అభివృద్ధి తప్పనిసరిగా జరుగుతున్నట్టే అనిపిస్తుంది. ఉదాహరణకి: 18 ఏళ్ళ లోపు వయస్సు ఉండే పిల్లల్లో మరణాల రేటు ఆ సమాజాల్లో తగ్గుతూనే వుంటుంది. అదేమాదిరిగా స్కూలుకి పోయే పిల్లల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. ముఖ్యంగా మంచి చదువు ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్న భావన అప్పో, సప్పో చేసైనా పిల్లల్ని చదివించాలనే తాపత్రయం ఉండే తల్లిదండ్రులు పెరుగుతున్నకొద్దీ స్కూళ్ళకి పోయే పిల్లల సంఖ్య పెరుగుతుంది. మధ్యాహ్న భోజన పథకం వంటివి కూడా స్కూలు హాజరు రేటును మెరుగుపరుస్తాయి. అయితే, ఆ కుటుంబపు ఆదాయం తగ్గిపోతున్నా, ఈ కొలబద్దలన్నీ అందుకోవచ్చు. ఆ కుటుంబం ఇతరత్రా వినియోగించే సరుకుల మొత్తం అంతకంతకూ తగ్గించుకుంటూ బిడ్డల్ని చదివించుకోవడం జరుగుతుంది. అంటే ఆ కుటుంబంలో ఒకవైపు పేదరికం పెరుగుతున్నా, యుఎన్‌డిపి కొలబద్దలను బట్టి చూస్తే, ఆ కుటుంబం పేదరికంలో లేనట్టే లెక్క.

యుఎన్‌డిపి తన కొలబద్దలు పేదరికాన్ని బహుముఖంగా పరిశీలించడానికి తోడ్పడతాయని చెపుతుంది. ఈ బహుముఖపు పేదరికం అంటే ఏమిటి? ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజపు ఆధునీకరణ ఏ విధంగా జరగాలని కోరుకుంటుందో ఆ దిశకు అనుగుణంగా ఇది ఉంటుంది. మరి ఈ ఆధునీకరణ జరగడానికి మూల్యం ఎవరు చెల్లిస్తున్నారు? శ్రామిక ప్రజలా? లేక సంపన్నులా? యుఎన్‌డిపికి ఈ ప్రశ్న అసలు ఉదయించదు. ఆధునీకరణ జరిగిందా లేదా అన్నదే దానికి ముఖ్యం (వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగి కూలీలకు పనులు దక్కకుండా పోయినా అది అభివృద్ధికిందే లెక్క. రెగ్యులర్ కార్మికుల స్థానంలో కాంట్రాక్టు కార్మికులను పెట్టుకుని నడిపే పరిశ్రమలు పెరిగితే అదీ అభివృద్ధి కిందే లెక్క).

ఇప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలో మన దేశంలో ఈ తరహా ఆధునీకరణ వేగంగా జరుగుతోంది. అందుకే యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో పేదరికం తగ్గినట్టు కనిపిస్తోంది. కాని ఈ ఆధునీకరణకు మూల్యం చెల్లిస్తున్నది శ్రామిక ప్రజలే. వారి వినిమయ శక్తి (లేదా కొనుగోలు శక్తి) పడిపోతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబం చేసే ఖర్చులలో ప్రాధాన్యతలు కూడా మారిపోతున్నాయి. ముఖ్యంగా ఆహారం కోసం చేసే ఖర్చు తగ్గుతోంది. అందువల్ల పేదరికాన్ని అంచనా వేయడానికి ఆయా కుటుంబాల ఆహారపు పౌష్టిక విలువలను (ఎన్ని కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటున్నారు అన్నది) ప్రాతిపదికగా తీసుకోవడం అవసరం. పేదరికపు తీరు తెన్నులకు అద్దం పట్టే ప్రమాణం ఇదే. అంతే కాదు, కుటుంబపు వాస్తవ ఆదాయం పెరుగుతోందా లేక తగ్గుతోందా అన్నది కూడా ఈ ప్రమాణాన్ని బట్టి నిర్ధారించగలుగుతాం. రూపాయి లెక్కల్లో ఆదాయం పెరిగనట్టు కనిపించినా, ఆ రూపాయి విలువ నిగ్గు తేల్చేది ఒకానొక కుటుంబం పౌష్టికాహారాన్ని పొందగలుగుతోందా లేదా అన్న పరిశీలనే.

ఇటువంటి ముఖ్యమైన కొలబద్ద- పౌష్టికాహారం పొందగలగడం-యుఎన్‌డిపి పెట్టుకున్న ప్రమాణాలలో ఆరో వంతు ప్రాధాన్యత మాత్రమే కలిగివుంది. పైగా పౌష్టికాహార లభ్యతకు వాళ్ళు ఇచ్చే నిర్వచనమే వేరుగా ఉంది. శరీరానికి తగ్గట్టు బరువు ఉందా లేదా అన్నది (బాడీ-మాస్ ఇండెక్స్), వారి ప్రమాణం. పౌష్టికాహారం పొందలేనప్పుడే బరువు



తగ్గుతుంది. ఒక్కోసారి బరువులో తేడా కనిపించకపోవచ్చు కాని రోగాలబారిన పడే అవకాశాలు పెరుగుతాయి. అంటే శరీరపు బరువును బట్టి పేదరికాన్ని లెక్క వేయడం శాస్త్రీయం కాదు. నిజానికి పౌష్టికాహారం తీసుకోలేకపోతే ఆ వెంటనే శరీరపు బరువు తగ్గిపోదు. దానికి కొంత కాలం పడుతుంది. అందుచేత యుఎన్‌డిపి పెట్టుకున్న కొలబద్దలకు వాస్తవ పౌష్టికాహార సమస్య దొరకదు. పైగా దీనికి ఆరో వంతు ప్రాధాన్యత మాత్రమే ఇవ్వడం బట్టి యుఎన్‌డిపి దృక్కోణం ఏమిటో తెలుస్తూనే ఉంది.

యుఎన్‌డిపి ప్రమాణాలకు, మన జాతీయ శాంపిల్ సర్వే ప్రమాణాలకు ఎంత తేడా ఉందో తెలియాలంటే ఈ ఉదాహరణ చూడాలి: 2005-2006 నాటికి భారతదేశంలో 64 కోట్ల 50 లక్షల మంది పేదలు ఉన్నారని, 2015-16 నాటికి ఈ సంఖ్య 37 కోట్లకు పడిపోయిందని యుఎన్‌డిపి లెక్కలు తెలుపుతున్నాయి. అంటే అప్పటికి 27 కోట్ల 50 లక్షల మంది పేదరికం నుండి బయటపడినట్లు అవుతుంది. అదే జాతీయ శాంపిల్ సర్వే 75వ రౌండ్ సర్వేలో (2017-18) గ్రామీణ ప్రాంతంలో ప్రజల వినియోగం (అన్ని సరుకుల, సేవలనూ కలుపుకుని) 9శాతం పడిపోయిందని తేల్చింది.

> దేశంలో పేదరికంపై జరుగుతున్న చర్చ కాస్తా యుఎన్‌డిపి గణాంకాలతో పూర్తిగా దారి తప్పింది. మన దేశం పెట్టుకున్న కొలబద్దలకు, యుఎన్‌డిపి కొలబద్దలకు మధ్య తేడాను గమనించకపోతే చర్చను మళ్ళీ గాడిలో పెట్టడం సాధ్యం కాదు. మొత్తం 121 దేశాలకు గాను ప్రపంచ ఆకలి సూచికలో 107వ స్థానానికి దిగజారిన మన దేశంలో మరోవైపు కోట్లాదిమంది ప్రజలు పేదరికస్థాయినుండి బయట పడ్డారని చెప్పకుంటే దానిని ఏ విధంగా ప్రజలు విశ్వసిస్తారు?

(ఈ నిర్ధారణ మోడీ ప్రభుత్వాన్ని ఎంత వణికించిందంటే ఆ గణాంకాలను విడుదల చేసిన కొద్ది గంటలలోపే వాటిని తొలగించివేసి, ప్రజానీకానికి దొరక్కుండా దాచిపెట్టింది. ఆ కొద్ది గంటల వ్యవధి లోపలనే కొందరు వ్యక్తుల ఆ గణాంకాలను వీలైన మేరకు డౌన్‌లోడ్ చేసుకున్నారు. అప్పటి మీడియాలో కూడా ఆ గణాంకాల ఆధారంగా కొంత చర్చ జరిగింది.)

భారత ప్రణాళికా సంఘం మొదట్లో గ్రామీణ ప్రజలకు కనీసం 2200 క్యాలరీల శక్తి రోజుకు ఒక్కొక్కరికి అందాలన్నది ప్రమాణంగా నిర్ణయించింది. ఆ లెక్క చూస్తే 1993-94లో కనీస పౌష్టికాహారం పొందలేని గ్రామీణులు 58శాతం ఉన్నారు. 2011-12 నాటికి వాళ్ళు 68శాతానికి పెరిగారు. 2017-18 నాటికి వాళ్ళు అమాంతం 77శాతానికి పెరిగారు! కాని యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో కోట్లాది మంది పేదరికం లోంచి బైటపడ్డారు! మనం ఇంతవరకూ గ్రామీణ పేదరికం గురించి చర్చించాం. కరోనా మహమ్మారి విరుచుకు పడకముందు 2019-20లో మన దేశంలో నిరుద్యోగం అప్పటికి 45ఏళ్ళకు పూర్వం ఏనాడూ లేనంత ఎక్కువ స్థాయికి చేరుకుంది. దీనిని బట్టి మన దేశంలో పేదరికం తగ్గలేదని స్పష్టంగా చెప్పవచ్చు. వాస్తవానికి అది మరింత పెరిగింది. కాని యుఎన్‌డిపి లెక్కలు దానికి భిన్నంగా చెప్తున్నాయి.

యుఎన్‌డిపి పెట్టుకున్న కొలబద్దలను ఇక్కడ మనం విమర్శించడం ప్రధానాంశం కాదు. ఆ కొలబద్దల ఆధారంగా పేదరికం పెరిగిందా లేక తగ్గిందా అన్న నిర్ధారణకు రావడాన్ని మనం విమర్శిస్తున్నాం. దేశంలో పేదరికంపై జరుగుతున్న చర్చ కాస్తా యుఎన్‌డిపి గణాంకాలతో పూర్తిగా దారి తప్పింది. మన దేశం పెట్టుకున్న కొలబద్దలకు, యుఎన్‌డిపి కొలబద్దలకు మధ్య తేడాను గమనించకపోతే చర్చను మళ్ళీ గాడిలో పెట్టడం సాధ్యం కాదు. మొత్తం 121 దేశాలకు గాను ప్రపంచ ఆకలి సూచికలో 107వ స్థానానికి దిగజారిన మన దేశంలో మరోవైపు కోట్లాదిమంది ప్రజలు పేదరికస్థాయినుండి బయట పడ్డారని చెప్పకుంటే దానిని ఏ విధంగా ప్రజలు విశ్వసిస్తారు?

(స్వేచ్ఛానుసరణ)

'ద్విముఖ' వ్యూహం



- ఆదెమ్మా..! నా ద్విముఖ వ్యూహం నీ కసలు అర్థమే కాదు. ఇరవై ఏండ్ల క్రితం గుజరాత్‌లో నిర్దాక్ష ణ్యంగా అమలు పరచిన నరమేథ - కుబేర వ్యూహం జగతికి క్రూరంగా కన్పించ వచ్చు. కానీ నన్ను ఓ తిరుగులేని నాయకునిగా ప్రతిష్ఠించిన విషయం మరచిపోతే ఎలా?
- ఊ. మిడిసిపడకు బిడ్డా. నేను ఆది అమ్మను. ప్రకృతిలో పుట్టాను. ప్రకృతిలో కలసి జీవిస్తున్నా... నువ్వే. ప్రకృతి నుండి విడివడి మానవత్వం లేని మృగంగా సంచరిస్తున్నావు. నియంతలా విర్రవీగుతున్నావు. 56 అంగుళాల ఛాతీ అంటూ బోర విరుస్తున్నావు. చరిత్ర నీలాంటి హీనులని కాలగర్భంలో కలపుకుంటూనే ఉన్నది. నువ్వెంత? ఇప్పుడు నీవంతు. నీ నీడే నిన్ను భయపెట్టి తరుముతున్నది. గంగవెర్రులెత్తి గమనించలేకపోతున్నావు.
- ఆదెమ్మా నీ సోది ఆపు.
- నాది సోదికాదురా. ఎరుక. ప్రజాధనంతోనే కొత్తపార్లమెంటు కట్టావు. మంత్రోచ్చారణతో మంత్రదండంతో ప్రవేశించావు. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? ఏం లాభం? ఇప్పుడు పార్లమెంటులో విపక్షాలకు బదులివ్వక భయపడి పారిపోతున్నావు. సిగ్గులజ్జా లేకుండా...
- హా... హా... హా... అవి ఉన్నాయని భ్రమించడం మీ తప్పే. మణిపూర్ మారణహోమంపై మాట్లాడాలి అని అందరూ అరచి గోలపెట్టారు. నానా యాగీ చేసారు. మాట్లాడగా... అది చాలదా?

'ప్రజాస్వామ్య దేవాలయం పార్లమెంటుకు రావడానికి ముందు మణిపూర్ స్త్రీలపై జరిగిన అత్యాచారం ఘటన చూసి నా మనసు ఆగ్రహంతో నిండిపోయింది. 140 కోట్ల మంది భారతీయులను సిగ్గుతో తలదించుకునేలా చేసింది. శాంతిభద్రతల యంత్రాంగం బలోపేతం చేయండి. మహిళల రక్షణ విషయంలో రాజీపడొద్దు' అన్నాగా..


కె. శాంతారావు
9959745723

- మరెందుకు రాజీ పడుతున్నావు బిడ్డా. నీవు పైకొకటి లోపల ఒకటి. ద్విముఖ నటనా చాతుర్యం. నీ కపటం నీకూ నాకే కాదు ఎల్లరికీ ఎరుకవుతున్నది. భయంకర హత్యలు, అత్యాచారాలు చేసే మూకాసురుల ఉత్పత్తి కర్మాగారం మీదేనని తెలుస్తూనే ఉన్నది. మీ ముసుగులు మీకు మీరే సొంతంగా పీక్కొని బయటపడే సమయం వచ్చింది. తప్పదు బిడ్డా... మీ ముఖ్యమంత్రి బిరేన్ ఇలాంటి ఘోరాలు మా రాష్ట్రంలో వందలు కొద్దీ జరుగుతున్నాయని కుండ బద్దలు కొట్టాడుగా.
- విషయం తెలిసీ మరెందుకు ఇంకా వర్లుతున్నావు.
- నగ్నత్వం మా స్త్రీలది, తల్లులది కాదు బిడ్డా. మీ అమానుష క్రూరత్వానిది అది ఎంత వికృతంగా ఉంటుందో ఇప్పుడు ఈ తరానికి ఎరుక అవుతున్నది. అదీ మీకు మీరే విప్పుకుని లోకానికి చూపుతున్నారు. రాష్ట్ర పోలీసు దళం, కేంద్ర పోలీసు దళం, సరిహద్దు భద్రతాదళం, అధికార యంత్రాంగం అంతా కలసి ఆదివాసీ తెగల మనుషుల్ని పీక్కుతినే రాక్షసాంసతో పదవిని నెట్టుకొస్తున్నావు. మరల మూడోసారి పదవిని వరించి మూడోస్థానంలోకి దేశాన్ని తీసుకు వస్తానని ప్రగల్భాలు పలుకుతున్నావు. నీ డబుల్ ఇంజన్ బుల్‌డోజర్ పాలన కింద ఇంకెంత మంది అమాయక మూగజీవులు బలికావాలో...

పెద్ద నోట్లు రద్దు చేసి బతుకుల్ని బజార్లో పడేసినా, జీఎస్‌టీ పేరుతో అమాంతం ధరలు పెంచినా, నీఒక్క హయాంలోనే కోటికోట్ల రూపాయల అప్పు తెచ్చి రుణభారం పెంచినా, నల్లచట్టాలతో రైతులను నయవంచన చేసినా, లేబర్ కోడ్‌లతో కార్మికవర్గాన్ని కాల్చుకుతింటున్నా, ప్రభుత్వ సంస్థలను, గనులను, ఓడ రేవులను అప్పనంగా ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నా ప్రజలు కళ్ళుమూసుకుని సహిస్తున్నారు, భరిస్తున్నారు, ఆమోదిస్తున్నారు అనే ధీమా నీది. కనుకనే నరమేథ - కుబేర వ్యూహం అంటూ సంబర పడుతున్నావు. అద్దాలమేడలో కూర్చొని అచ్చోసిన ఆంబోతులా రంకెలేస్తున్నావు.

గుర్తుంచుకో బిడ్డా! ఎంత ఎత్తుకు ఎగిరినా రాబందుల దృష్టి చచ్చిన మృతకళేబరాలపైనే ఉంటుంది. అలాగే నీకునూ నీ పంచన చేరిన కుబేరులకు పచ్చటి మణిపూర్ కొండల కింద ఉన్న మణిమాణిక్యాల గనులపైన దురాశ తెలియంది కాదు. ఆ రహస్య కారణం గానే అక్కడి అమాయక అడవి బిడ్డలను బలిపీఠం ఎక్కిస్తున్న విషయం ఎరుగంది కాదు. అడవులను శవాల దిబ్బలుగా మారుస్తూ ఉంటే ప్రకృతి చూస్తూ ఊరుకోదు. కన్నెర్ర చేస్తుంది. ప్రకృతి మాత ప్రళయ గర్జన ముందు ఎంతటి వాడైనా తోకముడ వాల్సిందే. నూరుగొడ్లు తిన్న రాబందు కూడా ఒక్క గాలివాన దెబ్బకు రా అన్నట్టు ప్రకృతిలో భాగమైన మానవ సమూహాలు నీ భరతం పట్టకమానవు. ఇదే ఆదెమ్మ శపథం...

మేలుకో భారత్...


పాతూరి వెంకటేశ్వరరావు

"ఆరోగ్యకరమైన రాజకీయ వ్యవస్థ హింసను ప్రోత్సహించదు. అలాంటి సమాజం హింసను సహించదు. కానీ నేడు భారతీయ సమాజంలో హింసాత్మక అల్లర్లు సంస్థాగత వ్యవస్థగా రూపొందాయి" అన్నారు రాజనీతి శాస్త్రవేత్త 'పాల్ ఆర్ అబ్రాస్'. అది నిజమేనని బీజేపీ డబులింజన్ సర్కారు పాలనలో జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఎన్నికలకు ముందుగా ఉద్దేశ పూర్వకంగానే హింసాత్మక ఎత్తుగడలను చేపడుతున్నది బీజేపీ! దేశభక్తి మేలి ముసుగులో, మత ఘర్షణలు సృష్టించి, తద్వారా వచ్చే సానుభూతితో, మెజారిటీ మతస్తుల పోలరైజేషన్‌తో ఎన్నికల్లో లబ్ధిపొందటాన్ని ఆనవాయితీగా మార్చుకున్నది బీజేపీ! ఇంటర్నెట్‌ను తొలగించాం గనుక తమ అల్లర్లను దేశం, ప్రపంచం చూడలేవనుకుంటున్నది మోడీ ప్రభుత్వం! కానీ అలా ప్రజల్ని ఎంతోకాలం నిలువరించలేమన్న విషయం అర్థం కాకపోతే ఎలా? కర్నాటక ఎన్నికల ఫలితాలతోనైనా కండ్లు తెరవాలి కదా! ఇంటర్నెట్‌ను రద్దు చేయటంతో భారత్ నెంబర్‌వన్ స్థానంలో ఉందన్న విమర్శను, జీ-20 సమావేశాల్లోనే ఎదుర్కొన్నారు మోడీ!, మోడీ ప్యారిస్‌లో అడుగుపెట్టబోయే ముందుగానే 'మణిపూర్ హింసాకాండపట్ల ఆందోళన వెలిబుచ్చుతూ, అందుకు కారకులైన కొందరు బీజేపీ నేతల వ్యవహారాన్ని తీవ్రంగా తప్పుబడుతూ ఐరోపా యూనియన్ (ఇయూ) తీర్మానం చేసింది. అమెరికన్ సెనేటర్లు కొందరు ఆ విషయంపై భారత ప్రధానిని నిలదీయాలని బైడెన్‌కు సంయుక్తంగా లేఖ రాసారు! మణిపూర్ అత్యాచార సంఘటనలను 'వాషింగ్టన్ పోస్టు' మొదలు అమెరికా, బ్రిటన్ పత్రికలు పతాక శీర్షికన ప్రచురించినాయి! మణిపూర్ హింసాకాండ పూర్వపరాలను పరిశీలించిన 'అశోక్ స్వైన్' అను స్వీడన్ ప్రొఫెసర్ ఇలా విశ్లేషించాడు... "మణిపూర్ సీఎం బీరేన్‌సింగ్, 2002 నాటి మోడీ గుజరాత్ మోడల్‌ను అనుసరిస్తున్నాడు. అందులో భాగంగానే మణిపూర్ మైనారిటీ కుకీ ఆదివాసీ క్రైస్తవుల పైకి 'మెజారిటీ మెయితీ హిందూ మూకదాడులకు గేట్లు తెరిచాడు! తత్ఫలితంగా వేలాది గ్రామాలు, వందలాది చర్చీలు భస్మమైనాయి. 148 మంది చనిపోయారు. వేలాది మంది క్షతగాత్రులయ్యారు నిరాశ్రయులై 60వేల మంది కొండ, కోనల్లో తలదాచుకుంటున్నారు. మైనారిటీలపై జుగుప్సాకరమైన సామూహిక అత్యాచారం, మెజారిటీయన్ల ఆయుధంగా రూపొందింది బీజేపీ పాలనలో' అంటూ వాపోయా రాయన! 'మణిపూర్‌కు విద్వేషపు నిప్పంటించి, ఆ మంటలారకుండా ఆజ్యం పోస్తున్నది బీజేపీ డబులింజన్ సర్కారే! తద్వారా వాళ్లు నెరవేర్చుకోదల్చుకున్న లక్ష్యాలివి...

మొదటిది బీజేపీ పాలనలో కొందరు కార్పొరేట్ల సిరులు అంబరాన్నంటినా, కోట్లాది ప్రజల ఆదాయాలు పాతాళానికి, అన్నింటి ధరలు ఆకాశానికి చేరటం దేశమెరిగిన సత్యం! అందుకే దేశంతో పాటు మెయితీలతో సహా, మణిపూర్ ప్రజలందరిలోనూ బీజేపీ పట్ల ఆగ్రహం పెల్లుబికింది! మెయితీ మహిళలు బీజేపీ పీడబ్ల్యూడీ మంత్రి ఇంటిని తగలబెట్టడం వాళ్ళ ఆగ్రహానికి పరాకాష్ట! రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా వాళ్ళ ఆగ్రహాన్ని బీజేపీ పైనుండి దారి మళ్ళించటం! రెండోది కుకీ క్రైస్తవులను టార్గెట్ చేసి, మత విద్వేషాన్ని రెచ్చగొట్టి 55శాతం మెజారిటీ మెయితీ హిందూ ఓటర్ల పోలరైజేషన్‌తో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవటం బీరేన్‌సింగ్ లక్ష్యం! మూడవది మణులు, వజ్రాలతో సహా 42 రకాల విలువైన ఖనిజాలున్న మణిపూర్ పర్వత భూములపై బీజేపీ ఆత్మీయ కార్పొరేట్ల కన్నుబడింది! వాళ్ళ దురాశను నెరవేర్చేందుకు

> కేవలం రెండునెలల్లో 375 చర్చీలు, పలువురు ఫాస్టర్ల ఇండ్లు, కార్యాలయాలను ధ్వంసం చేశారు. అయినా ఏమీ చేయలేక నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేసాడు బీజేపీ ఉపాధ్యక్షుడు 'వన్‌రమ్‌చుంగ'. "మణిపూర్‌లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పినాయి. నా ఇల్లే తగలబడిందంటే, ఇక సామాన్యుల సంగతేంటి?" అని కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి రాజకుమార్ రాజాసింగ్ వాపోయాడు! సీఎం బీరేన్‌సింగ్ వత్తాసుతో పోలీసు కనుసన్నల్లోనే మణిపూర్ మండు తుంటే, ఇక ఈ మంటలాపగలిగేవారెవరంటూ పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు ఆక్రోశించారు.



అక్కన్నుండి కుకీల ఆదివాసులను పారగొట్టాలి! కార్పొరేట్లకు ఖనిజ భూములనప్పగించేందుకు అక్కడి గిరిజనులపై దాడులు చేయించడం బీజేపీ ఆరెస్సెస్‌ల నైజాం! మోడీ హయాంలో ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, నేడు మణిపూర్ గిరిజనులపై జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనా లంటున్నారు పరిశీలకులు! మెయితీలకు ఎస్టీ హోదా రాకపోవటమే, వాళ్ళ బాధలకు కారణం అన్న బీజాన్ని నాటి వాళ్ళ ఆగ్రహాన్ని బీజేపీ నుండి, క్రైస్తవ కుకీల మీదికి మళ్ళించారు! ఎస్టీ హోదా కోసం మెయిలీలను కోర్టు కెక్కించటం, ఆ దిశగా ప్రయత్నించమని హైకోర్టు బీరేన్ ప్రభుత్వాన్ని ఆదేశించటం కేంద్రం ఆదివాసీ మంత్రిత్వశాఖ తక్షణం సానుకూలంగా స్పందించటం అదే సమయాన కుకీలు మయన్మార్ నుండి వలసవచ్చిన సంచార జాతుల వారేకాని, భారతీయ ఆదివాసీలు కారన్న దుష్ప్రచారాన్ని హోరెత్తించటం నాడు బ్రిటిష్‌వారు పర్వత ప్రాంత కుకీలకు ఎస్టీ హోదానిచ్చి, మైదాన మెయితీల కివ్వకుండా పరస్పర ద్వేషాన్ని రగించారు. అందుకే ఇప్పుడైనా మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ, తమ ఆర్గనైజర్ పత్రిక ద్వారా ఆర్ఎస్ఎస్ విస్తృతంగా ప్రచారం చేయటం విహెచ్‌పి కూడా 'హిందూవిశ్వ' పత్రికలో అలాగే రాసి, దానికి కుకీ క్రైస్తవులుపలు హైందవ దేవాలయాలను కూల్చారన్న అభాండాన్ని జోడించి, మెయితీ హిందువుల్లో మత విద్వేష జ్వాలల్ని రేపాడు 'మిళిందపాండే!' ఇవన్నీ ప్రణాళికా బద్ధంగా చకచకా జరిగాయంటున్నారు విశ్లేషకులు!

ఇక బీరేన్‌సింగ్ ఏకపక్షంగా కుకీల గ్రామాలతో సహా పలు పర్వత భూములను రిజర్వు ఫారెస్టుగా ప్రకటించటం ఆక్రమణలన్న నెపంతో వాళ్ళ గ్రామాలను ఖాళీ చేయిస్తాననటం మణిపూర్‌లో ఎన్ఆర్‌సీని అమలు చేస్తాననటం ఆదివాసీలను తీవ్ర అభద్రతా భావానికి గురిచేసాయి. సీఎం బీరేన్‌సింగ్, రాజ్యసభ సభ్యుడు 'లెక్షింబసంజో'రహస్య సమాలోచనల ద్వారా రెండు మెయితీ తీవ్రవాద గ్రూపులను రెచ్చగొట్టి, మేనెలలో జరగబోయే విధ్వంస కాండకు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసారన్నది స్థానికుల ఆరోపణ! అందుకు నిదర్శనాలు... 1. ఆ తీవ్రవాద గ్రూపులు, పోలీస్ స్టేషన్ల నుండి ఆయుధాలను సమకూర్చుకోవటం 2.పోలీసుల కనుసన్నల్లోనే వాళ్ళకు శిక్షణ ఇప్పించటం 3. కుకీ తెగకు చెందిన డైరెక్టర్ జనరల్ (సీనియర్ ఐపీఎస్)ను బదిలీ చేయించటం. 4. ఆ తర్వాత సీనియరైన అతని తమ్ముని కాదని, త్రిపురలోని ఐపీఎస్‌ను నియమించటం 5. అమిత్‌షా వచ్చి దయచేసి మీరు కొల్లగొట్టిన ఆయుధాలను తిరిగి ఇవ్వండని అభ్యర్థించి మిన్నకుండటం 6.ఆయుధాలను కొల్లగొట్టిన మెయితీల గ్రామాల నొదిలేసి కుకీ ఆదివాసీల గ్రామాల్లో ఆయుధాలున్నవంటూ ఇల్లిల్లూ సోదాలు చేయించటం ఇవన్నీ బీరేన్‌సింగ్ మీది ఆరోపణలను రుజువు చేస్తున్నాయి. అంతే కాదు పోలీసుల మద్దతుతోనే హింసాకాండ విజృంభిస్తుందని బీజేపీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే ఆరోపించారు. ఇంఫాల్‌లో 9మంది ఎమ్మెల్యేల ఇళ్ళపై జరిగిన దాడులకు భీతిల్లిన వాళ్లు ఈ బీరేన్‌సింగ్ సీఎంగా ఉన్నంతకాలం ఈ దాడులు ఆగవు బాబోయ్ అంటూ వాపోతున్నారు. కేవలం రెండునెలల్లో 375 చర్చీలు, పలువురు ఫాస్టర్ల ఇండ్లు, కార్యాలయాలను ధ్వంసం చేశారు. అయినా ఏమీ చేయలేక నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేసాడు బీజేపీ ఉపాధ్యక్షుడు 'వన్‌రమ్‌చుంగ'. "మణిపూర్‌లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పినాయి. నా ఇల్లే తగలబడిందంటే, ఇక సామాన్యుల సంగతేంటి?" అని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజకుమార్ రాజాసింగ్ వాపోయాడు! సీఎం బీరేన్‌సింగ్ వత్తాసుతో పోలీసు కనుసన్నల్లోనే మణిపూర్ మండు తుంటే, ఇక ఈ మంటలాప గలిగేవారెవరంటూ పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు ఆక్రోశించారు.

అందుకే భారతీయ సహోదరులారా! ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూడకండి! లేవండి, చేయీ చేయీ కలుపుదాం. మతవిద్వేష పాలన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం. భిన్నత్వంలో ఏకత్వంలా కలిసి జీవిద్దాం.

సెల్: 9849081889

సంతానసాఫల్యానికి ఫర్టీ9 ల్యాండ్ మార్క్

- 'ఫర్టీ9' అంటే సంతానం, సంతోషం..
- లేటెస్ట్ అడ్వాన్స్ ఐవీఎఫ్ ట్రీట్‌మెంట్ సదుపాయం

పిల్లలు లేరని బాధపడుతున్నారా.... ఇక పిల్లలు పుట్టరని చింతిస్తున్నారా... పెండ్లీలకు, శుభకార్యాలకు వెళ్తుంటే పిల్లలు లేరని చిన్నచూపు చూస్తున్నారా... పెండ్లయి ఏండ్లు గడుస్తున్నా ఇక పిల్లలు పుట్టబోరని గేలిచేస్తున్నారా... అలాంటి వారికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది ఫర్టీ 9ఫర్టిలిటీ సెంటర్. లేటెస్ట్ అడ్వాన్స్‌డ్ ఐవీఎఫ్ ప్రొజర్స్‌తో పిల్లలు లేనివారికి తగిన చికిత్సను అందిస్తున్నారు. అనుభవం కలిగిన వైద్యులు, గైనకాలజిస్టులు పనిచేస్తున్నారు. ప్రముఖ డాక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ సీ.జ్యోతి వైద్యవృత్తిలో 26 ఏండ్ల అనుభవంతో మెరుగైన సేవలను అందిస్తున్నారు. దేశవిదేశాలల్లో వారు పేరు ప్రతిష్టలను మరిత సంపా దించారు. పిల్లల కోసం దేశవిదేశాల్లోని పలు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నా ఫలితం లేని దంపతులు ఫర్టీ9ను ఆశ్రయిస్తున్నారు. ఆస్ట్రేలియన్ యూనివర్సిటీ సహకారంతో అడ్వాన్స్ ఐవీఎఫ్ ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. ఇ.ఏ.ఐ ఆధారిత ఆర్ఐవిట్ నెస్ సిస్టంను అందుబాటులోకి తీసుకొచ్చారు. 11 ఏండ్ల కాలంలో 11వేలకు పైగా దంపతులకు సంతానసాఫ్యం కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) నిబంధనలను పాటిస్తూ ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాతృత్వం దేవుడిచ్చిన వరమైతే, డాక్టర్లంటే ప్రత్యేక్ష దైవం. ఏ స్త్రీకైనా మాతృత్వం గొప్ప ఆనందం ఉంటుంది. పిల్లలంటేనే మమకారం, ప్రేమ, అదే పిల్లలు లేకుంటే ఆ మహిళల బాధ వర్ణణాతీతం. సంతానం లేమితో బాధపడుతున్నారా ఇక ఆ ఆలోచనే వద్దు. సంతాన సాఫల్యత చికిత్సా రంగంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన చికిత్సా విధానాలను అందించడంలో ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్ గ్రగామిగా నిలిచింది. లేటెస్ట్ అడ్వాన్స్‌డ్ ఐవీఎఫ్ ప్రొజర్స్‌తో పిల్లలు లేనివారికి తగిన చికిత్సను అందజేస్తున్నారు.

సేవా దృక్పధం

పిల్లల కోసం పరితపిస్తున్న ఎంతోమంది దంపతులకు అత్యున్నత ప్రమాణాలతో చికిత్సను అందిస్తోంది ఫర్టీ9. సేవా దృక్పధంతో పనిచేస్తున్నారు. 30మందికిపైగా ప్రముఖ వైద్యులు, సిబ్బంది, ఇతర టెక్నీషియన్స్‌తో టీం వర్క్‌చేస్తూ అధిక సక్సెస్ రేట్‌ను సాధిస్తున్నారు.

FERTILITY CENTER

ఫర్టీ9లో చికిత్స.. కవలలతో ఆనందం

మాకు పెండ్లయి 16 ఏండ్లు దాటింది. పిల్లలు లేరని ఇరుగుపొరుగు, బంధుమిత్రులు హేళన చేసేవారు. ఎంతో క్షోభను అనుభవించాం. మా స్నేహితుల ద్వారా ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్ గురించి తెలుసుకుని డాక్టర్ సీ.జ్యోతిని సంప్రదించాం. ఆమె సలహాలు సూచనలను పాటించాం. మాకు కవల పిల్లలు పుట్టారు. వారితో మా కుటుంబంలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఫర్టీ9కు ప్రత్యేక ధన్యవాదాలు, మేము ఎల్లప్పుడు మేడంకు రుణపడి ఉంటాం.

– ఇందిర, సూరారం.

ఇక జీవితంలో మాకు పిల్లలు పుట్టరనుకున్నాం...

సూటుపోటి మాటలను భరించలేక పోయాం. బంధుమిత్రుల ఇండ్లల్లో శుభకార్యాలకు వెళ్లలేకపోయేవాళ్లం. నలుగురిలో తల ఎత్తుకోలేక నేనూ మా ఆయన తీవ్ర మానసికక్షోభను అనుభవించాం. సంతానం కోసం తిరగని ఆస్పత్రి లేదు. చెప్పిన ప్రాంతానికెళ్లా వెళ్లాం. ఫలితం లేకపోవడంతో ఇక ఈ జీవితం ఎందుకని మదనపడ్డాం. చివరకు ఓ స్నేహితుని సూచన మేరకు ఫర్టీ9 ఫర్టీలిటీ సెంటర్‌కు వెళ్లి చికిత్స పొందాం. జీవితంలో పిల్లలు పుట్టరని అనుకున్న మాకు బాబు పుట్టాడు. జ్యోతి మేడంను ఎన్నటికీ మర్చిపోలేం.

– మానస, మహబూబ్‌నగర్

మాకు అన్నీవున్నా పిల్లలు లేరని బాధ ఉండేది..



మేము ఉన్నత చదువులు చదువుకున్నాం, అన్నీ ఉన్నాయి, కానీ పిల్లలు లేరన్న బాధ మాత్రం చాలా ఉండేది. ఎంతో స్ట్రగుల్ చేశాం. ఆ బాధ చెప్పలేనిది. మాకు పెండ్లయి 9 ఏండ్లవుతుంది. పిల్లలు లేరు. దాంతో ఎక్కడి వెళ్లినా సూటిపోటి మాటలతో మమ్ములను మాట్లాడేవారు. దాంతో ఎంతో క్షోభ అనుభవించాం. తప్పనిసరి పరిస్థితుల్లో శుభకార్యాలకు వెళ్లాల్సి వస్తే మాత్రం మాకు తెలియని వారి వద్ద ఓ మూలన కూర్చునే వాళ్లం. చూసే వారేమనుకుంటారని పక్కకు జరిగేవారం. తొమ్మిదేండ్ల కాలంలో మా ఊరు మహబూబ్‌నగర్‌తోపాటు హైదరాబాద్, ఇతర ప్రాంతాలల్లో సంతానం కోసం ఎంతోమంది డాక్టర్లను సంప్రదించాం. వారు చెప్పిన విధంగా ట్రీట్ మెంట్‌కూడా తీసుకున్నాం కానీ ఫలితం దక్కలేదు. మా స్నేహితుని ద్వారా ఫర్టీ9కు వచ్చాం. మా స్నేహితునికి పెండ్లయి 11 ఏండ్లయినా పిల్లలు కాలేదు. ఫర్టీ9లో చికిత్స పొందిన తర్వాత సక్సెస్ అయింది. మా స్నేహితునికి పండంటి బిడ్డపుట్టాడు.

ఇక్కడి వచ్చిన తర్వాత డాక్టర్ జ్యోతి మేడంను కలిశాం. మాకు కొన్ని సందేహాలుంటే క్లారీఫై చేసుకున్నాం. అనంతరం రెగ్యులర్‌గా డాక్టర్లు చూశారు. స్కానింగ్, ఇతర పరీక్షలు చేయించారు.

ఇక్కడ జ్యోతి మేడం, డాక్టర్లు చాలా బాగ చూసుకుంటారు. రిసీవింగ్ చాలా బాగుంటుంది. ట్రీట్ మెంట్ కూడా చాలా బాగుంటుంది. ఫర్టీ9లో సక్సెస్‌రేట్ బాగుంది. ఇప్పుడు మాకు ఎంతో సంతోషంగా ఉంది. ఎంతో రిలీఫ్ అయ్యాం.

పిల్లలు లేని దంపతులు బాధపడవద్దు. పెండ్లయి ఒకటి, రెండేండ్ల వరకు సంతానం లేకపోతే ఇక్కడా అక్కడని వెళ్తూ దంపతులు టైం వేస్టు చేసుకోవద్దు. నిరుత్సాహ పడొద్దు. ఫర్టీ9 ఫర్టిలో మంచి చికిత్స అందిస్తారు. ఇక్కడ సక్సెస్ రేట్ ఎక్కువుంది. దంపతులిద్దరు ఇక్కడికి వచ్చి చికిత్స తీసుకుంటే సక్సెస్ అవుతారు. మా స్నేహితులకు, బంధువులకు, తెలిసిన వారికి ఇక్కడ చికిత్స బాగుంటుందని, ట్రీట్ మెంట్ చేయించుకోవాలని మేమే స్వయంగా సలహా ఇస్తున్నాం.

– లక్ష్మి, అంజలయ్య, మహబూబ్‌నగర్.

మాతృత్వం మహిళలకు దేవుడిచ్చిన వరం

- ఫర్టీ 9 ఫర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్ సీ.జ్యోతి



మాతృత్వం మహిళలకు దేవుడు ఇచ్చిన వరం అని ఫర్టీ 9 ఫర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సీ.జ్యోతి అన్నారు. ఆమె నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడుతూ 'ఏ స్త్రీ కైనా గొప్ప ఆనందం. అయితే మారుతున్న జీవన విధానం, వాతావరణంలో మార్పులు, వృత్తిపరమైన పెరిగిన ఒత్తిడి, పిల్లలు లేని సమస్య మారుతున్నాయి. ఆధునిక పద్ధతుల ద్వారా సులభతరంగా సంతాన సాఫల్యం పొందవచ్చు. ఎన్నో ఏండ్లుగా సంతానం కోసం నిరీక్షిస్తున్న మహిళలను కృత్రిమ గర్భధారణ పద్ధతులు ఎంతో ఆదుకుంటున్నాయి. సంతాన లేమి సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రస్తుతం సరికొత్త పరిజ్ఞానంతో వైద్య సేవలు అందిస్తున్నాం. ఫర్టీ 9 ఫర్టిలిటీ సెంటర్‌లో పిల్లలు లేని కారణాలను సరైన రోగ నిర్ధారణ ద్వారా గుర్తించి ఆధునిక వైద్య విధానాల సహాయంతో వైద్య శాస్త్రంలో తాజా సాంకేతిక ఆవిష్కరణల ద్వారా తగిన చికిత్సను అందిస్తాం. సక్సెస్ రేట్ అధికంగా ఉంది. కొన్ని వేలమందికి ఐ.వి.ఎఫ్. ఐ.సి.ఎస్ ఐ,ఐ.ఎం.ఎస్ ఐ, ఉచిత వైద్య శిబిరాలను పలు ప్రాంతాల్లో నిర్వహించాం" అని తెలిపారు.

ఫర్టీ9లో సక్సెస్ రేట్ అధికం : డాక్టర్ తేజస్వినీ



సంతానం లేని దంపతులు సొసైటీలో చాలా సమస్యలను ఎదుర్కొంటారు. జీవితంపై విరక్తికి గురైన వారున్నారు. అలాంటి వారికి ఎమోషనల్ సపోర్టు ఇవ్వాలి. 'ఇన్‌ఫెర్టిలిటీ' సంతాన వైఫల్యతకు గల కారణాలేంటి చూడాలి. పెండ్లయిన ఏడాదికి కూడా భార్యాభర్తలకు పిల్లలు పుట్టడం లేనప్పుడు అందుకు గల కారణాలను చూసుకోవాల్సి ఉంటుంది. 35 సంవత్సరాలకు పైబడిన కొంత మంది మహిళల్లో ఇంతకుముందు ఏదైనా సమస్యలు వచ్చాయా అని చూసుకోవాల్సివుంటుంది. పురుషులకైతే వీర్యకణాల పరీక్ష, మహిళలైతే బేసిక్ స్కాన్, ట్యూబ్ టెస్టు చేయించుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా మహిళల్లో రెండు నుంచి ఐదు రోజుల గ్యాప్‌తోని బేసిక్ స్కాన్ చేస్తాం. ఈ బేసిక్ స్కాన్‌లో అండాశయాలు (ఎగ్‌నెంబర్) ఎలావున్నాయో తెలుస్తోంది. దీంతోపాటు అండాశయాల్లో ఏమైనా సమస్యలున్నాయా స్కానింగ్‌లో తెలుస్తోంది. మహిళలో ఎగ్‌నెంబర్ ఎలావున్నాయి అనేది చూసుకోవాలి. బేసిక్ స్కానింగ్‌తోపాటు ఒక ట్యూబ్‌టెస్టు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షల ద్వారా గర్భాశయంలో పుట్టుకతోనే ఏమైనా రోగాలు, సమస్యలున్నాయా, ఎగ్ నెంబర్స్ ఎలావున్నాయి అనే విషయాలు బయటపడ్తాయి. ఇక మగవారి విషయానికొస్తే వీర్యకణాల పరీక్ష అనేది చాలా ముఖ్యం. ఈ వీర్యకణాల పరీక్షను రెండు నుంచి ఐదురోజుల గ్యాప్‌తో చేయాల్సి ఉంటుంది. ఈ పరీక్షల ద్వారా వీర్యకణాల కౌంట్ ఎలావుంది, వాటి కదలికల శాతం ఎంతవుంది, నార్మల్ శాతం ఎలావుందో తెలుస్తుంది. ఎక్కడ సమస్యవుందో తెలుసుకుని దానికి తగినట్టుగా ట్రీట్‌మెంట్ చేస్తాం. అయితే 15 నుంచి 20 శాతం మందిలో అన్నీ నార్మల్‌గా ఉండికూడా గర్భం అనేది రాకపోవచ్చు.ముఖ్యంగా 35పైబడిన వారికి ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి.

ఐవీఎఫ్ అంటే 'ఇన్‌విట్రోఫర్టిలైజేషన్' అంటాం. ఈ పద్దతిని అందరికీ (సజెస్ట్) చేయరు. ఇండికేషన్ ఉన్నవారికి అంటే ఫలోపియన్ ట్యూబ్స్‌లో ఏదైనా బ్లాక్స్ వచ్చినా, లేదా ఇతర పద్ధతుల్లో గర్భాశయం కోసం ప్రయత్నించి విఫలమైనా, లేదా మూడేండ్లయినా ఇంకా గర్భాశయం కావడంలేదన్న వారికి ఐవీఎఫ్ సజెస్ట్ చేస్తాం. లేదా ఎండోమెట్రియోసీస్ సమస్యలతో బాధపడుతున్న వాళ్లకి కూడా ఐవీఎఫ్ పద్ధతిని సజెస్ట్ చేస్తాం. అంతేకాకుండా మగవారిలో వీర్యకణాల సంఖ్య తక్కువగా ఉన్న సమయంలో కూడా ఐవీఎఫ్ పద్దతిని నిర్వహిస్తాం. పిల్లలు లేని దంపతులు చింతించాల్సిన అవసరం లేదు. సంతానం లేమి దంపతులకు ప్రాథమిక పరీక్షల అనంతరం ఎలాంటి సమస్యలు బయటపడ్డాయో దానికి తగినట్టుగా ఎలాంటి ట్రీట్‌మెంట్ అవసరమో అదే సజెస్టు చేస్తాం. దాంతో 80శాతం మెరకు సక్సెస్ రేట్ వస్తోంది.

–డాక్టర్ తేజస్వినీ,

గర్భం రాదన్న అపోహ వద్దు : డాక్టర్ హారికా



పిల్లలు లేని దంపతుల్లో చాలా బాధవుంటుంది. చాలా మంది ఇన్‌ఫెర్టిలిటీతో సఫరవుతున్న దంపతులు రోజురోజుకు అధికమవుతున్నారు. మనం చూస్తూనే ఉన్నాం. సాధారణంగా పిల్లలు లేని దంపతులు వచ్చిన సమయంలో చాలా డౌట్స్ ఉంటాయి. కొంత మంది భార్యాభర్తల్లో చాలా బాధవుంటుంది. కొందరు డిప్రెషన్‌లోకి వెళ్లి మాకు ఎలాంటి ట్రీట్ మెంట్ ఆప్షన్ లేదని కృంగిపోతారు. అలాంటి వారికి ఫర్టిలిటీలో చికిత్స తీసుకోవచ్చు. ఆడవారికిగానీ, మగవారికి గానీ, మా వద్దకు వచ్చినట్టయితే మీకు ఏ విధంగా గర్భం రావచ్చు, సులభంగా వచ్చే టెక్నిక్స్‌కు వెళ్లొచ్చా, లేకుంటే ఎలాంటి చికిత్సతో గర్భం వస్తుందో పరీక్షిస్తాం.

ట్రీట్ మెంట్ కోసం దంపతులు రాగానే సాధారణంగా కొన్ని టెస్టులు సూచిస్తాం. భర్తకు సంబంధించి సెమెన్ అనాలసీస్ టెస్టు అడ్వైజ్ చేస్తాం. అదే ఆడవారికి చూసినట్టుయితే ఎగ్ కౌంట్ టెస్టు, గర్భ సంచి ఎలావుందో టెస్టులకు సజెస్టు చేస్తాం. ఇద్దరి టెస్టులను పరిశీలించి ఎలాంటి చికిత్సను అందించాలో నిర్ణయిస్తాం. చాలా మందికి పెండ్లయి 10ఏండ్లు, 11 ఏండ్లయినా ఐవీఎఫ్‌కు వెళ్లాలన్నా చాలా సందేహాలుంటాయి. సంతానం కోసం డాక్టర్లను సంప్రదించరు. చుట్టుపక్కల వారు ఏమనుకుంటారో అని ఆలోచిస్తారు. గ్రామాల్లో అయితే సంతానం కోసం దంపతులు చికిత్స తీసుకుంటే బంధువులు, స్నేహితులు, తెలిసిన వారు ఏమనుకుంటారో అనే భయం ఉంటుంది. ట్రీట్ మెంట్ తీసుకుంటున్నారంటే ఓ అపోహవుంటుంది. సదురు మహిళకు ఏదో సమస్యవుందని సూటిపోటి మాటలంటారని దంపతులు సంతానం కోసం చికిత్స తీసుకునేందుకు జంకుతున్నారు. దాంతో ట్రీంట్ మెంట్‌ను ఆలస్యం చేస్తూ దంపతులు తప్పుచేస్తున్నారు, వారు త్వరగా సమస్యలను గుర్తించ కపోవడం, డాక్టర్‌ను సంప్రదించక పోవడం తప్పు. 30 ఏండ్లయిన పురుషులు, మహిళలకు పెండ్లయి ఏడాది లోపు సంతానం కల్గకపోతే గైనాకాలజిస్టును సంప్రదించాలి. ఒకవేలా 35 సంవత్సరాలు దాటినట్టయితే మాత్రం వారు ఆరునెలల్లో ప్రెగ్నెన్సీ కలగకపోతే మాత్రం గైనాకాలజిస్ట్ లేదా ఫర్టీలిటీ సెంటర్‌లోగానీ సంప్రదించాలి. అక్కడ బేసిక్ టెస్టులు చేస్తారు. ఏది సులభంగా గర్భ వచ్చే అవకాశముందో దానికి తగిన ట్రీట్ మెంట్‌కు సజెస్ట్ చేస్తారు. చుట్టపక్కలవారు, బంధువులు ఏమనుకుంటారో అని మీరు ట్రీట్ మెంట్ ఆలస్యం చేస్తే మంచిది కాదు. పెండ్లయి 10ఏండ్లయి చికిత్సకోసం మా వద్దకు వస్తే బేసిక్ ట్రీట్ మెంట్‌కు సూచిస్తాం. పేషంట్ కండీషన్‌ను బట్టీ టిప్స్ చెపుతాం. మా వద్దకు వచ్చే కపుల్స్ 80శాతం మంది గర్భంతోనే వెళ్తున్నారు. దంపతులకు సైకలాజికల్ కౌన్సిలింగ్ కూడా చాలా అవసరం. మా వద్ద సైకలాజిస్టులు కూడా ఉన్నారు. దంపతులు ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారో కౌన్సిలింగ్ ఇస్తాం.

ఒత్తిడి తగ్గితే ఆడవారిలో ఎగ్‌కౌంట్‌తోపాటు ఎగ్ క్వాలిటీ కూడా పెరుగుతుంది. 10 శాతం అధికంగా ఫలితాలు వస్తాయి. పనిఒత్తిడిలో గానీ ఆఫీస్‌లోగానీ, గర్భం రావడం లేదని మగవారు ఒత్తిడికి గురైతే కౌన్సిలింగ్ తీసుకోవాలి. కౌన్సిలింగ్‌తో ఒత్తిడి తగ్గి గర్భం వచ్చే అవకాశం ఉంటుంది. ఇంకోటి ఆహారం తీసుకోవడం పద్దతిలో కూడా గర్భంపై ప్రభావం పడుతుంది. ఇక ఆడవారి విషయంలో అధిక బరువు, వయస్సు ఎక్కువగా ఉండడం కూడా గర్భం రావడంలో సమస్యలు రావచ్చు. ముఖ్యంగా ఎగ్ క్వాలిటీ తగ్గుతుంది. అధికంగా బరువు అయినవారు మూడు నాలుగు నెలల్లో ఐదుకేజీల బరువు తగ్గినట్టయితే ఎగ్ క్వాలిటీ మెరుగవుతుంది, దాదాపు 20శాతం గర్భం వచ్చే అవకాశం ఉంది.

గర్భం రాదన్న అపోహ వద్దు. చికిత్స చేస్తే గర్భం వచ్చే అవకాశం ఉంటుంది. ఫస్ట్ అటెంట్‌లో కాకపోయినా, సెకెండ్ అటెంప్ట్‌లో గర్భం వచ్చే అవకాశం ఉంటుంది. మా వద్దకు వస్తే ముందుగా పరిశీలించి ప్రాథమిక టెస్టులను చేసుకోవాలని సూచిస్తాం. ఆ తర్వాత అందుకు తగినట్టుగా చికిత్సను అందిస్తాం. పిల్లలు లేని దంపతులు ఎక్కువగా ఆలస్యం చేయవద్దు. ముందుగా డాక్టర్లను సంప్రదించాలి. ఫర్టీ 9 ఫర్టిలిటీలో అయితే తగిన సమాచారం అందిస్తాం. దంపతులకు ఇద్దరికి వేర్వేరుగా కావాల్సిన టెస్టులు చేస్తాం. ఆ తర్వాత ఏ విధానంతో గర్భం వస్తుందో ఒక నిర్ణయానికి వచ్చి ట్రీట్‌మెంట్ అందిస్తాం. దాంతో 80 శాతం సక్సెస్ సాధ్యం.

– డాక్టర్ హారికా, ఫర్టిలిటీ స్పెషలిస్ట్ ఫర్టీ9 ఆస్పత్రి

ఫ్రీ క్యాంప్‌లు:

డిసెంబర్ 2021లో ఫ్రీ 'ఐయూఐ, 'ఐవీఎఫ్‌పై ఉచిత కన్సల్టెన్సీ అందిచారు. దాంతోపాటు ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్లలో క్యాంప్‌లను నిర్వహించారు. 2022లో ఏప్రిల్, డిసెంబర్ మాసాల్లో సైతం 50శాతం డిస్కౌంట్‌తో 'ఐవీఎఫ్' ప్రొసీజర్‌పై క్యాంప్ నిర్వహించారు. ఇక ఈ ఏడాది జూన్ 25వ తేదీన వరల్డ్ ఐ.ఏ.ఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫర్టీ సంతాన సాఫల్యత పరిశోధనా కేంద్రం అత్యాధునిక అడ్వాన్డ్ ఐ.వీ.ఎఫ్ పద్ధతులపై మహిళలకు 50 శాతం రాయితీని కల్పించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో తొలిసారిగా ఈ.ఏ.ఐ. ఆధారిత ఆర్.ఐ.విట్ నెస్ సిస్టంను సికింద్రాబాద్‌లోని ఎన్‌సీఎల్ బిల్డింగ్‌లోని ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్‌లో ప్రముఖ సినీ నటి ప్రణీత లాంఛనంగా ప్రారంభించారు. ఈ డిస్కౌంట్ క్యాంప్‌లు సంతానం లేని దంపతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

ఫర్టీ9ఫర్టిలిటీ బ్రాంచ్‌లు : సికింద్రాబాద్, దిల్‌సుక్‌నగర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లీ, వరంగల్, కరీంనగర్, వైజాగ్, విజయవాడలో ఫర్టీ9ఫర్టిలిటీ బ్రాంచ్‌లున్నాయి. సంతానం లేని దంపతులు ఏ బ్రాంచ్‌లోనైనా సంప్రదించొచ్చు.

ఫర్టీ 9 అంటే సంతానం.. ఫర్టీ 9 అంటే సంతోషం...

- సంతాన సాఫల్యతకు ఉత్తమ మార్గం ఫర్టీ 9 ఫర్టిలిటీ సెంటర్
- 26 ఏండ్లుగా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్న డాక్టర్ జ్యోతి
- వేలాది కుటుంబాల్లో వెలుగు

ప్రముఖ డాక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ సీ.జ్యోతి 26ఏండ్లుగా పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు.... ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రజలకు నాణ్యమై వైద్య సేవలు, పిల్లలు లేని దంపతుల కుటుంబాల్లో ఆనందం నింపాలనే దృక్పథంతో ముందుకు సాగారు. 'ఫర్టీ 9ఫర్టీని స్థాపించి వేలాది మంది కుటుంబాలల్లో ఆమె వెలుగులు నింపారు. డిస్కౌంట్ల రేట్లతో వైద్యం అందిస్తూ ఔదార్యం చాటుకుంటూ తల్లుల మన్ననలు పొందుతున్నారు. నేడు డాక్టర్ జ్యోతిని, ఫర్టీ9ఫర్టీని ప్రతిఒక్కరు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. వారి వారి కుటుంబంలో ఓ వరాన్ని ప్రాసాదించారని అభినందిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవ చేయాలని వైద్య వృత్తిని ఎంచుకుని సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన అట్టడుగు స్థాయి నుండి ప్రజలకు వైద్యం చేయడంలో ముందున్నారు. ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైటెక్ యుగంలో అధిక సంఖ్యలో ఒక యంత్రంలా పనిచేస్తున్నారు... ఉదయం నుంచి రాత్రి వరకు నిద్రపోయే వరకు ప్రతిఒక్కరు బిజీ.. బిజీగా జీవితం గుడుపుతున్నారు. కాస్త ఉపశమనం కూడా లభించడం లేదు. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ఎంతో మంది సంతాన లేమితో బాధపడుతున్నారని పలు సర్వేలో తేలింది. ముఖ్యంగా సంతాన లేమి అనేది నేటిరోజుల్లో అతిపెద్ద సమస్యగా మారింది. నానాటికీ ఈ సమస్య అధికమవుతోంది. ఇలాంటి వారికి ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్ ఓ వరంగా మారింది.

దక్షిణ భారతదేశంలోనే ది బెస్ట్

సంతానలేమికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అధునాతనమైన, అత్యుత్తమమైన చికిత్సనందిస్తూ పిల్లల కోసం తపించే దంపతుల కలల్ని నిజం చేస్తున్న ఫర్టీ9 ఫర్టిలిటీ సెంటర్ దక్షిణ భారతదేశంలోనే ది బెస్ట్‌గా పేరొందింది. ఫర్టీ9 మీ ఇన్ఫెర్టిలిటీ సమస్యకు సరైన పరిష్కారాన్ని, మీరు ఆశించిన ఫలితాన్ని మీకందించే అత్యుత్తమ ఫర్టిలిటీ క్లినిక్ 'ఫర్టీ' అని సగర్వంగా చెప్పొచ్చు.



సంతాన సాఫల్యతకు అత్యుత్తమ చికిత్స

సంతానలేమితో ఆర్థికంగా, మానసికంగా దంపతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు తోడ్పాటునందిస్తూ 'ఐయూఐ' ఐవీఎఫ్‌'పై వివిధ సందర్భాల్లో ఉచిత కన్సల్టెషన్ అందిస్తోంది ఫర్టీ9.

ఫలితాలను బట్టి తగిన చికిత్స

సంతాన లేమి సమస్యతో బాధపడుతున్న జంటలలో పురుషులలో హార్మోన్ల పరిమాణం ఎంత ఉందో తెలుసుకునేందుకు కొన్ని టెస్టులు నిర్వహిస్తారు. దాని ఫలితాలను బట్టి సమస్యను తెలుసుకుని, అందుకు తగినట్టుగా చికిత్స తీసుకుంటే పురుషులలో సంతానలేమి సమస్య పరిష్కారమవుతుంది. ఇక స్త్రీలలో సంతాన సాఫల్యత వృద్ధికి, శారీరక పరిపక్వతకు 'ఈస్ట్రోజెన్' హార్మోన్ అవసరం. అలాగే అండోత్పత్తికి నాణ్యతకు, సరైన సమయంలో విడుదలయ్యేందుకు 'ప్రొజెస్టిరోన్' హార్మోన్ అవసరం. సంతానలేమితో బాధపడే స్త్రీలలో ఈ హార్మోన్ల పరిమాణం తెలుసుకునేందుకు టెస్టులు నిర్వహించబడతాయి. ఫలితాలను బట్టి తగు చికిత్స పొందితే, స్త్రీలలో సంతానలేమి సమస్య పరిష్కారమవుతుంది.

అండోత్పత్తి జరిగే సమయంలో...

ఐ.సి.ఎస్.ఐ. ఈ పద్ధతిలో పురుషుని నుంచి ఆరోగ్యకరమైన స్పెర్మ్ సెల్స్‌ను 'సేకరించి, వాటిని అండోత్పత్తి జరిగే సమయంలో స్త్రీ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. ఈ విధంగా ప్రవేశపెట్టబడిన స్పెర్మ్ సెల్స్, ఫెలోపియన్ ట్యూబ్‌లోకి చేరతాయి. అక్కడ అండంతో కలిసి ఫలదీకరణం చెందుతాయి. ఫలితంగా సంయుక్త బీజం ఏర్పడుతుంది. ఇది పిండంగా అభివృద్ధి చెందుతుంది. స్త్రీలలో సంతానలేని సమస్యకు ఇదొక చక్కని పరిష్కారం. వాస్తవికంగా చెప్పాలంటే. ఐ.వి.ఎఫ్ ప్రొసీజర్ని నిర్వహించేందుకు ముందు ఈ ఐయూఐ ప్రొసీజర్‌ని నిర్వహిస్తారు. దాంతో సంతానలేమి సమస్యకు పరిష్కారం లభించకపోతే అప్పుడు సమస్య పరిష్కారం కోసం ఐ.వి.ఎఫ్ పద్ధతిని ఉపయోగించి చికిత్స చేస్తారు.

అద్భుతమైన ఖ్యాతి సొంతం

సంతాన సాఫల్యతను పెంపొందించే దర్శత్సలో 'ఐవీఎఫ్' ముఖ్యమైనది. వినూత్నమైనది. సంతాన సాఫల్యత రంగంలో దాదాపు 5 దశాబ్దాల క్రితం ఆవిష్కృతమైన చికిత్సా విధానం. అంతకంతకూ అభివృద్ధి చెందుతూ.. లేటెస్ట్ అడ్వాన్స్ టెక్నాలజీతో కొత్త పుంతలు తొక్కుతుంది. నేడు ఈ రంగంలోనే ప్రధాన చికిత్సా విధానంగా అవతరించింది. అదే విధంగా ఈ 'ఐవీఎఫ్' చికిత్స ప్రక్రియ నిర్వహణలో దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ ఫెర్టిలిటీ సెంటర్‌గా ఖ్యాతిని సొంతం చేసుకుంది. ఫర్టీ9 ఫర్టిలిటీ అత్యంత ఆధునాతనమైన టెక్నాలజీతో అత్యధిక సక్సెస్ రేట్‌తో అత్యుత్తమ ఫెర్టిలిటీ సెంటర్‌గా అరుదైన, అద్భుతమైన ఖ్యాతిని సొంతం చేసుకున్న ఫర్టీ9లో, సంతాన సాఫల్యతని పెంపొందించుకునేందు ఉత్తమ చికిత్స విధానంగా అద్భుత ఫలితాలను అందిస్తోంది.'ఐవీఎఫ్' పురుషుని వీర్య కణాన్ని స్త్రీ అండంతో, శరీరం వెలుపల ల్యాబ్‌లో కృత్రిమ ఫలదీకరణం చేస్తారు. ఫలితంగా ఏర్పడిన పిండాన్ని, స్త్రీ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు.

లాభాలు:

- విశ్వసనీయ వైద్య సలహా మరియు మార్గదర్శకత్వం
- అనుభవాజ్ఞలైన వైద్య బృందం ద్వారా సంరక్షణ యొక్క సన్నిహిత సమన్వయం
- మెరుగైన వైద్య ఫలితాలు సాధ్యం
- తల్లీపిల్లల సంరక్షణే ఫర్టీ 9 ఫర్టిలిటీ యాజమాన్యం ప్రత్యేకత

సంతానలేమి సమస్యకు అత్యుత్తమ పరిష్కారం

అర్థం లేని, అవసరం లేని బిడియాన్ని పక్కన పెట్టండి. ఇక ఒక్క క్షణం కూడా వృథా చెయ్యకుండా వెంటనే ఫర్టీ9కు విచ్చేయండి. మీ సంతానలేమి సమస్య అత్యుత్తమ పరిష్కారాన్ని పొందండి.







సమస్యలెన్నో..

అంగవైకల్యంపై చిన్నచూపు?

- కార్పొరేషన్లో సిబ్బంది కొరత
- సంక్షేమం పట్టని సర్కారు
- ఎండమావిగా మారిన స్వయం ఉపాధి
- ఆందోళన కలిగిస్తున్న రోస్టర్..

చిన్నప్పటి నుంచే అంగవైకల్యంతో బాధపడుతున్నాను. ఊతకర్ర సహాయంతో పని చేసుకుంటున్నాను. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో మా వాటా మాకు కావాలని ఎన్నో సార్లు సర్కారు దృష్టికి తీసుకుపోయాము. అంగవైకల్యంతో పుట్టటం మా తప్పుకాదు.. మా బాధలు అన్నీ ఇన్నీ కావు. ఎన్నో ఉన్నాయి. ఏం చేయాలన్నా సకలాంగులు చేసినట్టు చేయలేం కదా? సానుభూతి ప్రకటించినంత మాత్రాన, దేవుడి బిడ్డలని ప్రభోదించినంత మాత్రాన సమస్యలు తీరవు. మరో పక్క మేమంటే ఈసడింపులు, తక్కువ చూపు, వివక్ష లేకపోలేదు. మూరెడు చేసి బారెడు చేసినట్టుగా ఏలికలు ప్రచారం చేసుకుం టున్నారు. చట్టం మాకు కొన్ని హక్కుల్ని కల్పించింది. వాటిని అమలు చేసినా చాలు, అప్పుడే.. మా కష్టం, బాధ అర్థం చేసుకున్నట్టవుతది. మా లాంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సర్కారుదే. రాజు మేడ్చెల్ జిల్లా.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇదొక రాజు బాధేకాదు సుమా.. రాష్ట్రంలో ఇలాంటి రాజులు ఎందరో.. వికలాంగులంటేనే సహకరించని శరీరాలు. ఏ పనిచేయాలన్నా కష్టమే. వారి కష్టాలు అన్నీ ఇన్నీ కావు. నిత్యం ఏదో ఒక చోట నిర్లక్ష్యానికి గురవుతూనే ఉ న్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ప్రభుత్వం సైతం పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి.

పింఛన్లకు షరతుల అవస్థలు..

తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులున్నారు. వీరిలో 4.97 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు.ప్రతి నెల మొదటి వారంలో రావాల్సిన పింఛన్లు ఆలస్యం కావటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సమయాల్లో నెలల తరబడి రాని పరిస్థితి కూడా ఉంది. దీంతో వారి జీవనం అస్తవ్యస్తంగా మారుతున్నది. మరో పక్క ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17 వికలాంగులకు శాపంగా మారింది. 2014 లో ఈ జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. 2022 అక్టోబర్ నుంచి అమల్లోకి వచ్చింది. ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకే ప్రభుత్వం ఈ జీవోను తీసుకొచ్చిందనే విమర్శలున్నాయి. దీంతో అర్హులైన వేలాది మంది వికలాంగుల పింఛన్లు రద్దయ్యాయి. వీటి మీదనే ఆధారపడిన వికలాంగులు వృద్దులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు ఆర్థిక సహాయం ద్వారా వారిని ఆదుకోవటమే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పుకుంటుంది. వారి ఆర్థిక జీవన ప్రమాణాలను పెంచుతున్నామని ప్రకటించింది. మరోవైపు తప్పుడు జీవోలతో వారిని అవస్థల పాలు చేస్తుంది.

స్వయం ఉపాధి ఎండమావేనా..?

స్వయం ఉపాధి కోసం 2021లో వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం మాత్రం 829కి ఇచ్చేందుకు నిర్ణయించుకుంది. అందులోనూ..ఇచ్చింది 386 మందికి మాత్రమే..ఇదే తీరున తొమ్మిదేండ్ల కాలాన్ని గడుపుతూ వచ్చిందని వికలాంగుల సంఘాలు విమర్శిస్తున్నాయి. బ్యాంకు లింకేజీ లేనటువంటి రూ.50వేల రుణాలను మాత్రమే పంపిణీ చేసి, బ్యాంకు లింక్ చేసినటువంటి రుణాలను మంజూరు చేయడం లేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రుణాల కోసం దరఖాస్తులను స్వీకరించటం లేదని లబ్దిదారులు వాపోతున్నారు. పరికరాల కోసం తెలంగాణ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్‌లో 5వేల దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారు. పరికరాల కోసం క్యాంపులు నిర్వహించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.వాటి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలనే నిబంధన ఎందుకు పెట్టారని లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు.



పాలకులకు పట్టని సమస్యలు..

వికలాంగులపై వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని వారు ఎప్పటి నుంచో సర్కారు ముందు మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వం భర్తీ చేస్తున్న అన్ని రకాల ఉద్యోగాల్లో నాలుగు శాతం వారికి కేటాయించాలని కోరుతున్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016, తెలంగాణ ప్రభుత్వం నియమాల ప్రకారం దళిత బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటి, రూరల్, వ్యవసాయ, రైతు తదితర అన్ని పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలి. 25శాతం ఆర్థిక లబ్దిని చేకూర్చాలి. కానీ ప్రభుత్వం ఆ పని చేయకుండా దాటవేస్తున్నది. చట్టం అమలు కానందున వారికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది.

కార్పొరేషన్లో సిబ్బంది కొరత...

వికలాంగుల కార్పొరేషన్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి ఖాళీలు భర్తీ కాలేదని తెలుస్తున్నది.ఇప్పటికే 20మందికి పైగా పదవీ విరమణ పొందారు. ఆ స్థానాలు అలానే మిగిలి ఉన్నాయి. ఉన్నవారిపై తీవ్ర పనిభారం పడుతున్నదని ఉద్యోగులు వాపోతున్నారు. కార్పొరేషన్ ద్వారా రెండు రకాల పనులు జరగాలి. పరికరాల ఉత్పత్తి, వికలాంగులకు శిక్షణ ఈ రెండు పనులు సంపూర్ణంగా జరిగితేనే వారికి తగిన సహకారం అందుతుంది. అందుకు తగిన సిబ్బంది. లేకపోవటంతో వికలాంగుల కార్పొరేషన్ నిర్వీర్యంగా మారింది. ఉదాహరణకు రాష్ట్రంలో శిక్షణ, ఉత్పత్తికి చెందిన సుమారు 16 సెంటర్లుంటే. అందులో హైదరాబాద్, రంగారెడ్డి సెంటర్లు మాత్రమే పనిచేస్తున్నాయి. సూర్యాపేట, సదాశివపేట, నిజామాబాద్ సెంటర్లు పనిలో లేవు. కోటి ఈఎన్‌టీ ఆస్పత్రిలో హియరింగ్ మోల్డ్ సెంటరు గతంలో ఉండేది. కానీ ప్రస్తుతం అది మూత పడింది. ఇలా ఆయా సెంటర్లలో ఉన్న కేంద్రాలు మూతపడ్డాయి. సౌండ్ లైబ్రరీలో 30 మంది పనిచేయాల్సిన చోట ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఐదుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మలక్ పేటలో ఉన్న బ్రెయిలీ ప్రెస్‌లో 30 మంది సిబ్బందికిగానూ, ఎనిమిది మంది మాత్రమే పనిచేస్తున్నారు. 1981లో వికలాంగుల కార్పొరేషన్ ఏర్పడింది. 1983లో వికలాంగుల సంక్షేమ శాఖ ఏర్పడింది. ప్రస్తుతం 33 జిల్లాల్లో కార్యాలయాలున్నప్పటికీ వాటి ద్వారా వారికి అవసరమైన పరికరాలు, ఇతర సంక్షేమ పథకాల అమలు జరగటం లేదు. రాష్ట్రంలో ఏడు రకాల వైకల్యం కలిగిన వారిని లెక్కిస్తేనే 10,46,820 మంది వికలాంగులున్నారు. వాస్తవంగా 21 రకాల వైకల్యం కలిగిన వారిని లెక్కిస్తే సుమారు 20లక్షల మందికి పైగా ఉంటారని అంచనా. వీరి సంక్షేమం, అవసరాల ఆధారంగా కేటాయింపులు లేవు. ప్రతి బడ్జెట్లో నిధులు పెంచినట్టు అంకెల్లో చూపుతున్నప్పటికీ ఖర్చు చేయటం లేదు.

సర్కారువి కంటి తుడుపు చర్యలే..



ప్రభుత్వ విధానాల వల్ల రోజురోజుకు ధరలు పెరుగుతు న్నాయి. అందుకు తగిన ఆదాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్కారు కంటి తుడుపు చర్యలు వికలాంగులను ఆదుకోలేక పోతున్నాయి. క్రమంగా కార్పొరేషన్ ను నిర్వీర్యం చేస్తున్నది. ఖాళీలను భర్తీ చేయకుండా తాత్సారం చేస్తున్నది. అంధులు బధిరుల కోసం ఉన్న శిక్షణా కేంద్రాలు కూడా మూసివేత దశలో ఉన్నాయంటే వికలాంగుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి ఏపాటిదో అర్థమవుతున్నది. ఇప్పటికైనా దరఖాస్తు చేసుకున్న ప్రతి వికలాంగుడికి పరికరాలు పంపిణీ చేయాలి. నిరుద్యోగ వికలాంగుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వసతితో పాటు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

ఎం అడివయ్య - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
జాతీయ వికలాంగుల హక్కుల వేదిక(ఎన్‌పీఆర్‌డీ)

9,10 తేదీల్లో మహాపడావ్

- కార్మికులంతా జయప్రదం చేయాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తునన ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9,10 తేదీల్లో తలపెట్టిన మహాపడావ్‌ను కార్మికులంతా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో మహాపడావ్ కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 29 కార్మిక చట్టాలను సమూలంగా మార్చేసి లేబర్ కోడ్‌లను పెట్టుబడిదారులకు, కార్పొరేట్‌లకు బంగారు పళ్ళెంలో అందించటాన్ని వ్యతిరేకించారు. పంటకు గిట్టుబాటు ధర, రైతు బీమా, రుణమాఫీ లాంటి డిమాండ్లతో రైతులు ఢిల్లీలో పోరాటం చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం బుట్టదాఖలు చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ.యూసుఫ్, ఉప ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, కె.ఏసురత్నం, పి.ప్రేంపావని, కార్యదర్శులు ఎస్.విలాస్, బి.వెంకటేశం, శింగు నర్సింహ్మా రావు, ఓరుగంటి యాదయ్య, పల్లా దేవేందర్ రెడ్డి, యం.డి.ఇమ్రాన్, వేకల శ్రీనివాస్, నరాటి ప్రసాద్, ఎన్.కరుణ కుమారి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



- కనీసవేతనం, ఇతర డిమాండ్లపై క్యాబినెట్‌లో చర్చించండి :మంత్రి ఎర్రబెల్లికి ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనీ, కనీస వేతనం రూ.26వేలు, రూ.10 లక్షల బీమా సౌకర్యం, తదితర డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. తమ సమస్యల పరిష్కారంపై క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని విజ్ఞప్తి చేసింది. సోమవారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఆ యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్వీ.రమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నగేశ్, ఆఫీస్ బేరర్లు వెంకటయ్య, శరత్‌కుమార్, అంజి, వసియా బేగం, రాములు, దుర్గయ్య, రాష్ట్ర నాయకులు కుమార్, ఆంజనేయులు, మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. 44 రోజుల సమ్మె సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీని ప్రస్తావించారు. సమ్మె విరమించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని వాపోయారు. రాష్ట్రంలో గ్రామ మహిళా సమాఖ్యల ద్వారా పొదుపు సేకరణ, అనేక సంక్షేమ కార్యక్రమాల్లో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న వీఓఏల పట్ల ఇలా వ్యవహరించడం తగదన్నారు. కనీస వేతనాల పెంపుదలపై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకునేలా ఒత్తిడి పెంచాలని కోరారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాల చెల్లింపు, అర్హులైన విఓఏలను సిసిలుగా ప్రమోషన్స్, ఎస్‌హెచ్‌జి, వీఏ లైవ్ మీటింగ్స్ రద్దు, జాబ్ చార్ట్‌తో సంబంధం లేని ఆన్‌లైన్ పనులు రద్దు తదితర కోర్కెలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

కాంట్రాక్ట్ సహాయ శిక్షణ అధికారులను ఆదుకోండి

- వెంటనే క్రమబద్ధీకరించండి :ఉద్యోగుల డిమాండ్

నవతెలంగాణ-బంజారాహిల్స్



గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ కాంట్రాక్ట్ సహాయ శిక్షణ అధికారులను వెంటనే క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు ఉద్యోగులు మహమ్మద్ నసీరుద్దీన్, నూక తోటి పెదకొండయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో నసీరుద్దీన్ మాట్లాడుతూ.. మల్లెపల్లి ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నారని, మార్గదర్శకాలను పాటించకుండా తమను కనీసం అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు కూడా చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. 2015-16లో తాము కాంట్రాక్ట్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించినా ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదన్నారు. తమకు వెంటనే వేతనాలివ్వాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని తెలిపారు. వాటిని కూడా ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ ఉల్లంఘించారని, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు ఇచ్చి.. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తమను ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగి నూకతోటి పెదకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీల్లోని నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యల్ని పరిష్కరించాలి

- సీఎస్‌కు తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూనివర్సిటీల్లో టైమ్ స్కేల్, డైలీవేజ్, ఎస్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. అసెంబ్లీ సమావేశాల్లో వారిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఇదే అంశంపై సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేసినట్టు తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్, రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.నారాయణ ఒక ప్రకటన విడుదల చేశారు. వారికి రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న మూల వేతనాన్ని కనీస వేతనంగా చెల్లించాలని కోరారు. అప్పటిలోగా రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల జీఓ 60 ప్రకారం కనీస వేతనాలు అన్ని యూనివర్సిటీల్లో తప్పనిసరిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ విడుదల చేసిన రెగ్యులరైజేషన్ లెటర్‌ను అమలు చేయాలని కోరారు. పదేండ్లు దాటిన వారిని టైంస్కేలు ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈపీఎఫ్‌ను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జెఎన్‌టియుతో సహా అన్ని యూనివర్సిటీల్లోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, గుర్తింపు కార్డులు, బస్సుపాసు సౌకర్యం తదితర డిమాండ్లను నెరవేర్చాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

సీఎంకు థ్యాంక్స్...

- వీసీ సజ్జనార్, మేనేజింగ్ డైరెక్టర్, టీఎస్ఆర్టీసీ



టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు. ఎన్నో ఏండ్లుగా నిబద్ధతతో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల శ్రమకు దక్కిన గౌరవం ఇది. ఈ నిర్ణయంతో కార్మికులు మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ, ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తారని ఆశిస్తున్నాను.

రుణపడి ఉంటాం

- బాజిరెడ్డి గోవర్థన్, చైర్మెన్, టీఎస్ఆర్టీసీ

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు తీసుకున్న నిర్ణయానికి రుణపడి ఉంటాం. ఇది కార్మికుల ఎన్నో ఏండ్ల కల. ఓవైపు కేంద్రం ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్మేస్తుంటే, సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసీ కార్మికుల కష్టాలన్నింటినీ ఏకకాలంలో దూరం చేసిన ఘనత ఆయనదే.

కదం తొక్కిన సఫాయన్న

భారీ ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి

- పలుచోట్ల ఉద్రిక్తత
- అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరిక
- కలెక్టర్లకు వినతిపత్రాలు

నవతెలంగాణ- విలేకరులు



తమ బతుకులను బాగు చేయాలని.. సమస్యలను పరిష్కరించాలని 26 రోజుల నుంచి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు.. ప్రభుత్వ తీరును నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్లకు కదం తొక్కారు. మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన కార్మికులు భారీ ర్యాలీగా వెళ్లి కార్యాలయాల ఎదుట బైటాయించారు. వెంటనే సమస్యను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని, అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో పలుచోట్ల పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. అనంతరం కలెక్టర్లకు తమ గోడు వివరించి వినతిపత్రాలు అందజేశారు. జీపీ కార్మికులకు వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతోపాటు ఇతర రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ తీశారు. గేటు ఎదుట బైటాయించి సుమారు మూడు గంటలపాటు ధర్నా చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శికూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంథా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భం గా గ్రామ పంచాయతీ కార్మికుల, ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మెన్ ఏజే రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. ఎర్రజెండాలు అన్నీ కలిసి కార్మిక సమ్మెని ప్రజా ఉద్యమంగా మారుస్తాయని చెప్పారు. సమస్య పరిష్కారానికి సమ్మె చిట్ట చివరి ఆయుధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర జేఏసీని చర్చలకు పిలిచి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ.. పారిశుధ్య కార్మికుల కాళ్ళు కడిగి, తుడిచినా, సఫాయి అన్నా నీకు సలాం అని కేసీఆర్ అన్నా కార్మికుల కడుపు నిండదని అన్నారు. వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తేనే కడుపు నిండుతుందన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు వేలాదిగా తరలివచ్చి సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. పోలీసులకు, కార్మికులకు.. కార్మిక సంఘాల నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. సీఐ భానుప్రకాష్ చొరవ తీసుకొని జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని పిలిపించారు. కార్మికులతో మాట్లాడించారు. కార్మికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని కార్మికులు ముట్టడించారు. కార్యాలయంలోకి సిబ్బంది వెళ్ల కుండా అడ్డుకున్నారు. షాద్‌నగర్‌లో జీపీ కార్మికులు వంటావర్పు చేసి నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండల కేంద్రంలో తలకిందులుగా నిలబడి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. హయత్ నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వ హించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్‌కేసర్ లో కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.

నల్లగొండ జిల్లా చండూర్‌లో ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాంపల్లిలో జీపీ కార్మికులు పచ్చగడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున బైటాయించారు. అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో బారికేడ్లను కార్మికులు బద్దలు కొట్టుకొని కలెక్టరేట్‌లోకి చొచ్చుకుపోయారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సీఐటీయూ నాయకులు కోడం రమణ స్వల్పంగా గాయపడ్డారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి బైటాయించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన కార్మికులు బైటాయించి ఆందోళన చేపట్టారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట భజన కీర్తనలతోపాటు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. దహెగాం మండలంలోనూ వంటావార్పు చేశారు. జనగామ జిల్లా నలుమూలల నుంచి వేలాది మందిఉదయాన్నే రైల్వే స్టేషన్ చేరుకున్నారు. అక్కడి నుంచి డప్పు చప్పుళ్ల, ఆటపాటలతో కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన తీశారు. గ్రామపంచాయతీ కార్మికులు సఫాయీ దుస్తులు ధరించగా, మహిళా కార్మికులు చీపుర్లు చేతపట్టి ముందుకు కదిలారు. ఆర్టీసీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ గోడును వివరించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికుల వద్దకు డీపీఓ సూపరింటెండెంట్ వచ్చి వినతిపత్రాన్ని తీసుకున్నారు. ములుగు జిల్లాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. వరంగల్ జిల్లాలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట బైటాయించారు. కలెక్టర్‌కు కార్మికులు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లేందుకు యత్నించగా.. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. చివరకు ఐదుగురు సీఐటీయూ నాయకులు వెళ్లి వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్సను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీవత్స బయటకు వచ్చి కార్మికులతో మాట్లాడారు. హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ స్నిక్తా పట్నాయక్‌కు మెమోరాండం సమర్పించారు. మహబూబాబాద్‌లో భారీ ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం..

(మొదటిపేజీ తరువాయి)

సాయం కింద రూ.500 కోట్లు తక్షణం విడుదల చేయాలనీ, వాటితో తాత్కాలిక, తక్షణ మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలు చేపట్టనున్నామని వెల్ల డించారు. ఇప్పటికే తరలించిన 27 వేల మందికి తిరిగి పునరావాసం కల్పించ నున్నట్టు వివరించారు. 40 మంది విద్యార్థులను కాపాడిన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయునితో పాటు ఇద్దరు విద్యుత్ ఉద్యోగులను పంద్రాగస్టున సత్కరించ నున్నట్టు తెలిపారు. ఖమ్మం పట్టణం చుట్టూ ఉన్న మున్నేరు వాగు వెంట సురక్షితమైన గోడను నిర్మిస్తామన్నారు. వర్షాలతో చెరువులు నిండుకుండల్లా ఉన్నా యని తెలిపారు. విత్తనాలు, ఎరువులతో రైతులకు సహాయం చేయాలని వ్యవ సాయ శాఖను కోరినట్టు తెలిపారు. వరదలతో మరణించిన 40 మందికి ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్టు వెల్లడించారు. పొలాల్లో ఇసుక మేటలు, ఇతర నష్టాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్టు తెలిపారు.

విశ్వనగరమైన హైదరాబాద్‌లో మౌలిక వసతులు కూడా అదే స్థాయిలో ఉండేలా ప్రజా రవాణా వ్యవస్థను విస్తృతం చేయనున్నట్టు కేటీఆర్ తెలిపారు. నగరానికి పలు వైపులా రూ.60 వేల కోట్లతో మెట్రోను మూడు నుంచి నాలుగేండ్ల కాలంలో విస్తరించనున్నట్టు చెప్పారు. పాతనగరం మెట్రోను కూడా పూర్తి చేస్తామన్నారు. అనాథ పిల్లల ఆలనా-పాలనా బాధ్యత ప్రభుత్వానిదేననీ, దానికి తగినట్టు అనాథల పాలసీని వచ్చే క్యాబినెట్‌లో ఆమోదించేలా నివేదిక రూపొందించాలని మహిళా, శిశు సంక్షేమశాఖను ఆదేశించినట్టు తెలిపారు.

గవర్నర్ కోటాలో ఇద్దరికి ఎమ్మెల్సీ

ఎస్టీల్లో ఎరుకుల సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణతో పాటు వెనుకబడిన తరగతులకు చెందిన దాసోజు శ్రవణ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అవకాశమిస్తూ కేబినెట్ ఆమోదించింది. దాదాపు 50 అంశాలపై మంత్రివర్గంలో చర్చించినట్టు కేటీఆర్ తెలిపారు. నగరంలో నాలుగు టిమ్స్ ఆస్పత్రులను సగం నిమ్స్, సగం ఉస్మానియా తరహాలో నడపాలని నిర్ణయించినట్టు చెప్పారు. వీటితో పాటు రెండు వేల పడకలతో నిమ్స్ విస్తరణకు నిధుల సేకరణకు ఒకే చెప్పామని తెలిపారు. వరంగల్‌లో మామునూరులో విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూమి ఇచ్చేందుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. పుణె, గోవా పట్టణాల్లో రక్షణశాఖ విమానాశ్రయాలను పౌరుల సేవలకు కూడా ఉపయోగించుకుంటున్నట్టుగానే హకీంపేట విమానాశ్రయాన్ని ఉపయోగించుకునేలా అనుమతించాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రివర్గంలో తీర్మానించినట్టు తెలిపారు.

కేంద్రం సహకరించకుంటే ....సొంతంగానే

హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో వరదల సమయాల్లో కేంద్రం ఒక్క పైసా సాయం చేసిన పాపాన పోలేదనీ, ఈసారైనా రాజకీయం చేయకుండా సహకరించాలని కోరారు. మెట్రోకు కేంద్రం సహకరించకుంటే రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా నిర్మిస్తుందని స్పష్టం చేశారు. నిధులకు సంబంధించి కేంద్రానికి చెప్పినా..గోడకు చెప్పినా ఒక్కటే అనే పరిస్థితి ఉందనీ, అయినా సరే..హస్తినకు పోయి రావలే అన్నట్టు తమ వంతు ప్రయత్నం తాము చేస్తామని తెలిపారు. గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని కేంద్రం రాజకీయం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే శాసనసభ ఆమోదించిన పురపాలక, గ్రామపంచాయతీ, విద్యాశాఖలకు చెందిన మూడు బిల్లులను అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి తీర్మానించి పంపిస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం శాసనసభ రెండో సారి తీర్మానించిన బిల్లులను గవర్నర్ ఎవ్వరున్నా... ఏ రాజకీయ అభిప్రాయంతో ఉన్నా సరే ఆమోదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మంత్రులు పువ్వాడ అజయ్, మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

రూ.60 వేల కోట్లతో నాలుగేండ్లలో మెట్రో పూర్తి

- రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శరవేగంగా పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభాను, ఆ జనాభా అవస రాలకనుగుణంగా మెట్రో రైలు ప్రాజెక్టును మరింతగా విస్తరించాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించింది. మొత్తం రూ.60 వేల కోట్లతో వచ్చే నాలుగేండ్లలో దాన్ని పూర్తి చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. రాయదుర్గం-శంషాబాద్ విమానా శ్రయం మార్గంతో పాటుగా జేబీఎస్ నుంచి తూంకుంట వరకు డబుల్ డెక్కర్ మెట్రోను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనితో పాటు సికింద్రా బాద్ ప్యాట్నీ సెంటర్ నుంచి కండ్లకోయ వరకు కూడా డబుల్ డెక్కర్ మెట్రోను ఏర్పాటు చేయనున్నారు. ఇస్నాపూర్-మియాపూర్, మియాపూర్-లక్డీకాపూల్ (మరో మార్గంలో), ఎల్.బీ.నగర్ - పెద్ద అంబర్‌పేట్, తార్నాక - బీబీనగర్, కండ్లకోయ-షాద్‌నగర్, శంషాబాద్ ఎయిర్ పోర్టు - కందుకూరు, ఉప్పల్ - ఈసీఐఎల్ వరకు మెట్రోను విస్తరించనున్నారు. ఓఆర్ఆర్ చుట్టూ కూడా మెట్రోను ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి కేటీఆర్ మీడియాకు వెల్లడించారు.

నవచిత్రం



ఘనంగా బ్రో విజయోత్సవం

పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ మొదటిసారి కలిసి నటించిన చిత్రం 'బ్రో'. జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహించారు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించిన ఈ సినిమాలో కేతిక శర్మ ప్రియా ప్రకాష్ వారియర్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలై విశేష ఆదరణ పొందుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ.'ఈ సినిమాలో మా మావయ్య పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించే అవకాశం ఇచ్చిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి థ్యాంక్స్. సముద్రఖని గురించి ఎంత చెప్పినా తక్కువే. తమన్ నేపథ్య సంగీతంతో కట్టిపడేసాడు. కళ్యాణ్ మావయ్య గురించి, త్రివిక్రమ్ గురించి మాట్లాడే అంత అర్హత నాకు లేదు. ఈ చిత్రాన్ని బ్లాక్ బస్టర్ చేసిన ప్రేక్షకులు అందరికీ ధన్యవాదాలు' అని చెప్పారు.

"పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలయికలో మా 25 వ సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఇంత మంచి సినిమాని త్రివిక్రమ్ తన సంభాషణలతో ప్రేక్షకుల హృదయాల్లోకి తీసుకెళ్లారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే చిత్రమిది. డిస్ట్రిబ్యూటర్స్ అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. దర్శకుడు సముద్రఖని అద్భుతంగా ఈ సినిమాని తెరకెక్కించారు' అని నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ అన్నారు.

సహ నిర్మాత వివేక్ కూచిబొట్ల మాట్లాడుతూ, "ముందు నుంచి అనుకున్నట్లుగానే ఈ సినిమాలో ఇచ్చిన సందేశం కుటుంబ ప్రేక్షకులకు బాగా చేరువైంది. ఈ సినిమాకి పెద్ద రన్ ఉంటుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు. 'అందరూ ఈ సినిమా గురించి ఇంత గొప్పగా మాట్లాడటం, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడం సంతోషంగా ఉంది' అని దర్శకుడు సముద్రఖని చెప్పారు. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ, 'వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో, ఓజీ ఇలా వరుసగా పవన్ కళ్యాణ్ సినిమాలకు పని చేయటం ఆనందంగా ఉంది. నా సంగీతంలో ఇంత పరిణితి కనబడటానికి కారణం త్రివిక్రమ్.ఈ సినిమాని అందరూ బాగా ఆదరిస్తున్నారు' అని అన్నారు.

నా కల కూడా నిజమైంది


మహతి స్వరసాగర్

చిరంజీవి తాజాగా నటిస్తున్న మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానిన రామ బ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. మణిశర్మ వారసుడు మహతీ స్వరసాగర్ ఈ చిత్రానికి బాణీలు సమకూర్చారు.

ఆగస్టు 11న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'చిరంజీవి సినిమా అంటేనే ఎవరెస్ట్‌ను భుజాలపై మోసినట్లు ఉంటుంది. ప్రతీదీ కేర్ తీసుకోవాలి. చిరంజీవితో సినిమా అనగానే ఫస్ట్ షాక్ అయ్యాను. షాక్‌తోపాటు నా కల కూడా నిజమైంది. సంగీతం విషయంలో నాన్న నుంచి సూచనలు సహజంగా నేను ఏ సినిమాకు తీసుకోలేదు. కానీ ఈ సినిమాకు తప్పలేదు.

ఇంతకుముందు కళ్యాణ్‌మాలిక్, కిరణ్ దగ్గర కీబోర్డ్ ప్లేయర్‌గా పనిచేశాను. నాన్న దగ్గరకూడా పనిచేశాను. వారి ప్రభావం బాగా నాపై ఉంది. నాకంటూ ఒక స్టయిల్ నిరూపించుకోవాలని చేసిన ప్రయత్నం ఈ సినిమా. ఇక చిరంజీవి పాటలంటే కొని లిమిటేషన్స్ ఉంటాయి. డాన్స్ మూవ్‌మెంట్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకున్నాను. 'వేదాళం' సినిమా చూశా. అందులో అనిల్ ఇచ్చిన సంగీతం సూపర్‌గా ఉంది. దాన్నుంచి నేను చిరంజీవికి ఏమి చేయగలను అనే దానిపై ఎక్కువగా ఫోకస్ పెట్టాను. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ బాగా ఇచ్చాను. అలాగే చిరంజీవి ఇంట్రడక్షన్ కోసం రాప్ థీమ్ తీసుకున్నాను. అది ఇంకా రిలీజ్ కాలేదు. మోడ్రన్ సౌండ్‌తో తీసుకునే ప్రయత్నం చేశాను. ఈ సినిమా ట్రావెల్‌లో చిరంజీవి చాలా ఐడియాలు ఇచ్చారు. ఇందులో జామ్ జామ్ జజ్జనక.. మిల్కీబ్యూటీ పాటలు ఆయనకు బాగా నచ్చాయి. మంచి మ్యూజిక్ ఇచ్చావ్ అంటూ ఆయన ప్రశంసించడం చాలా ఆనందంగా ఉంది.

చిరంజీవి సినిమా చేయటమే పెద్ద ఎచీవ్‌మెంట్. అలాంటిది ఆయన అప్రిషియేట్ చేయటం నాపై మరింత బాధ్యత పెంచింది. ఈ సినిమాతో నాకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం నారా రోహిత్ 'ప్రతినిధి 2', గోపీచంద్‌తో ఓ సినిమా, అలాగే నా స్నేహితుడు దర్శకుడిగా మరో సినిమా చేస్తున్నాను' అని తెలిపారు.

యూనిక్ యాక్షన్ థ్రిల్లర్


విక్రాంత్

విక్రాంత్, మెహరీన్ పిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరో హీరోయిన్స్‌గా భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రం 'స్పార్క్ లైఫ్'. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమా టీజర్‌ను ఈనెల 2న సాయంత్రం 6 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు తెలిపారు. సోమవారం రోజు టీజర్‌కు రిలీజ్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే విక్రాంత్ ఇన్‌టెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. తన చేతిలో మాస్క్ ఉంది. డార్క్ టోన్‌తో ఉన్న ఈ పోస్టర్ ప్రతీ ఒక్కరి దృష్టిని ఆకర్షిస్తోంది.

'స్పార్క్' మూవీ చిత్రీరణ అంతా పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడు టీజర్ ఎలా ఉంటుందా? అనే ఆసక్తి అందరిలోనూ క్రియేట్ అయ్యింది. 'ఎఫ్3'లో మెప్పించిన బ్యూటీఫుల్ మెహరీన్ ఫిర్జాదా ఇందులో కథానాయిక. అలాగే రుక్సర్ థిల్లాన్ కూడా హీరోయిన్‌గా మెప్పించనుంది. విక్రాంత్ ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో హీరోగా పరిచయం అవుతున్నారు.

డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్ దర్శక నిర్మాణంలో అన్ కాంప్రమైజ్డ్‌గా రూపొందుతున్న ఈ యూనిక్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాకు 'హృదయం' ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మలయాళ విలక్షణ నటుడు గురు సోమసుందరం కీలక పాత్రలో అలరించబోతున్నారు. ఇంకా ఈ చిత్రంలో నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిషోర్, సత్య, శ్రీకాంత్, కిరణ్ అయ్యంగార్, అన్నపూర తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ అవుతుంది.

ఆటలు

హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో క్రికెట్ కుంటుపడేందుకు ప్రధాన జాడ్యం బహుళ క్లబ్‌లపై ఆధిపత్యం. సుప్రీంకోర్టు నియమిత ఏకసభ్య కమిటీ జస్టిస్ ఎల్. నాగేశ్వర రావు ఈ కీలక సమస్యకు పరిష్కారం చూపించారు. కొందరు వ్యక్తులే అధిక సంఖ్యలో క్లబ్‌లను ఆధీనంలో ఉంచుకుని ఎన్నికలను, అపెక్స్ కౌన్సిల్‌ను ప్రభావితం చేస్తున్నారని ఏకసభ్య కమిటీ నిర్ధారణకు వచ్చింది. బహుళ క్లబ్‌లపై యాజమాన్య హక్కులు వదులుకోవాలని ఆదేశిస్తూ.. రానున్న హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేసేందుకు, ఓటు వేసేందుకు వీలు లేకుండా 57 క్లబ్‌లను ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉంచుతూ ఆదేశించింది.

బహుళ యాజమాన్యం, విరుద్ధ ప్రయోజనాలపై కొరడా

- 57 క్లబ్‌లకు ఎన్నికల్లో ఓటు, పోటీ చేసే అవకాశం రద్దు
- హెచ్‌సీఏ ఏక సభ్య కమిటీ సంచలన నిర్ణయం



నవతెలంగాణ-హైదరాబాద్

సుమారు ఐదు నెలల సుదీర్ఘ కసరత్తు అనంతరం జస్టిస్ ఎల్. నాగేశ్వర రావు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) దశ, దిశను మార్చివేసే నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ క్రికెట్‌లో నెలకొన్న సంస్థాగత సమస్యలకు పరిష్కారం చూపుతూ.. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సుప్రీంకోర్టు ఏక సభ్య కమిటీకి అప్పగించిన సంగతి తెలిసిందే. రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు ఎవరు వినియోగించుకోవాలి, ఎవరు పోటీ చేయాలనే అంశంలో జస్టిస్ లావు నాగేశ్వర రావు స్పష్టత ఇచ్చారు. బహుళ యాజమాన్యం, విరుద్ధ ప్రయోజనాల రీత్యా 57 క్లబ్‌లను ఓ పర్యాయం లేదా మూడేండ్ల పాటు ఎన్నికల ప్రక్రియకు దూరం చేస్తూ ఏకసభ్య కమిటీ తుది ఆదేశాలు జారీ చేసింది.

రూల్స్‌కు విరుద్ధం

జస్టిస్ ఆర్ఎం లోధా కమిటీ నివేదిక ప్రకారం బీసీసీఐలో రాష్ట్ర క్రికెట్ సంఘాలకు గుర్తింపు అందించే ప్రక్రియలో ప్రత్యేకించి ఎటువంటి నిబంధనలు లేవు. హెచ్‌సీఏలోనూ అదే తీరు. పాలకమండలి పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇష్టారీతిన క్లబ్‌లకు అనుబంధ గుర్తింపు కల్పించారు. ఈ విషయంలో ఎటువంటి నిబంధనలు పాటించలేదు. ఈ క్రమంలో కొందరు వ్యక్తుల చేతుల్లోనే అధిక శాతం క్లబ్‌లు ఉన్నాయి. ప్రతిసారి ఎన్నికల్లో ప్రతిష్టంభనకు, అపెక్స్ కౌన్సిల్‌లో అంతర్గత ఆధిపత్య పోరాటానికి దారితీస్తుంది. బహుళ యాజమాన్యంపై సుమారు 80 క్లబ్‌లకు నోటీసులు జారీ చేయగా.. అందులో 57 క్లబ్‌లు బహుళ యాజమాన్యంలో మగ్గుతున్నాయని ఏకసభ్య కమిటీ తేల్చింది. పురుషోత్తం అగర్వాల్, విజయానంద్, అర్షద్ అయూబ్, శేషు నారాయణ, జాన్ మనోజ్ సహా పలువురు వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యుల ద్వారా ఒకటి కంటే ఎక్కువ క్లబ్‌లపై అజమాయిషీ కలిగి ఉన్నారని ఏకసభ్య కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఏ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, కుటుంబ సభ్యులు ఇతర క్లబ్‌లో ఎటువంటి భాగస్వామ్యం కలిగి ఉండకూడదని.. బహుళ క్లబ్‌ల యాజమాన్యాన్ని హెచ్‌సీఏ నిషేధించిందని నివేదికలో తెలిపారు. బహుళ క్లబ్‌ల యాజమాన్యంపై అంతర్జాతీయ క్రీడా సమాఖ్యలు రూపొందించిన పలు నిబంధనలను ఈ సందర్భంగా జస్టిస్ నాగేశ్వరరావు నివేదికలో ఉటంకించారు.

అవినీతికి ఆస్కారం

ఒకే వ్యక్తి లేదా కుటుంబం బహుళ క్లబ్‌లను నడిపిస్తున్నప్పుడు అవినీతికి ఆస్కారం ఏర్పడుతుంది. ఒకే వ్యక్తి ఆధీనంలోని రెండు క్లబ్‌ల నడుమ మ్యాచ్‌లో నమోదయ్యే గణాంకాలు, తుది ఫలితం 'ఫెయిర్ ప్లే'కు అనుగుణంగా ఉండకపోవచ్చు. వ్యక్తిగత ప్రదర్శన, అంతిమ ఫలితం ఆ వ్యక్తుల ఇష్టాయిష్టాలకు లోబడే అవకాశం ఉందని నివేదికలో ఏకసభ్య కమిటీ పేర్కొంది. 57 క్లబ్‌లను రానున్న ఎన్నికల ప్రక్రియకు దూరం చేసినా.. ఆ క్లబ్‌లకు ఆడుతున్న క్రికెటర్లకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. హెచ్‌సీఏ లీగ్‌ల్లో ఆ క్లబ్‌లు యధావిధిగా జట్లను పంపించవచ్చని జస్టిస్ నాగేశ్వర రావు స్పష్టం చేశారు.

సిరీస్ దక్కేనా?

భారత్, విండీస్ మూడో వన్డే నేడు

టారౌబ : భారత్, విండీస్ సిరీస్ సమరానికి సై అంటున్నాయి. తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో విండీస్ పైచేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో వన్డేలో నెగ్గిన సిరీస్ దక్కించుకోవాలని ఇరు జట్లు ఎదురు చూస్తున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు నేడు బరిలోకి దిగనుండటంతో భారత్ హాట్ ఫేవరేట్‌గా కనిపిస్తుంది. రెండో వన్డేలో విజయంతో కరీబియన్ కుర్రాళ్లలో ఆత్మవిశ్వాసం పెరిగింది. 2019 తర్వాత భారత్‌పై ఓ వన్డే విజయం సాధించిన విండీస్.. సిరీస్ విజయంతో సరికొత్త చరిత్ర లిఖించేందుకు సిద్దమవుతోంది. భారత్, విండీస్ మూడో వన్డే రాత్రి 7 నుంచి డిడిస్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం.

బుమ్రాకు సారథ్యం

ఐర్లాండ్ టూర్‌కు టీ20 జట్టు ఎంపిక

ముంబయి : స్టార్ పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా ఐర్లాండ్‌తో టీ20ల్లో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. గాయం నుంచి కోలుకుని ఎన్‌సీఏలో పూర్తి స్థాయి బౌలింగ్ సాధన చేస్తున్న బుమ్రా.. ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సారథ్యం వహించనున్నాడు. సెలక్షన్ కమిటీ టీ20 జట్టును సోమవారం ప్రకటించింది. తెలుగు తేజం తిలక్ వర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

టీ20 జట్టు : బుమ్రా (కెప్టెన్), గైక్వాడ్, జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్, జితేశ్ శర్మ, శివం దూబె, వాషింగ్టన్, షాబాజ్ , బిష్ణోయ్, ప్రసిద్ కృష్ణ, అర్షదీప్ , ముకేశ్ కుమార్, అవేశ్ ఖాన్.

నవంబర్ 5న ఐఏయు 50కిమీ ప్రపంచ చాంపియన్‌షిప్స్

హైదరాబాద్ : ప్రతిష్టాత్మక ఐఏయు 50 కిమీ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. అంతర్జాతీయ అల్ట్రా రన్నర్స్ సంఘం నిర్వహిస్తోన్న ఈ పోటీలు నవంబర్ 5న ట్యాంక్‌బండ్‌పై జరుగనున్నాయి. భారత క్రీడా దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, పుల్లెల గోపీచంద్ ఈ పోటీలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఐఏయు అధ్యక్షుడు నదీం ఖాన్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎఫ్ఐ అధ్యక్షుడు సుమారివాల్ల పాల్గొన్నారు.

భద్రాచలానికి బీజేపీ మరణశాసనం

పోలవరం వల్లే ఈ దుస్థితి



- పోలవరం ముంపు అంచనాను నిర్దిష్టంగా వేయాలి
- 5 పంచాయతీలను తెలంగాణలో కలపాలి
- సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయాలి
- వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.25వేలు పరిహారమివ్వాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు

నవతెలంగాణ-భద్రాచలం

పోలవరం ప్రాజెక్టు పేరుతో ముంపు మండలాలను ఆంధ్రాలో కలిపి భద్రాచలం ప్రాంతానికి మరణ శాసనం రాసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని, ప్రధాని నరేంద్ర మోడీ విలీన మండలాలను ఆంధ్రాలో కలుపుతూ తీసుకువచ్చిన ఆర్డినెన్స్ పై మొదటి సంతకం చేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలను సోమవారం ఆయనతో పాటు ఈ పార్టీ బృందం సం దర్శించింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు వల్లే భద్రాచలానికి ఈ దుస్థితి ఏర్పడిందని, ఈ ప్రమాదాన్ని సీపీఐ(ఎం) 2007లోనే పాలకుల దృష్టికి తీసుకొచ్చి అనేక ఆందోళనా పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా పార్టీ కార్యకర్తలపై కాల్పులు జరిపి జైలుకు పంపి 17 ఏండ్లుగా కోర్టుల చుట్టూ తిప్పించిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించారు. నేడు సీడబ్ల్యూసీ సైతం పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి ప్రమాదం పొంచి ఉన్నదని ప్రకటించిందని తెలిపారు. ఇప్పటికైనా పోలవరం ముంపు అంచనాను నిర్దిష్టంగా వేయాలని కోరారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపడం ద్వారానే భద్రాచలానికి భవిష్యత్తు ఉందని, అందుకు కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చించేందుకు చొరవ చూపాలని, ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని అన్నారు. నిత్యం రాముని జపం చేసే బీజేపీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భద్రాచలం రాముని గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ముఖ్యమంత్రితో మాట్లాడి కరకట్ట పొడిగించేందుకు ఉన్న ఆటంకాలను తొలగించి సమస్య పరిష్కరించాలని కోరారు. భద్రాచలం పట్టణం వరద ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన స్లూయిజులు రిపేరు చేయించి మోటార్లు ఏర్పాటు చేయాలని, తగిన సిబ్బందిని నియమించాలని తెలిపారు. వరద వచ్చినప్పుడే కాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని, తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.1000 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. వరద ముంపునకు గురై పునరావాస కేంద్రాలకు తరలించిన ప్రతి కుటుంబానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలని లేకుంటే సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని జాగ్రత్తలు తీసుకున్న జిల్లా కలెక్టర్, యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. భారీ వర్షాలు వరదల కారణంగా ధ్వంసమైన రోడ్లు, చెరువులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. జిల్లాలో పంటలు పూర్తిగా నీట మునిగి నష్టం ఏర్పడిందని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వరదలు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య బృందాలను గ్రామాలకు అందుబాటులో ఉంచాలని కోరారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, కె.బ్రహ్మాచారి, ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వాలుండాలి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎప్పుడూ లేనంతగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ముఖ్యంగా ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వాగులు, వంకలు తెగి గిరిజన గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహించడంతో పంట పొలాల్లోకి నీరు చేసి తీవ్ర నష్టం ఏర్పడింది. నష్టాన్ని అంచనా వేయడానికి, బాధితుల్లో భరోసా కల్పించడానికి సోమవారం సీపీఐ(ఎం), రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం బృందాలు ములుగు, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించాయి.



అంచనాతో సంబంధం లేకుండా కేంద్రం ఆదుకోవాలి

- జనగామ, ములుగు జిల్లాల్లో వరద ప్రాంతాలను పర్యటించిన ఆలిండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్ల, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రజలు నివాస ప్రాంతాలను కోల్పోయారని, రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, ఏజెన్సీల ప్రాంతాల్లోని ఆదివాసీలకు నిలువ నీడ లేకుండా గ్రామాలకు గ్రామాలే వరద నీటిలో మునిగిపోయాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట అంచనాతో సంబంధం లేకుండా వరద బాధితులను, రైతులను ఆదుకునేందుకు నిధులను వెంటనే విడుదల చేయాలని నేతలు డిమాండ్

చేశారు. సోమవారం జిల్లాలో ఆలిండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్ల, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి. సాగర్, రాష్ట్ర నాయకులు జంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తదితరులతో కూడిన బృందం వరద ప్రాంతాల్లో పర్యటించింది. నష్టపోయిన పంట పొలాలను, పత్తి చేలను, ధ్వంసమైన రోడ్లు, కూలిన నివాస గృహాలను బృందం సభ్యులు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హన్నన్ మొల్ల, వెంకట్ మాట్లాడారు. తెలంగాణలోని 7, 8 జిల్లాల్లో వర్షాలు అధికంగా కురిసాయని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న, సోయా లాంటి పంటలే కాకుండా కూరగాయల పంటలకూ నష్టం వాటిల్లిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను, వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసేందుకు కొంత సమయం పడుతుందని, దానితో సంబంధం లేకుండా జాతీయ విపత్తు నిధుల నుంచి వెంటనే ఆదుకోవాలని కోరారు. పంట నష్టం కింద ఎకరాకు రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ.40 వేలు, చనిపోయిన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ వర్షాలకు ఆదివాసీ గూడేల్లో ప్రజలకు నిలువ నీడ లేకుండా పోయిందని, తిండి గింజలు సైతం వరద నీటిలో కోల్పోయారని తెలిపారు. అయినా ఇప్పటి వరకు వారికి అవసరమైన నిత్యావసరాలను అందించడంలో ప్రభుత్వాలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధులను గుప్పిట్లో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. గుజరాత్‌కి చేసిన సహాయం మిగతా రాష్ట్రాలకూ చేయాలని డిమాండ్ చేశారు. వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని, రైతులు, వరద బాధితుల గోసను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాస్తామని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు. పర్యటనలో స్థానిక ప్రజాసంఘాల నాయకులు సాంబరాజుల యాదగిరి, వరలక్ష్మి లలిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధర్మ బిక్షం తదితరులు ఉన్నారు.

నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

ములుగు జిల్లాలో జూలకంటి, డీజీ పర్యటన



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లాలో వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, డీజీ నరసింహారావు, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి తదితరులతో కూడిన బృందం గోవిందరావుపేట మండలంలోని పస్రా ప్రాజెక్టునగర్ గ్రామాల్లో పర్యటించింది. వరదల వల్ల దెబ్బతిన్న ఇండ్లు, పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల వరదల్లో కొట్టుకు పోయి మృతి చెంది నేడు దెయ్యాల వాగు సమీపంలో దొరికిన సద్దాం హుస్సేన్ మతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పర్యటనలో బాధితులతో మాట్లాడి నష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జూలకంటి, డీజీ మాట్లాడుతూ.. పస్రా, రంగాపూర్ ప్రాజెక్ట్ నగర్, మేడారం, రెడ్డిగూడెం, నార్లపురం, దొడ్ల మల్యాల, ఐలాపురం, కొండాపూర్ తదితర గ్రామాల్లో సుమారు 2000 నివాస గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాక్షికంగా దెబ్బతిన్న మరో 500 గృహాల మరమ్మత్తులకు సర్వే చేసి ఇంటికి సుమారు రూ.3 లక్షల వరకూ ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో సుమారు 12 వేలకు పైగా ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. విద్యుత్తు మోటార్లు, పంపు సెట్లు, స్టార్టర్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయినట్టు తెలిపారు. వెంటనే సర్వేలు నిర్వహించి ఎకరానికి లెవెలింగ్ కొరకు రూ.50 వేలు అందించాలన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. జిల్లాలో దెబ్బతిన్న జాతీయ, ఆర్ అండ్ బీ, పీఆర్ రహదారులపై నివేదికలు పంపి యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేపించాలన్నారు. ప్రాజెక్టు నగర్ గ్రామం మళ్లీ వరదలో మునగకుండా ఎత్తయిన ప్రదేశంలో నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పస్రా గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న డబుల్ బెడ్‌రూమ్ గృహ వాసులకు సరుకులు, కూరగాయలను పంపిణీ చేశారు. పర్యటనలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, నాయకులు బీరెడ్డి సాంబశివ, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విషమంగానే బుద్ధదేవ్ ఆరోగ్యం

వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స


(ఫైల్)

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ (ఎం) సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (79) ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ఆయనకు వెంటిలేటర్ పైనే చికిత్స కొనసాగిస్తున్నారు. బుద్ధదేవ్ రొమ్ము భాగానికి సోమవారం ఉదయం సిటీ స్కాన్ నిర్వహించామని ఆయనకు చికిత్స అందిస్తున్న వైద్యులు తెలిపారు. బుద్ధదేవ్ ఆరోగ్యం విషమంగా ఉన్నప్పటికీ నిలకడగానే ఉన్నదని, ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, చికిత్సకు ఆయన స్పందిస్తున్నారని సీనియర్ వైద్యుడొకరు చెప్పారు. ఊపిరితిత్తులలో ఇన్‌ఫెక్షన్ ఏ స్థాయిలో ఉన్నదో తెలుసుకునేందుకు బుద్ధదేవ్‌కు మరికొన్ని వైద్య పరీక్షలు కూడా చేశారు. ఆ పరీక్షల నివేదికలు అందిన తర్వాత ఏం చేయాలనే దానిపై వైద్యుల బృందం నిర్ణయం తీసుకుంటుంది. బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి సంతృప్తికరంగానే ఉన్నాయని వైద్యులు వివరించారు. అయినప్పటికీ ఆయనకు ప్రమాదం తొలగిపోలేదని చెప్పారు. కరోనా వైరస్ బారిన పడడంతో బుద్ధదేవ్ ఊపిరితిత్తులు బాగా దెబ్బతిన్నాయి. వాటి పరిస్థితిని కూడా అంచనా వేస్తున్నామని, ఏదేమైనా మరో 24 గంటల పాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉన్నదని వైద్యులు తెలిపారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో బుద్ధదేవ్‌ను శనివారం అలీపోర్‌లోని ఉడ్‌లాండ్స్ ఆస్పత్రిలో చేర్చారు. శ్వాసకోశం కింది భాగానికి వైరల్ ఇన్‌ఫెక్షన్ సోకిందని, 'టైప్ 2' శ్వాసకోశం వైఫల్యంతో బాధపడుతున్నారని వైద్యులు వివరించారు. వయసు మీదపడడంతో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కూడా ఆయనను బాధిస్తున్నాయని చెప్పారు.

బుద్ధదేవ్ భట్టాచార్య 2000వ సంవత్సరంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2011 వరకూ ఆయన ఆ పదవిలో కొనసాగారు. అనారోగ్య కారణాలతో గత కొంతకాలంగా ఆయన క్రియాశీలకంగా వ్యవహరించడం లేదు. తన పామ్ అవెన్యూ అపార్ట్‌మెంటుకే పరిమితమయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు చిట్టచివరిసారిగా ఆక్సిజన్ సాయంతో కొల్‌కతాలోని బ్రిగేడ్ పెరేడ్ మైదానంలో జరిగిన లెఫ్ట్ ఫ్రంట్ ర్యాలీకి హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో 2015లో సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ నుండి కూడా వైదొలిగారు. 2018లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం నుండి తప్పుకున్నారు.

దిల్‌సుఖ్‌నగర్ సాయి సంస్థాన్‌ను సందర్శించిన షిరిడి సీఈవో



నవతెలంగాణ -ఎల్‌బీనగర్
మహారాష్ట్ర శ్రీ షిరిడి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో), ఐఏఎస్ అధికారి పి.శివశంకర్ సోమవారం దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిరిడి సాయి సంస్థాన్‌ను సందర్శించారు. సంస్థాన్ ట్రస్ట్ చైర్మెన్ గుండా మల్లయ్య, వైస్ చైర్మెన్ శ్యామ్ కుమార్ శివశంకర్ కు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా శివశంకర్ బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ బాబాను దర్శించుకుంటే, షిర్డీ బాబాను దర్శించుకున్న అనుభూతి కలిగిందన్నారు.



తెలంగాణలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- జిల్లెలగూడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ - మీర్‌పేట్
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లెలగూడలోని వివిధ కాలనీలవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో అధ్యక్షుడు అర్కల కామేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వివిధ కాలనీల్లో గడిచిన నాలుగేండ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని అన్ని పనులు 90శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా పెండింగులో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని తొందరలోనే పరిష్కారం చేస్తామని చెప్పారు. కాలనీల్లో ప్రజలకు ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అన్ని కాలనీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ కేటీఆర్ సహకారంతో వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని తెలిపారు. అనంతరం వివిధ కాలనిలవాసులు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల కామేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 16వ డివిజన్ పరిధిలో శ్రీ సాయి కృపాకాలనీలో నివాసం ఉంటున్న రాజశేఖర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60వేల రూపాయల చెక్కును మంత్రి అందజేశారు. రాజశేఖర్ గుండెకు సంబంధించిన సమస్యతో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో మీర్ పేట్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్‌ను సంప్రదించగా ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. బాధితులు రాజశేఖర్‌కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రూ 60వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల బీరప్ప తదితరులు ఉన్నారు.



శవయాత్రతో పంచాయతీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-హాయత్ నగర్
గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 26వ రోజుకు చేరుకుంది. సోమవారం హాయత్‌నగర్ సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు తెలంగాణ ప్రభుత్వ శవయాత్ర నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరిం చాలని, పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం దిగి రాకపోవడ ానికి నిరసిస్తూ శవయాత్ర హయత్ నగర్ మండల కార్యాలయం నుంచి విజయ వాడ జాతియ హైవేపై ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహం దగ్గర దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామపం చాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ నాయకులు, కనకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్, కార్మికులు అంజయ్య ,లింగం, మల్లమ్మ అనిత ,జ్యోతి, లక్ష్మమ్మ, అశోక్, లలిత తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతల మయం

- మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-ఎల్‌బీనగర్
జాతీయ రహదారిలో గుంతలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాంరెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం నిరసన చేపట్టారు. హయత్‌నగర్ నుండి ఎల్బీనగర్ వరకు రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని అనేక జిల్లాల నుంచి, విజయవాడ నుండి హైదరాబాద్‌కు వచ్చే వారికి ఇది ప్రధాన రహదారి కావడం వలన, భారీ గుంతల్లో వాహనదారులు అనేకమంది పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ జలమయమై, గుంతలు కనబడక ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యారన్నారు. చాలామంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమందికి గాయాలైన సంఘటన లున్నాయనీ చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని హితవు పలికారు. తరచూ ఈ మార్గంలో వెళ్లే స్థానిక అధికారులకు ఈ గుంతలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హైదరాబాదును విశ్వ నగరంగా చేసామని గొప్పలు చెప్పుకునే కేటీఆర్ కి, ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజల బాధలు పట్టవా అని నిలదీశారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తమ గోడును పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారని రాం రెడ్డి తెలిపారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనియెడల దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, దెంది శశిధర్ రెడ్డి, కుట్ల నరసింహ యాదవ్, మంజుల రెడ్డి, వేణు యాదవ్, రాజశేఖర్, గణేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, గాంధీ నాయక్, జైపాల్ రెడ్డి, భాను, రత్న కుమారి, నారాయణ, హుస్సేన్, నరసింహా, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని అనుభవించి రాసిందే కవిత్వం

- తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో
కన్నీళ్లను తాగిన కవిత్వం రాసిన కవులు ఎక్కడ ఉన్నారంటే యాకూబ్ రాసిన జీవన జీవకవిత్వం చూస్తే అర్థమవుతుందని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. జీవనాధారాల్ని వెదుక్కుం టూ జీవన సత్యాలను కవిత్వంగా రాస్తే ఎలా ఉంటుందంటే అది యాకూబ్ ఆత్మ కథానాత్మక కవిత్వంలా ఉంటుం దన్నారు. సోమవారం సాహిత్య అకాడమి కార్యాలయంలో ప్రసిద్ధకవి యాకూబ్ రాసిన "మనుషుల్రా మనుషులు" కవిత్వ సంకలనాన్ని జూలూరు గౌరీశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధలు, కష్టాలు పడీపడి జీవితంలో వేసే ప్రతి అడుగును ఒక సవాలుగా చేసుకుని తనను తాను జయించుకుంటూ దీనులను, హీనులను, మూగజీవాలుగా పడివున్న మనుషులను పట్టించుకోండని యాకూబ్ తన కవిత్వంతో గొంతెత్తి అరుస్తున్నాడని చెప్పారు. జీవితాన్ని అనుభవిస్తూ పలవరిస్తూ రాసిన కవిత్వమే జీవ కవిత్వంగా చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మతాలన్నవి మనకొద్దని మానవ త్వమే మనుషులకు హద్దు కావాలని యాకూబ్ కవిత్వంగా తపించటాన్ని ప్రతి ఒక్కరూ గుండెలకు హత్తుకోవాలన్నారు. గీతా, ఖురాన్, బైబిల్ అన్నీ మనిషిని ప్రేమించమనే తత్వాన్నే చెప్పాయనే విశాలత్వంతో యాకూబ్ కవిత్వంగా వర్ణించారని అభివర్ణించారు. ఏది ఏమన్నా ఏది ఎట్లా విశ్లేషించినా, అంతా మనిషి మీద ప్రేమే కదా అని యాకూబ్ కవిత్వం చదువుతుంటే అర్థమవుతుందన్నారు. స్పష్టతలేని ప్రతి కోణము అది చీకటితో సమానమేనని మనిషికి స్పష్టత అవసరాన్ని నొక్కి చెప్పే కవిత్వం విస్తృ తంగా రావాలన్నారు. మనుషుల్ని మతాలుగా, కులాలుగా ఆధిపత్యాల కింద సమాజాన్ని కబళిస్తున్న దుశ్చర్యలను చూసి "మనషుల్లారా మనషులు" అంటూ కవి ఆగ్రహిస్తున్నారని తెలిపారు. మతం మనిషి దేహమైతే అది దేశానికే ముప్పు తెస్తుందని జూలూరు హెచ్చరించారు. ఈ పుస్తకావిష్కరణలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి దాశరథి అవార్డు గ్రహీత శ్రీరామోజు హరగోపాల్, సీనియర్ పాత్రికేయుడు గంధం బంగారు, ప్రఖ్యాత కవి యాకూబ్ లు పాల్గొన్నారు.

వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన మేయర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్
బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని 3వ డివిజన్ లో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహరెడ్డి స్థానిక కార్పొరేటర్ రామిడి మాధురి వీర కర్ణ రెడ్డితో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజల ఇబ్బందులను వెంటనే పరిష్కరించడానికి తమ వంతు కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రామిడి శూరకర్ణ రెడ్డి, సీ.వై.అర్.కాలనీ అధ్యక్షులు డీ.కష్ణారెడ్డి,నాయకులు నరేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సొంత నిధులతో రోడ్డును చదును చేయించిన కార్పొరేటర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పలు కాలనీలలో ఉన్న అంతర్గత రోడ్లతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారగా 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనీలో 40ఫీట్, 30ఫిట్ రోడ్లన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తన స్వంత నిధులతో చదును చేయించడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అభివద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రజకులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ -నాగోల్.
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ బందు పథకం కింద అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్బీనగర్ నియోజకవర్గంలోని రజకులకు సాయం అందించాలని కోరుతూ తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెదవుర బ్రహ్మయ్యతో పాటు రజక సంఘం నాయకులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో రజకులు అధికంగా ఉన్నారని దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్జీదారునికి ఆర్థిక సాయం అందేలా చూడాలని, అదేవిధంగా అర్హులైన నిరుపేద రజకుల కుటుంబాలకు రెండు పడకల గదుల ఇండ్లను మంజూరు చేస్తూ, ,ఖాళీ స్థలం ఉన్నవారికి మూడు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు ఎమ్మెల్యేలు కోరారు. రజక సంఘం భవనానికి స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన జీవో ఆధారంగా తక్షణమే ప్రభుత్వ కార్యాలయంలో దోబి ఘాట్ పోస్టులను భర్తీ చేసేందుకు కషి చేయాలని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వద్నాల మడేల్ ,జి చంద్రశేఖర్ ,నిరంజన్, రాహుల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలి



కార్పొరేటర్ లచ్చిరెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం
బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎస్.రెడ్డి నగర్ ఫేస్ 1 కాలనీలో డ్రయినేజీ పైప్ లైన్ పొంగి ఇబ్బం దికరంగా ఉందని సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి సోమవారం సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెలతో అ ప్రాంతంలో పర్యవేక్షించి డ్రయినేజీ పైప్‌లైన్‌ను బాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, ఉపాధ్యక్షులు నవీన్, జీహెచ్ఎంసీ అజీమ్ ఉద్దీన్, ఎస్ఎఫ్ఏ బాలకష్ణ, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ జయసింహ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

బీయన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ శ్రీ గణేష్ దేవాలయం పక్కన మట్టి కుప్పలను తొలగించాలని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కి సోమవారం సమాచారం ఇచ్చారు. స్పందించిన కార్పొరేటర్ తక్షణమే సంబంధిత సిబ్బందితో మట్టి కుప్పలను తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని కాలనీ వాసులకు ఎలాంటి సమస్యలు వాటిల్లినా తన దష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు రామానాయుడు, వెంకట్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ సంబరాలు నిర్వహించాలి

నవతెలంగాణ-సంతోష్ నగర్
తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ సంబరాలు గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి అన్నారు, సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీలో బంజారా పండుగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ హాజరయ్యారు. సంబరాల్లో రాజకీయ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. రఘుపతి నాయక్, సోమ్లా నాయక్, కష్ణా నాయక్, మహేష్, దేవలాల్, బాలు, ఇను చిన్నలు పెద్దలు తారతమ్యం లేకుండా ఉత్సవాలు నిర్వహించారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి



- టీయుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్

నవతెలంగాణ-బడంగ్‌పేట్
తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులను వెంటనే ఇవ్వాలని టీయుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే పిలుపుమేరకు సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పోస్టుకార్డులతో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా అనంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లయినా నేటికీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో విఫలమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుందరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదన్నారు. అంతకుముందు బాలాపూర్ మండల పరిధిలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు పోస్ట్ కార్డులపై తమ డిమాండ్‌లను రాసి ప్రగతి భవన్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు కె. ఆంజనేయులు, సీహెచ్ శ్రీధర్, ప్రమోద్, జయంత, ఆంజనేయులు, రమేష్, ఎం. అమరేశ్వర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీ దేవికి 'ఉప్పల' దంపతులు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నాగోల్.
శ్రీలంకలోని అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శాకంబరీ దేవి అమ్మవారికి అంతర్జాతీయ వైశ్య సామాఖ్య రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీనివాస గుప్త నేతత్వంలో వడి బియ్యం పోశారు. అమ్మవారికి చీరలు, సారెలు సమర్పించి ఉప్పల శ్రీనివాస గుప్త వారి సతీమణి ఉప్పల స్వప్నతో పాటు పలువురు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల శ్రీనివాస గుప్త నేతృత్వంలో 150 మందితో కూడిన బందం శ్రీలంకకు బయలుదేరి అక్కడ శ్రీనివాస గుప్త దంపతులతో పాటు 61 మంది మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి అభివద్ధి పథంలో దూసుకెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మహిళా విభాగం రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ఐవీఎఫ్ ప్రధాన కార్యదర్శి పప్పా చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి కోడిపాక నారాయణ , జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల ప్రభాకర్లతో పాటు భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త తణుకు వీరన్న, ధర్మకర్త శ్రీధర్లతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో ఎన్ఐఆర్‌టీ బృందం సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో
రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రాన్ని నేషనల్ టీబీ రీసెర్చ్ కేంద్రం చెన్నైకి చెందిన ఇద్దరు సభ్యుల బృందం సోమవారం సందర్శించింది. ఈ బృందంలో డాక్టర్ శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ దినేశ్ రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో జరిగే వ్యాధి నిర్ధారణ పరీక్షలైన సిబినాట్, ట్రూనాట్, ఎల్‌పిఏ, కల్చర్, పరీక్షల్లో నాణ్యత, ల్యాబ్ సిబ్బంది పనితీరును క్షుణంగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్షయ నియంత్ర ణాధికారి డాక్టర్ రాజేశం పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో చేపట్టిన క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని, వ్యాధి నిర్ధారణ పరీక్షల పురోగతిని బృందం సభ్యులకు వివరించారు. ఈ పర్యవేక్షక బృందం సభ్యులు నాలుగు రోజుల పాటు పలు జిలాల్లో పర్యటించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల పురోగతిని సమీక్షించనున్నారు. అయితే క్షయ నిర్ధారణ పరీక్షలను చేసే ల్యాబ్ టెక్నీషియన్లకు ప్యానెల్ టెస్ట్ నిర్వహించి వారి పనితీరును గుర్తిస్తారు ఈ ప్యానెల్ టెస్ట్‌లో ఒక సెట్ లో ఉండే ఐదు స్లైడ్స్‌లో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయనీ, వాటిని చైన్నై నుంచి తమతో తెచ్చిన స్లైడ్స్‌ను ఇక్కడ పనిచేసే టెక్నికల్ సిబ్బంది ఒక్కొక్కరితో ఒక సెట్ స్లైడ్స్‌ను మెక్రోస్కోపిక్ పరీక్ష నిర్వహించి వీరిచ్చిన ఫలితాలను వారి ఫలితాలతో పోల్చి చూస్తారు. దీంతో ల్యాబ్ టెక్నీషిన్ల పనితీరు తెలుస్తుందని బృందం సభ్యులు తెలిపారు. వీరు ప్రత్యేకంగా సిపినాట్, ట్రూనాట్ కేంద్రాలను పర్యవేక్షిస్తరనీ, అలాగే వరంగల్, ఆదిలాబాద్‌లో నూతనంగా ప్రారంభించిన కల్చర్ డి.ఎస్.టి (ఐఆర్ఎల్) ల్యాబ్‌లను పర్యవేక్షించి పనితీరుపై సమీక్షించనున్నట్టు సమాచారం.

'వరద నీటి కాలువల నిర్మాణం ఎప్పుడు..?'

నవతెలంగాణ-ఎల్‌బీనగర్
ఇంటింటికి బీజేపీ కార్యక్రమం లింగోజిగూడ డివిజన్‌లో సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో దానపురం, ఎస్ బి హెచ్ బ్యాంకు కాలనీ వెంచర్ 3 , మైత్రి నగర్, సౌభాగ్య నగర్, గౌతమ్ నగర్, కృష్ణ నగర్ కాలనీలలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరితమైన పాలన అందిస్తూ, ప్రజలను మోసం చేయడమే అజెండాగా పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచిన నాలా పనులకు అతీగతీ లేదన్నారు. అవి ఎప్పుడు పూర్తి అవుతాయో చెప్పలేని పరిస్థితి ఉందన్నారు.. శాంక్షన్ అయ్యి నిధులు మంజూరైనప్పటికీ వాటి పనులు కూడా మొదలుపెట్టలేదన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో చేయలేని నాలా పనులు ఎన్నికలు సమీపిస్తున్న ఈ మూడు నెలల్లో ఎలా పూర్తి చేస్తారన్నారు.



'ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన ఉండాలి'



నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలని బోడుప్పల్ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవాణి అన్నారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నికలను బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ద్వారా నిర్వహించారు. అనంతరం హెడ్ బాయ్,హెడ్ గర్ల్, జూనియర్ హెడ్ బాయ్, జూనియర్ హెడ్‌గర్ల్, హౌస్ హెడ్ బాయ్, హౌస్ హెడ్ గర్ల్ పోస్టులకు ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల దశ నుండే విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహన కలిగేలా ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం గెలిచిన వారికి నియామక పత్రాలు అందించారు.

వీధి కుక్కలపై అవగాహన అవసరం : బ్లూ క్రాస్ ప్రతినిధి కుమారి



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజలపై నిత్యం దాడులకు పాల్పడుతున్న వీధి కుక్కలపై ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు, అవగాహన కలిగి ఉండాలని బ్లూ క్రాస్ ప్రతినిధి కుమారి అన్నారు. సోమవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ, వాక్సినేషన్ కార్యక్రమాన్ని జంతు సంక్షేమ సంస్థ బ్లూ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు ఏబీసీ(ఎనిమల్ బర్త్ కంట్రోల్) నిర్వహించేందుకు బ్లూ క్రాస్ సంస్థకు తరలించారు. అనంతరం కరపత్రాల ద్వారా వీధి కుక్కలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ జాన్‌పాల్ రెడ్డి, సిబ్బంది, బ్లూ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన విద్యావిధానం -2020 రద్దు చేయాలి



- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్

నవతెలంగాణ-కాప్రా-సిటీబ్యూరో

నూతన విద్యావిధానం -2020 రద్దు చేయాలని ఆగస్టు 1న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ తెలిపారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కాప్రా మండల ముఖ్య కార్యకర్తలు సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నం గా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలన్నారు. రాజ్యాం గ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తీసుకువస్తుందని తెలిపారు. ప్రభుత్వ విద్యను నష్టం చేసి ప్రయివేట్, కార్పోరేట్ వ్యవస్థలకు లాభం చేసే చర్యలను కేంద్రం మానుకోవాలన్నారు. ప్రాథమిక విద్యారంగంలో డ్రాప్‌అవుట్స్ పెంచేలా మళ్లీ వర్ణ, కుల వ్యవస్థ తీసుకొచ్చేలా కేంద్రం ప్రయత్నిస్తుంద న్నారు. యూజీసీ రద్దు చేసి ప్రయివేట్, ప్రభుత్వ వ్యక్తులు భాగస్వామ్యంతో గవర్నింగ్ బాడీని తెవడం అంటేనే విద్యను పూర్తిగా ప్రయివేటీకరణ చేయడమే అన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండా విద్యరంగంలో అమలు చేసేందుకు నూతన విద్యావిధానంలో సిలబస్ మార్పులు తెచ్చి, జాతీ యోద్యమకారుల చరిత్రలు మార్చే కుట్ర జరుగుతుం దన్నారు. విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వడం లేదని పేర్కొ న్నారు. మోదీ వచ్చిన దగ్గర నుంచి ఇప్పటి వరకు బకాయి లు విడుదల చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు విజయ్, అరుణ్, మండల నాయకుడు బాలాజీ పాల్గొన్నారు.

గడువులోపు పూర్తి చేయాలి



- వివిధ ప్రాంతాలల్లో ఎస్టీపీ పనులను పరిశీలించిన ఎండీ. దానకిశోర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిర్ణీత గడువులోగా మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని ఎండీ. దానకిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఫతేనగర్, ఖాజాకుంట, మియాపూర్, పటేల్ చెరువు ఎస్టీపీలను ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబుతో కలిసి ఎండీ ఎస్టీపీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ఇన్ లెట్, అవుట్ లెట్, యంత్రాల బిగింపు, ఎలక్ట్రికల్ తదితర అన్ని పనులు సమాంతరంగా జరపాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండేట్టు చూడాలన్నారు. పనులు జరిగే ప్రదేశంలో కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రివేళల్లో పనులు చేయడానికి వీలుగా లైటింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అలాగే నివాసాల సమీపంలో నిర్మిస్తున్న ఎస్టీపీల నుంచి దుర్వాసన రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు, దీనికోసం విదేశీ సాంకేతికతను వినియోగిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా. ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

878 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుభ్రం చేసేందుకు..

జీహెచ్ఎంసీ ప్రాంతంలో రోజూ 1650 మిలియన్ గ్యాలన్ల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుద్ధి చేస్తున్నారు. ఇక మిగిలిన 878 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుభ్రం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 31 నూతన మురుగు నీటి శుద్ధి కేంద్రాలను (ఎస్టీపీ)ల నిర్మాణాలు చేపట్టింది. వీటిని నిర్మించే బాధ్యతను జలమండలిపై పెట్టింది. రూ.3,866.41 కోట్ల వ్యయంతో 3 ప్యాకేజీల్లో 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. పూర్తి స్థాయిలో 31 ఎస్టీపీలు అందుబాటులోకి వస్తే నగరంలో మురుగు సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వీటి ద్వారా రోజూ 1282 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేయవచ్చు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది.

జీపీ కార్మికుల సమ్మెపై నాన్చుడు ధోరణి తగదు



- సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నేతలు ఎన్. సబిత, జయచంద్ర

నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెపై నాన్చుడు ధోరణి తగదని, 26రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్. సబిత, జయచంద్ర లు విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం ఘట్కేసర్‌లో కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సిగ్గు చేటన్నారు. కరోనా క్లిష్ట పరిస్థితులలోనూ వారి ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని చెప్పారు. గ్రామీణ ప్రజల జీవన విధానంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పంచాయతీ సిబ్బందిపై కనికరం ఉండదా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేసి 9 ఏండ్లు గడిచినా ఎందుకు చేయలేదన్నారు. కార్మికులకు కనీస వేతన చట్టం రాజ్యాంగంలో ఉందని చెప్పిన సీఎం ఎందుకు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శించారు. వేతనాలు పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో60 ప్రకారంగా రూ.19వేలు ఇవ్వాలన్నారు. కానీ రూ.8500 వేలు ఇస్తే ఎలా జీవిస్తారని మండిపడ్డారు. సీఎం ఒక నెల రూ.8500తో గడిపితే కార్మికుల జీవితాలు తెలుస్తుందన్నారు. వేతనాలు పెంచకుండా పని భారం పెంచడానికి జీవో నెంబర్ 51 రూపొందించి ఒకే కార్మికుడు అనేక పనులు చేయాలనే మల్టీపర్పస్ విధా నాన్ని ప్రవేశ పెట్టడడం సరికాదన్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ కార్మికుల హక్కులను కాలరాసే చర్యలకు ఒడిగట్టిందన్నారు. కేంద్రం కార్పొరేట్లకు ఉపయోగ పడే 4 లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల పొట్ట లు కొడుతుందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిన ఘనత బీజేపీదేనని ఎద్దేవా చేశారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలో పరిధిలో ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని డైమండ హిల్స్ నుంచి మొదలై ఫేస్-2, లక్ష్మీనగర్, చైతన్యనగర్, ఇంద్రానగర్, మంగాపురం, భక్షిగూడ, కైలాస గిరి, రాజీవ్‌నగర్, నవోదయనగర్ కాలనీలలోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాదయా త్ర నిర్వహించారు. తాగునీటిలో ప్రెజర్ సమస్య, వీధి దీపాల ఏర్పాటు, డ్రయినేజీ, మ్యాన్ హెూల్స్ ఏర్పాటు, ఆసరా పెన్షన్స్, కొత్త రేషన్ కార్డుల మంజూరు లాంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో , కాసం మహిపాల్ రెడ్డి, రంగు ప్రసాద్, సాయికు మార్, కొయ్యడ జైపాల్, భూపతి అశోక్, సాయి కుమార్, బోదాసు రవి, సుబ్బారెడ్డి, శేఖర్ గౌడ్, నవీన్‌గౌడ్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా : భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మెన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపాల్టీలోని శివరెడ్డిగూడలోని దండ్లగండ్ల ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో షెడ్డు నిర్మాణానికి, లింగాలకుంటలోని శివాలయంలో సీసీ రోడ్డు, షెడ్డు నిర్మాణానికి ఎన్.ఎఫ్.సీనగర్ లోని మహంకాళి ఆలయంలో గుడి నిర్మాణానికి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా అభివృద్ధి పనులను చేపట్టేందుకు మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపాల్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి దేవాలయాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలల్లోని దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట రెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, కొమ్మగోని రమాదేవి, మహిపాల్‌గౌడ్, కొమ్మిడి అనురాధ, రాఘవ రెడ్డి, ఘట్కేసర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంతం అంజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, కొర్రెల సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, తదితరులున్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్ధంసింగ్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

భారత స్వాతంత్రోద్యమ విప్లవ యోధుడు సర్దార్ ఉద్ధంసింగ్ వర్ధంతిని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమలానగర్ ఆఫీసులో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.చంద్రశేఖర్ సర్దార్ ఉద్ధంసింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ రచయిత పీ.బీబి. చారి మాట్లాడుతూ..సర్దార్ ఉద్ధంసింగ్ స్వాతంత్రం కోసం ప్రాణాలు ఇచ్చిన మహెూన్నతుడిగా కొనియాడారు. జలియన్‌వాలాబాగ్ మరణకాండకు బాధ్యుడైన జనరల్ డయ్యర్‌ను ఇంగ్లాడ్‌లో తుపాకితో కాల్చి హతమార్చాడని తెలిపారు. భగత్‌సింగ్ వీరమరణం ఉద్ధంసింగ్‌కు ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. అతి చిన్న వయసులోనే ఉరితాడును ఊయలగా భావించి దేశ స్వాతంత్ర్యానికి తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించారని చెప్పారు. అనంతరం ఉద్ధంసింగ్ చిత్రపటానికి సభకు హాజరైన వారందరూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. సభలో సీఐటీయూ నాయకులు శ్రీనివాసులు, శ్రీనివాసరావు, కోమటి రవి, తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం'



- ముఖ్యమంత్రి హామీలన్నీ నీటి మూటలే
- పోస్ట్ కార్డు ద్వారా ప్రగతి భవన్‌కు సమస్యను తెలిపిన జర్నలిస్టులు

నవతెలంగాణ-కీసర

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సమస్యల పట్ల సీఎం కేసీఆర్ మనసు మారాలని కీసర ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జూపల్లి మోహన్, ప్రధాన కార్యదర్శి బండెలా యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి సీఎం అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలు, ఆరోగ్య భద్రతా కల్పిస్తామని చెప్పిన కేసీఆర్ సీఎం అయ్యి తొమ్మిదేండ్లు అవుతున్నా నేటికీ సమస్యలను పరిష్కరించలేదన్నారు.అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నామని చెప్తున్న సీఎం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఎందుకు న్యాయం చేయాడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారానైనా సీఎం మనసు మరాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి టి.వెంకటేష్, ముఖ్య సలహాదారు ఎం.యాదగిరి ఉపాధ్యక్షులు ఏ.శ్రీనివాస్ జి.పరుశురాం కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, ఎన్.నాగరాజు, పి.రామకృష్ణ ,కె.గణేష్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువజన సంఘాల పాత్ర కీలకం



- పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

సామాజిక సేవా కార్యక్రమాల్లో యువజన సంఘాల పాత్ర చాలా కీలకమైందని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం పీర్జాదిగూ డ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ కమలానగర్ కాలనీలో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ను క్యాంప్ కార్యాలయంలో మేయర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య ఫ్రెండ్స్ అధ్యక్షుడు శ్యామల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతావత్ రామ్ నాయక్, ఉపాధ్యక్షులు సుంకు నితిన్, కేతావత్ శ్రీనునాయక్, పబ్బతి వెంకటేష్, కోశాధికారి కేశెట్టి కిషోర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ధరావత్ వెంకటేష్, కేతావత్ వినోద్, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ పెద్దలు శ్యామల సాయిలు, శ్యామల నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల, యువ నాయకులు ప్రభు, పన్నాబాయ్, ప్రశాంత్, ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు రమేష్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'లోతట్టు ప్రాంతాల్లో సమస్యలను తీర్చండి'



నవతెలంగాణ-కాప్రా

లోతట్టు ప్రాంతాల్లోని సమస్యలను తీర్చాలని ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్ రెడ్డి అన్నారు. నగరంలో కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలలో వరద, బురద సమస్యలు ఏర్పడ్డాయని, నాలాలు పొంగడంతో రహదారులన్నీ కొట్టుకుపోయాని, వాటిని బాగుచేసేందుకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు కోరారు. సమస్యలపై కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష, మందుముల రజిత్ల, ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, విజయారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్, బీ బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మందముల పరమేశ్వర్ రెడ్డిలు సీఎస్ శాంతి కుమారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. లోతట్టు ప్రాంతాలలోనే కాకుండా మిగతా ప్రాంతాలలోనూ వర్షంతో సమస్యలు తలెత్తాయన్నారు. ప్రధాన రహదారులు సైతం డ్యామేజ్ అయ్యాయన్నారు. దీంతో నగరంలో ప్రజారవాణాకు ఇబ్బందిగా మారిందన్నారు. సీఎస్ శాంతి కుమారికి తెలిపారు.

పేదింటి ఆడబిడ్డలను ఆదుకునేందుకు చేయూత



- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర

పేదింటి ఆడబిడ్డలను అందుకునేందుకు ప్రభుత్వం చేయూత నిస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం కీసర మండలంలోని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని 210 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండ్లి చేసుకున్న మహిళలకు సీఎం కేసీఆర్ మేనమామలాగా ఆర్థిక భరోసా ఇస్తున్నారని తెలిపారు. అనంతరం అకాడమీ ఆఫ్ కన్స్‌ట్రాక్షన్ ఎన్ ఏసీ వారి ఆధ్వర్యంలో అర్హులైన 90 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్ , కీసర ఎంపీపీ మల్లారపు ఇంధీరా లక్ష్మీనారాయణగౌడ్, దమ్మాయిగూడ మున్సిపాల్టీ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, నాగారం చైర్మెన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మెన్లు అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మహిళా సాధికారత



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్‌తోనే మహిళా సాధికారత సాధ్యమని, ఉపాధి కల్పనలో తెలంగాణ దేశానికే రోల్‌మాడల్‌గా నిలుస్తుందని కార్మిక శాఖమంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌ట్రాక్షన్ (న్యాక్) ఆధ్వర్యం లో 180మంది మహిళలకు కట్టు మిషన్లు మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడు తూ.. ఇతర రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం తెలంగాణకే వలస వస్తున్నారని తెలిపారు. మహిళలు స్వయం కృషితో ముందుకు వెళ్లాల ని సూచించారు. మహిళల రక్షణకోసం షీటీమ్స్ ఏర్పాటు చేశారని తెలిపారు.

అమ్మా యిల చదువు కోసం గురుకులాలు నెలకొల్పిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు ఏకే. మురుగేష్, లలితాయాదవ్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, నిహారికగౌడ్, మెట్టు ఆశాకుమారి, లావణ్య సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి ,వేణు, శారదా మనోధర్‌రెడ్డి, పల్లపు రవి, వేణు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, న్యాక్ అధికారులు, నాయకులు సాధిక్, ప్రకాష్, నవీన్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోడను తొలగించాలని ఫిర్యాదు

నవతెలంగాణ-ఘట్కేసర్

నిబంధనలకు విరుద్ధంగా లేవుట్ చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను తొలగించాలని మర్రిపల్లి గూడ గ్రామస్తులు సోమవారం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. మర్రిపల్లిగూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 12, 13లలో చేసిన లే అవుట్‌లో నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ గోడ నిర్మాణం చేశారని తెలిపారు. ప్రజా వసరాలకు వదిలేసిన స్థలంలో పల్లెప్రకృతి వనం, నర్సరీలను ఏర్పాటు చేశామని, అక్కడికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, వార్డుసభ్యులు ఆనంద్, గ్రామస్తులు మేకల మైసయ్య, అయిలయ్య, శ్రీశైలం, మల్లయ్య, అంజయ్య అజీజ్, మాయ గోవర్ధన్, బాలకృష్ణ, శివకుమార్, కళ్యాన్, భిక్షపతి, సత్తయ్య పాల్గొన్నారు.



'మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధి మరువలేనిది'



నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడి చేస్తున్న అభివృద్ధి మరువలేనిదని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చింతకింది వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలం అంకుషాపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మాణం అసంపూర్తిగా మిగలడంతో చింతకింది వేణుగోపాల్ మంత్రి మల్లారెడ్డి కి తెలిపారు. దీంతో మంత్రి రూ.20 లక్షల మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొమ్మిడి జలజా సత్యానారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ బాలమణి వేణుగోపాల్ మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ బీఆర్ ఎస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిచ్చి గణేష్, బీఆర్ఎస్ మాజీ గ్రామ కార్యదర్శి మైపాల్, నాయకులు చింతకింది స్వామి, గంగి సంజీవ, నరసింహ, ప్రభాకర్, బాబు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ : కార్పొరేటర్ వెంకటేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

అనారోగ్యానికి గురైన పేదలకు ఆరోగ్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందుతున్న సహాయం ఎంతో అండగా ఉంటుందని బోడుప్పల్ నగర కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ 15 వ డివిజన్‌లో నివాసం ఉంటున్న డి.నరసింహ రెడ్డి కుమారుడు సాయికుమార్ రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.లక్ష మంజూరు కావడంతో లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పడతం లోకేష్, టెలిఫోన్ కాలనీవాసులు బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాములు, దామోదర్ పాల్గొన్నారు.

నీట మునిగిన కాలనీలు



నవతెలంగాణ-బోడుప్పల్

సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి బోడుప్పల్, పీర్జాదిగూడ నగరాల పరిధిలోని పలు కాలనీలు నీట మునిగాయి. కార్పొరేషన్ అధికారులు వెంటనే అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేశారు.



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాజీనగర్ పరిధిలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం కమిటీ సభ్యులు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని ఆయన ఆఫీస్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి సత్కరించారు. బాలాజీ నగర్‌లో మహంకళి బోనాల సందర్భంగా విచ్చేసి సహాయ సహకారాలు అందించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

-నవతెలంగాణ-జవహర్‌నగర్

గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుచిత్ర రోడ్డులో గల చిరు వ్యాపారం చేసుకునే 262 మంది వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులను సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తన నివాసం వద్ద కార్యాల యంలో పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఎటువం టి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వీటి పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన కృషి స్ట్రీట్ వెం డర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ మహేష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జెనరల్ సెక్రె టరీ కృపాలాని, జాయింట్ సెక్రటరీ రవి వర్మ, సూర్య నారాయణ పాల్గొన్నారు.

డయినేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

- పుప్పాల భాస్కర్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్‌లోని "నేచర్ స్పేస్ వెంచర్"లో తలెత్తినటువంటి డ్రయినేజీ సమస్యపై సోమవారం స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. దాదాపు 100కు పైగా ఉన్నటువంటి కుటుంబాలు డ్రయినేజీ అవట్‌లెట్ లేక ఇబ్బందులు పడుతున్నందున వారి సమస్యను తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి. మేనేజర్ రవి, విటల్, వెంకట్ రెడ్డి, మూర్తి, గోపాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఏఆర్ పరిశ్రమలో సీఐటీయూను గెలిపించండి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఎం.టి.ఏ.ఆర్. కార్మికులను అన్ని విధాలుగా మోసం, దగా, అన్యాయం చేస్తున్న బి.యం.యస్ - బి.ఆర్.టి.యు. యూనియన్ అభ్యర్థులకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, ఎం.టి.ఏ.ఆర్. సీఐటీయూ అధ్యక్ష అభ్యర్థి చుక్క రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆగస్టు 3న హైదరాబాద్ బాలానగర్ గాంధీనగర్‌లోని ఎం.టి.ఏ.ఆర్. పరిశ్రమల యూనియన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం గేట్ మీటింగ్‌ను చింతల్ డివిజన్ గాంధీ నగర్‌లోని వైఎంఎస్ ఫంక్షన్ హల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై చుక్క రాములు మాట్లాడుతూ వాయిదాల పద్ధతిలో పరిశ్రమలో అగ్రిమెంట్ జరగడం చాలా దుర్మార్గమని, గత యూనియన్ నేతలు చేసిన పాపం కార్మికుల పాలిట శాపంగా మారిందన్నారు. సీఐటీయూ ఎన్నో వందల కంపెనీలో వన్ టైం అగ్రిమెంట్లు తప్ప వాయిదాల పద్ధతిలో అగ్రిమెంట్లు ఎక్కడా చేయలేదని తెలిపారు. కార్మిక సంఘాల ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు పోటీ చేయడం వల్ల కార్మిక వర్గానికి ఎలాంటి ఉపయోగం లేదని వ్యాఖ్యానించారు. కార్మికుల వెన్నంటూ ఉండే సీఐటీయూ "చుక్క గుర్తు"పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వీ.డి.ఏ. పాయింట్లు 2.60 ఉండటం చాలా బాధాకరమని దీనివల్ల కార్మికులు చాలా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ రూ. 28 వేల నుంచి రూ. 40 వేల వరకు ఇప్పించిన చరిత్ర సీఐటీయూకు ఉందని తెలిపారు. అనంతరం 14 అంశాలతో కూడిన ఎన్నికల మ్యానుఫెస్టోను విడుదల చేశారు. 1.ఉద్యోగ భద్రత, 2.మెరుగైన వేతన ఒప్పందం,3.రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలకు పెంచడం ,4.సంవత్సరానికి రెండుసార్లు రిటైర్మెంట్ (జూన్ ,డిసెంబర్ నెలలలో)5. 15 రోజులు ఉన్న గ్రాడ్యుటీని పెంచ డం,6.బి. షిఫ్ట్ లో కూడా అలవెన్స్ ఇప్పించడం,7. ప్రతీ సంవత్సరం బోనస్ ఇంప్రూవ్మెంట్,8. క్యాంటీన్ ఇంప్రూవ్మెంట్,9. అగ్రిమెంట్ మొదలైనప్పుడు ఉన్న ప్రతీ కార్మికునికి అగ్రిమెంట్ ఆలస్యమైనచో ఏప్రిల్ నుంచి రావాల్సిన ఏరియర్స్ మొత్తం ఇప్పించడం,10. వెల్డర్ కార్మికులకు స్పెషల్ అలవెన్స్ లు,11. సెలవులు పెంచే ప్రయత్నం,12. రాత్రి షిఫ్టులో టీ ఇప్పించడం,13. గ్రాస్ సాలరీలో 50 శాతం బేసిక్ విత్‌అవుట్ వీ.డి.ఏ.14. ఉద్యోగ విరమణ గిఫ్ట్ పెంపు ఉదాహరణ రెండు నెలలు లేదా మూడు నెలల జీతం ఇప్పించడం.) వంటి అంశాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎం.టి.ఏ.ఆర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.నాగరాజు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శంకర్ రెడ్డి లతోపాటు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి. శ్రీకాంత్ ,మేడ్చల్ జిల్లా కార్యదర్శి జే. చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఏ. అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు పి .గణేష్, మహేంద్ర అండ్ మహేంద్ర, సాండ్విక్ , కిర్బీ తదితర పరిశ్రమల కార్యదర్శులు, ఎం.టి.ఏ.ఆర్. కార్మికులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాలలకు అనుమతి లేకుండా వెళ్లొద్దనడం సరికాదు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ప్రభుత్వ పాఠశాలాలు, గురుకులాలు, కేజీబీవీలు మోడల్ స్కూల్‌లోకి డీఈవో, విద్యార్థి సంఘాలు మీడియా అనుమతి లేకుండా లోనికి వెళ్లకూడదని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ అన్నారు. ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫామ్ ఇవ్వ లేదని, ఆశ్రమ పాఠశాలలకు, కేజీబీవిలకు పాఠ్యపుస్తకాలు అందాలేదని మధ్యాహ్న భోజనం నిధులు, టీచర్ పోస్టులు భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఉంటే దీని పరిష్కారం చేయకుండా, సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న వారిని అనుమతి లేకుండా లోపటికి రా కూడదనే నిబంధనను పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నాం అ న్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్లో సమ స్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగానే పేరుకపోయా యని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన ం, మరుగుదొడ్లు సరిగ్గా లేని పరిస్థితి ఈనాడు రాష్ట్ర ప్రభు త్వ పాఠశాలలో నెలకొ న్నది. పేద మధ్య తరగతి విద్యార్థులు ఈనాడు ప్రభుత్వ పాఠశాలలలో ఎన్నో సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుం డా గాలికి వదిలేసి కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం వ్యవస్థను నీరు గార్చే పరిస్థి తి ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నది గురుకుల పాఠశాలలు కళాశాలలు అదే భవనంలో నడుపుతున్నారని అన్నారు. అరకొర సౌకర్యాలతో విద్యార్థి, విద్యార్థినిలు అనేక బాధలుపడుతున్న విషయంపై ప్రభుత్వం దృష్టి సాధించాలని అన్నారు. మేడ్చల్ జిల్లాలో అనుమతి లేకుండా విచ్చలవిడిగా పుట్ట గొడుగుల్లా స్కూలు పుట్టుకొస్తున్న విద్యా శాఖ అధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వారి తీరును మార్చుకొని ప్రతి ఒక్క స్కూల్‌కి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు చేసి అనుమతి లేని స్కూలు సీజ్ చేయాలని, ప్రభుత్వా న్ని నిబంధనలను ఉల్లంఘించి నడుస్తున్న స్కూళ్లను వెంట నే మూసివేయాలని డిమాండ్ చేశారు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాక్‌సాగర్ చెరువులో సోమవారం అనుమా నాస్పద స్థితిలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం అయింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, 12వ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, స్థానిక డివిజన్ జనరల్ సెక్రెటరీ బట్ట మురళితో కలిసి తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్య ప్రసాదాన్ని, స్వామి వారి చిత్ర పటాన్ని మేయర్ దంపతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనుబంధ కమిటీల సభ్యులు గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను, బాలరాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని సోమవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని పెద్ద చెరువు తూము, నాల ఆక్రమణ, సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి ఆక్రమణ నిజాంపేట్ ఆచార్యకుంట ఎఫ్‌టీఎల్ ఆక్రమణ అనుమతులు, నిర్మాణాల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్కు ప్రజావాణిలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్ నేతృత్వంలో ఫిర్యాదు చేశారు.



నవతెలంగాణ-దుండిగల్

పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్‌లో పర్యటించారు. నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న భూగర్భ డ్రయినేజ్ లైన్‌ను అలాగే త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్న సీసీ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో ఇంతకుముందు చిన్న డ్రయినేజీ ఉండేదని, జనాభా పెరిగి కుటుంబాలు పెరగడంతో అది సరిపోక పొంగుతూ ఉండేదని, ఇప్పుడు పెద్ద డ్రయినేజీ పైప్ లైన్‌ను నిర్మించి సమస్యను పరిష్కరించామని అన్నారు. అలాగే సీసీ రోడ్డు మంజూరు అయింది కాబట్టి అతి త్వరలో నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, జి.అంజయ్య యాదవ్, కె.రమేష్, కె.కోటేశ్వరరావు, పోశెట్టిగౌడ్, సాయిగౌడ్, ఎల్.సాంబయ్య, ఎస్.సత్యనారాయణ, డి.జంగయ్య, సూపర్ రైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలు ఇబ్బందులు పడకుండా సీసీ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్ ప్రాంతంలోని (ఏ.బి.)బ్లాక్‌లలో సుమారు కోటి 30 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను అధికారులు, స్థానికులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను డివిజన్ ప్రజల సహాయ సహకారాలతో రాజకీయాలకతీతంగా ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులు కల్పిస్తూ జగద్గిరిగుట్ట డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తారి మారయ్య, స్థానిక నాయకులు బ్రహ్మానంద చారి, అప్పారెడ్డి, సాంబయ్య, వెంకటేష్, థామస్ రెడ్డి, రాజు, చంద్రయ్య, పరశురాం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు గాలికొదిలేసి పాదయాత్ర ఎలా?

- కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

ఇటీవల బీజేపీ చేసిన పాదయాత్రలో కూకట్‌పల్లి ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావుకు గుండెల్లో రాయి పడ్డట్లు అయి ందని, తనఉనికి కాపాడుకోవడానికి పాదయాత్రను మళ్ళీ మొదలు పెడుతున్నాడని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని ప్రతిసారి చెబుతున్న నేపథ్యంలో "పాదయాత్ర" అనే పదానికి అర్థం లేదన్నా రు. ఇటీవ ల ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లోని బోయిన్ చెరువు ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళ్లిన ఎమ్మెల్యేకు చుక్కెదురైందని, స్థానిక ప్రజలు అడిగే సమస్యల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేసి పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 7 సంవత్సరాలుగా వ్యాపారస్తు లకు, స్థానిక ప్రజలకు అందుబాటులోకి రాని "మోడల్ మార్కెట్ భవనం" బూత్ బంగ్లాగా మారి గంజాయి, మం దుబాబులకు అడ్డాగా మారి చెత్త, చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని పేర్కొన్నారు. భవన నిర్మాణం లో కాంట్రాక్టర్, అధికారులే బాగుపడ్డారే తప్ప స్థానిక ప్రజలకు, వ్యాపారులకు ఒరిగిందేమీ లేదన్నారు. భవన నిర్మాణం కోసం ఖర్చు చేసిన రూ.50 లక్షలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తే నేడు ఎంతో కొంత ఇంట్రెస్ట్ వచ్చేదని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారులకు మోడల్ మార్కె ట్ భవనం అందుబాటులోకి రావాలనేది సమస్య కాదా? అని ప్రశ్నించారు. 7 సంవత్స రాలు, 2 మార్లు ఎమ్మె ల్యే, పలుసార్లు ఓల్డ్ బోయినపల్లిలో పాదయాత్ర చేశారని, అప్పుడు మోడల్ మార్కెట్ భవనం కనిపించలేదా? అని తీవ్రంగా విమర్శించారు. మోడల్ మార్కెట్ భవనం ఎందు కు అందుబాటులోకి తేవడం లేదో ప్రజలకు స్పష్టంగా తెలపాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అనేక సమస్యలకు నిలయమని, జరిగిన అభివృద్ధి తక్కువ గొప్పలు చెప్పడం ఎక్కువన్నారు.



ఎమ్మెల్యే సహకారంతోనే డివిజన్ అభివృద్ధి

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. కోట్లాది నిధుల వ్యయంతో బాలానగర్ డివిజన్‌లో శరవేగంగా అభి.వృద్ధి పనులు చేపడుతున్నామని బాలానగర్ డివిజన్ కార్పొ రేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న వీడీ సీసీ రోడ్ల (అంతర్గత రోడ్లు) పనులను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలసి సోమవారం పర్యవేక్షించారు. అనంతరం హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్‌తో కలసి బస్తీలో పర్యటించి నూతనంగా నిర్మించనున్న పైపు లైన్ పనులపై దిశా నిర్దేశం చేశారు. నీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలలో అధికారులు అలసత్వం వహించరాదన్నారు. తాగునీటి కోసం ప్రజలు వేచి ఉండే పరిస్థితి ఉండకూడదని అలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, జీహెచ్ఎంసీ ఏఈ రషీద్, కాలనీ అధ్యక్షులు సిద్ధిరాములు, కాంట్రాక్టర్ స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస రాజు, ప్రేమ్ కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవతెలంగాణ దుండిగల్



కండ్లకలక రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనలో....డాక్టర్లతో ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్‌లోని, నగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి, వైద్య సేవలు సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల ప్రజలు అనేక వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అలాగే కండ్లకు సంబంధించి వ్యాధులు తీవ్రమవుతున్న దృష్ట్యా సరైన చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. మరి ముఖ్యంగా గర్భిణులకు పౌష్టికాహారం అందించే కిట్లను, కేసీఆర్ కిట్లను లబ్ధిదారులకి అందేలా చూడాలని, అంతేకాకుండా ఎటువంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, వైద్య సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అందరికీ అవగాహన ఉండాలి

- బాలానగర్ డిప్యూటీ తహశీల్దార్ రాజీ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్



సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పూర్తిగా పొందేందుకు, చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ డిప్యూటీ తహశీల్దార్ రాజీరెడ్డి తెలిపారు. బాలానగర్ మండలం పరిధిలోని రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకుని, అవి సక్రమంగా అందేలా చూడాలని తోటి అధికారులకు సూచించారు. కుల ధృవీకరణ పత్రాల జారీలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, కుల దూషణలు జరుగుతున్నాయా, ఎంతమందికి చట్టంపై అవగాహన ఉందనే అంశాలను అధికారులు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గాయత్రి, బాలానగర్ ఎస్ఐ అశోక్, ఎక్సైజ్ ఎస్ఐ రఘు, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి జశ్వంత్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారి మతీన్, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేదర్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా ప్రజావాణికి 63 అర్జీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం శామిర్ పేటలోని జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన 63 దరఖాస్తులను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడానికి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుల ద్వారా వారి సమస్య గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకో వాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో జిల్లా కార్యనిర్వాహక కమిటీ సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఉద్యోగుల జేఏసీ చైర్మెన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి.రవి ప్రకాష్ అధ్యక్షతన అత్యవసర కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్, అంతాయిపల్లి, శామిర్‌పేటలో జిల్లా ఆఫీస్ బేరర్లు, వివిధ యూనిట్ అండ్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులతో ఈ సమావేశం నిర్వహించారు.

టీఎన్జీవో జిల్లా కార్యవర్గ తీర్మానాలు

1. జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శుల ఆమోదంతో టీఎన్జీవో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యవర్గంలో కోశాధికారిగా పని చేస్తున్న ఎక్సైజ్ శాఖకు చెందిన బి.భరత్ కుమార్‌ను నూతన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక. 2. 1.9.2004 నుంచి నియమితులైన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడానికి టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ మార్గదర్శకాలతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు. 3. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు మెరిట్ లిస్ట్ ద్వారా జీవో 26 ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వేతనం నెలకు రూ. 28,719కి పెంచారు. అయితే ఓపీసీ వేతనం నెలకు రూ. 15 వేలు అలాగే ఉంది. మెరిట్ జాబితా నుంచి ఎంపికైన అభ్యర్థులకి కూడా పంచాయతీ కార్యదర్శుల ఖాళీల్లో భర్తీ చేసి ఆర్థిక పురోగతి తోడ్పడాలని సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర కార్యవర్గ సభ్యులు పాలుబాయి ఈశ్వర్, శశికాంత్, ఉపాధ్యక్షులు రవి చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పద్మ, జాయింట్ సెక్రెటరీ రజిని, కార్యవర్గ సభ్యులు శ్రీచంద్, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ జేమ్స్ దాస్, ఘట్కేసర్ యూనిట్ అధ్యక్షుడు ఈఎస్ఎస్ గిరికాంత్, మేడ్చల్ యూనిట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మల్కాజిగిరి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శి రాంచంద్రం-అరుణ, పంచాయత్ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మినిస్టీరియల్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శి రాంరెడ్డి-అనిత, బిల్ కలెక్టర్లు ఫోరమ్ కార్యదర్శి సతీష్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యం-ప్రకాష్, సహకారశాఖ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ డేనియల్-నిర్మలా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ, రాజకీయ సభను విజయవంతం చేయాలి



- రాష్ట్ర అధ్యక్షులు రామా శ్రీనివాస్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పద్మశాలి కులస్తులు రాజ్యాధికార సాధన కోసం ఆగస్టు 13న కరీంనగర్ జిల్లా"చలో కోరుట్ల" పేరుతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మశాలి ఆత్మగౌరవ (పద్మశాలి రాజకీయ యుద్ధభేరి) సభను విజయవంతం చేయాలని, తెలంగాణ పద్మశాలి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రామా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు బేతి గోపాల్ ఛలో కోరుట్ల గోడపత్రిక ఆవిష్కరణకు సభకు ఆయనతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోటీగారి రఘునందన్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం నాయకులు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల రాజ్యాధికార సాధన కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అనాదిగా వస్తున్న వస్త్రోత్పత్తి రంగంలో పద్మశాలీల సృజనాత్మకతన జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. ఆగస్టు 13న జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి పద్మశాలి కుల, బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బూర మల్లేష్, ఎస్వీ.కిషోర్, యరమాద హరినారాయణ, జగద్గిరిగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి జనార్ధన్, పల్లె దత్తాత్రేయ, పద్మశాలి సంఘం నాయకులు గడ్డం జయరాములు, సి.హెచ్. ఎల్లయ్య, బోగ రాజేష్, కొండ శివనారాయణ పాల్గొన్నారు.

డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటా

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



బాలాజీనగర్ డివిజన్‌లో డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ, ఎంఐజీ 865 నుంచి ఎంఐజీ 885 వరకు డ్రయినేజీ లీకేజీ అవ్వడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే అక్కడి వెళ్లి పరిస్థిని పరిశీలించారు. అనంతరం వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడారు. వెంటనే మాన్ హోల్స్‌లో జాం క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా వెనువెంటనే సమీక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రావు, రఘునందన్, అమరప్రభు, పి.వి.రావు, శ్రీనివాస్ రావు, సుధీర్, డి.ఎన్.బి ప్రసాద్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



2న అప్రెంటిస్‌షిప్-కమ్-జాబ్ మేళా

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో మార్చి, జూన్ 2023లో ఒకేషనల్ ఉత్తీర్ణత, పారామెడికల్, నాన్ పారామెడికల్ స్ట్రీమ్‌లకు సంబంధించిన గత రెండు విద్యాసంవత్సరాల్లో మిగిలిపోయిన వారికి అప్రెంటిస్‌షిప్-కమ్-జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అప్రెంటిస్‌షిప్ కమ్ జాబ్ మేళాను ఈనెల 2న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వనితా మహావిద్యాలయలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి వృత్తి విద్యా అధ్యాపకులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. ఈ మేళా కోసం వివిధ కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. శిక్షణ వ్యవధి ఒక ఏడాది మాత్రమేనని, రూ.7వేల స్టైపెండ్ ఉంటుందని తెలిపారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి



- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జూబ్లీహిల్స్ సర్కిల్‌లో వివిధ శాఖల ద్వారా చేపట్టి అసంపూర్తిగా ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సర్కిల్ అధికారులతో మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ప్రజలకు అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. దోమలు నివారణ, శానిటేషన్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో అక్కడక్కడ బురద, చెత్త, నీటి నిల్వలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు, వీడీ సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, మోడల్ ఫంక్షన్ హాల్స్, స్మశాన వాటికలో నీరు, మరుగు దొడ్లు లాంటి మౌలిక వసతులు పనులను చేపట్టిన అసంపూర్తి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కుక్కల నియంత్రణ, కుక్క కాటు సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, ఎప్పటి కప్పుడు నాలాల పూడికతీత చేపట్టి మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొంత్రే, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎస్.ఇ సహదేవ్ రత్నాకర్, ఈ.ఈ విజయ్ కుమార్, ఎలక్ట్రిసిటీ, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్ ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ భారీ వర్షం











CHANGE OF NAME

I, Harshavardhan Baheti (Old Name) S/o Sandeep Kumar, R/o Ward No.5, Ramkaran street, Shorapur Town Tq. Shorapur Dist. Yadgir. (K.S). Have changed my name to **Harshvardhan Baheti (New Name)** for all future purposes.



అంబర్‌పేట్ ఎస్టీపీకి ఐఎస్‌వో ధ్రువపత్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ, పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, సిబ్బంది ఆరోగ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలకు గానూ పారిశుధ్య నిర్వహణలో జలమండలి అంబర్ పేట్ ఎస్టీపీకి ఐఎస్‌వో ధ్రువపత్రం లభించింది. మొత్తం 3 విభాగాల్లో ధ్రువపత్రం వచ్చింది. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఎస్టీపీ సర్కిల్ సీజీఎం సుజాత, జీఎం సుబ్రహ్మణ్యం తదితరులు ఎండీ దానకిశోర్‌కు సోమవారం వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ సంతోషం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని అభినందించారు.

విభాగాలివే..

ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 25 ఎస్టీపీలు ఉన్నాయి. వీటి మొత్తం సామర్థ్యం 772 ఎంఎల్డీలు. వీటిలో 20 ఎస్టీపీలను జలమండలి నిర్వహిస్తుండగా వీటి ద్వారా 714 ఎంఎల్డీల మురుగును 95 శాతం శుద్ధి చేస్తున్నారు. శుద్ధి ప్రక్రియలో పీహెచ్, బీవోడీ, సీవోడీ, టీఎస్ఎస్ తదితర పారామీటర్లను ఆన్ లైన్ కంటిన్యూయస్ ఇఫ్లూయెంట్ మానిటరింగ్ సిస్టం టెక్నాలజీ (ఓసీఈఎంఎస్) ద్వారా పర్యవేక్షిస్తున్నారు.

1. క్వాలిటీ మేనేజ్ మెంట్ - ఐఎస్‌వో 9001-2015
2. ఎన్విరాన్ మెంటల్ మేనేజ్ మెంట్ సిస్టం - ఐఎస్‌వో14001-2015
3. ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్ మెంట్ - ఐఎస్‌వో 45001-2018

ఇన్‌స్పైర్ మానక్ నామినేషన్స్‌పై అవగాహన

- ఈనెల 31 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుకు గడువు : డీఈవో రోహిణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ 2023-24 నామినేషన్స్ ప్రక్రియపై ఎస్సీఈఆర్టీ, హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని అన్ని స్కూల్ యాజమాన్యాలకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో దాదాపు 278 ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్లు, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ 2023-24 నామినేషన్ ప్రక్రియలో జిల్లాలోని అన్ని మండలాల పాఠశాలల నుంచి 5 ఆవిష్కరణలు తప్పనిసరిగా ఇన్‌స్పైర్ ఆన్‌లైన్ పోర్టల్ లేదా ఇన్‌స్పైర్ యాప్ ద్వారా నమోదు చేయాలని, ఇందుకు హెడ్‌మాస్టర్లు, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు బాధ్యత తీసుకోవాలని డీఈవో ఆదేశాలు జారీ చేశారు. జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా ప్రతిష్టాత్మకంగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ నిర్వహిస్తుందని తెలిపారు. ఇందుకు అన్ని స్కూల్ యాజమాన్యాల నుంచి 5 ఐడియాలు ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ యాప్ ద్వారా నమోదు చేయాలని చెప్పామని పేర్కొన్నారు. సైన్స్ టీచర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ యాప్ గూగుల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసి, స్కూల్ నుంచి 5 ఐడియాస్ యాప్ ద్వారా ఎలా నమోదు చేయాలని క్లుప్తంగా ఉపాధ్యాయులకు వివరించారు. నవం ఫౌండేషన్ ప్రతినిధి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఇన్నోవేషన్స్ రకాలు, డిజైన్ థింకింగ్ ద్వారా విద్యార్థుల నుంచి ఇన్నోవేషన్స్ ఎలా క్రియేట్ చేయాలని క్లుప్తంగా చెప్పారు.





భారతీయులకు సదా స్మరణీయులు పింగళి వెంకయ్య

- ఆచార్య కొలకలూరి ఇనాక్

నవతెలంగాణ-కల్చరల్

దేశ ప్రజలందరూ గర్వపడేలా త్రివర్ణ జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య భారతీయులకు సదా స్మరణీయులు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ నివాళులు అర్పించారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా పింగళి వెంకయ్య సంస్మరణ సమావేశం జరిగింది.

ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర సైనిక ఉద్యోగం వదిలి గాంధీజీ మార్గం లో జాతీయ ఉద్యమాలలో

వెంకయ్య పాల్గొన్నారన్నారు. గాంధీజీ సూచన మేరకు త్రివర్ణ పతాకం రూపొందించారని వివ రించారు. స్వాతంత్ర్య వచ్చిన పిమ్మట ఈ పదవులు బిరుదులు ఆశించని నిస్వార్థ దేశ ప్రేమికుడు వెంకయ్య అని కొనియాడారు.. వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర సమర యోధుడే కాక సైనికుని గా ఉపాధ్యాయులు గా పరిశోధకులు గా కూడా ప్రసిద్ధులన్నారు.చివరి రోజుల్లో ఆర్థికంగా ఇబ్బంది పడినా విలువలకే కట్టుబడి ఉన్నారని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ వెంకయ్య కు దేశం కానీ రాష్ట్ర ప్రభుత్వాలు కానీ తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేదిక పై కవి తంగిరాల చక్ర వర్తి, సూరి భగవంతం ట్రస్టీ ఎస్.బి. రాం, అపర్ణ పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE -CUM- IV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S. No. 732 /2022

Between:
Mr. Y.BHASKAR ...PLAINTIFF
AND
Mr. BOJJA GURAVAIAH ....DEFENDANT

To
Sri BOJJA GURAVAIAH, S/o. Bojja Anthaiah, R/o. H.No.17-1-382/K/1/4/A/B, Green Park Colony, Backside of Nagabandi Ramulu Guptha Function Hall, Saidabad, Saroomagar Mandal, R.R. District, Telangana State.

That Sri Y. Bhaskar, s/o. Y. Kashaiah, aged 69 years, Occ: Business, R/o. H.No.2-4-718/3, Road No.6/B, New Nagole Colony, Uppal, R.R. District, Telangana State, filed the above Suit for recovery of Rs.4,77,000/- and future interest against you. That the above case is posted to 28-08-2023 for your appearance. Hence, you are directed to appear before the Hon'ble IV Addl. Junior Civil Judge, R.R.District, at L.B.Nagar on 28-08-2023 at 10.30 a.m. either in person or through Advocate, failing which, the matter will be decided on merits.

(By order of the Court)

(Sd..
B. D. RAJU, Advocate
H.No.16-121, Krishna nagar Colony,Sai Baba Temple Road, Dilsukh Nagar, Hyderabad-60.
Cell: 98490 26577

IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT VISAKHAPATNAM
I.A.354/2022 IN O.S. 1196/2014

Between:
Tenneti Suryanarana ...Petitioner/Plaintiff **And:**
Leela Raghava Rao & others
....Respondents/D1&D2
....Proposed Defendants

Proposed Defendants 3to7

3.Smt.Garimella Rajeswari, w/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

4.Garimella Srirama Krishna, s/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

5. Garimella Krishnaveni, D/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.
6. Garimella Sujatha, D/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.
7. Garimella Janakiram, S/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

SUMMONS/NOTICE TO RESPONDENTS 3to7 IN ABOVE I.A. 354/2022

Please take Notice that the above petition in I.A. 354/2022 Section 5 of The Limitation Act to condone the delay of 330 days to in bringing the Legal Representatives of Late.Garimella Narasimha Somayajulu, in the above O.S. against you all and the same stands posted to **28.08.2023** for your **NOTICE.**

You are here by directed to appear on **28.08.2023** before the Honourable Court by 10:30 a.m. In-Person or through your Advocate, failing which the matter will be decided Exparte.

(BY THE ORDER OF THE COURT)

KANDALA SRINIVASA RAO
KANDALA SARVESWARA SASTRY
ADVOCATES
47-3-10, **"SRINIVAS"**
5TH LANE, DWARAKANAGAR,
VISAKHAPATNAM-16

IN THE COURT OF THE HON' BLE I ADDL. JR. CIVIL JUDGE - CUM XIII ADDL. METROPOLITAN MAGISTRATE, AT : RAJENDERANAGAR.
O.S. No: 391 of 2022

Between:
Janardhan Goud ....Plaintiffs
And
Venkateswara Developers & Others
... Defendants 1 to 4

1. M/s Venkateswara Developers Osmangunj, Hyderabad Rep by:Mr. Ravikanth Reddy, S/o Jaya Prakesh Reddy, H.No: 5-9-22/44, Age about 50 Years, Occ: Business, Adarshnagar, Hyderabad.
2. Mohd Ilyas S/o Mohd Omer H No: 5-4-54, J.N.Road Abids, Hyderabad,
3. Jasmine Begum, W/o Mohd Perves, H. No:12-2-709/C/8, Padmanabha Nagar Colony, Korol Bhag, Mehdipatnam, Hyderabad.

Presently: H No:10-2-8,G,15, B Block, Metro Classic Apartments, A.C Guards, Nampally, Hyderabad.
... Defendant No' 1, 2, 3.

WHEREAS the above-named Petitioner/ Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2. You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the **24th day of August 2023 at 10:30 O' Clock** in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined exparty.

(BY ORDER OF THE HON'BLE COURT)

K. Ramesh Goud,
Advocate
H.No.5-7, Shanthinagar Colony, Hydershakote Village, Gandipet Mandal, Ranga Reddy District - 500091.

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT: AT : HYDERABAD
O.S.No. 2637 of 2021

Between:
Kalim Sibgatullah ...Plaintiff
and
Ahamed Attaullah & othres ....Defendants

To
1. Ahamed Attaullah son of late Mohammed Sibgtullah age 77 years occupation retired employee r/o h.no.5-4-684 kattal mandi Nampally station road Hyderabad
14.Md. Faheem s/o Md. Azeem age 34 yrs occp; business R/o H.No. 11-2-783 Habeebnagar, Nampally Hyderabad
15. Jahangeer s/o Mohammad age 27 yrs occp; business R/o No. 11-2-783 I st flooor, Habeebnagar, Nampally Hyd

Take notice that Plaintiff is filed O.S. No. 2637 of 2021 against you i.e. Defendant No.1 to 15 on the file of the Hon'ble XX Junior civil judge, at Hyderabad for partition and delivery of possession cancellation of alleged gift deed etc. The said O.S. No. 2637 of 2021 is posted to 07-08-2021, for your appearance. Hence you defendant No. 1, 14&15 are direct to appear before the said court on 07-08-2023 at 10.30 A.M. either personally or through your advocate. Failing which the matter will be decided on merits expertis.

(BY ORDER OF THE COURT)

Sd/-
T.L.MURALIMOHAN
Advocate,
3-3-744 Kutbiguda, Hyderabad-27
(M)9848666725

IN THE COURT OF THE HON'BLE 10th JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 149 of 2019

Between:
S. Sunil ... plaintiff
AND
T. Shiva Kumar Goud and Another ... Defendants

To,
1. T. Shiva Kumar Goud S/o. T. Krishna Goud Aged about 41 years Occ: Toddy Business
2. T. Praveen Goud S/o. T. Krishna Goud Aged about 35 years Occ: Toddy Business
Both are R/o. H.No.1-69,Pothaipally, Shamirpet(M), Medchal Malkajgiri Dist.

Please take Summons in the above case as the plaintiff has filed a suit for Recovery of amount of Rs.2,11,000/- against you before the Hon'ble 10th Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is coming up for your appearance, for which the plaintiff has deposited the process in several times against all you in the above case, but where as you are intentionally and deliberately avoided to receive the summons in the above case, as such in view of the same the said Hon'ble court pleased to order summons in the paper publication by way of substituting service of summons against you in this paper publication and posted the matter for your appearance on 10.08.2023 at 10.30 AM either in persons or through counsels on the said date, place and time, failing which the matter will be decided accordingly.

// By Order of the Court //

M/S. S.BHASKER REDDY
Advocate
H.No. 3-5-1089/1H
Metro Pillar 1155,
Narayanaguda,Hyd-29
Cell.No.98480 60997

BEFORE THE ADMINISTRATOR GENERAL-STATE SUCCESSION COURT (FOR THE STATE OF TELANGANA)
(Testamentary & Intestate Jurisdiction)
AT HIGH COURT HYDERABAD (DIST JUDGE CADRE)
C.A.No.25 of 2023

Between:
1.Jasti Dhana Lakshmi, W/o Late Shri Jasti Narendra Babu, Occ: House Wife aged about 67 years
2.Jasti Nanditha D/o Late Shri Jasti Narendra Babu Occ Student aged about 34 years
3.Jasti Maneesh Chandu S/o Late Shri Jasti Narendra Babu Occ Student aged about 29 years
Phone No 8143124318
Email Dhana1966@gmail.com
[All R/o H.No 3-4-33-G1 Sumithra Nagar colony Near Kanakadurga Temple Kukatpally Ranga Reddy Hyderabad TS-500 072]
.....Petitioners
And
1. SBI Cap Securities Rep by its Manager, DP of Central Depository Services (I) Ltd NM Joshi Marg Lower Parel Mumbai Maharastra 400013
2. SBI Cap Securities Rep by its Manager, 6-3-885/7/B, V V Mansion, Somajiguda Circle Hyderabad-500 082
3.All concerned
.....Respondents

NOTICE

The above named petitioners have filed the above C.A for grant of Succession Certificate /Letter of Administration U/S 29 of the Admiration General Act 1963 for an amount of Rs 657287/- Transfer standing in the name of the deceased Sri Jasti Narendra Babu S/o Late Sri J.Mangaiah Das Rao to be effected by the 1st Respondent. The said CA.stands posted to 01/09/2023 at 11 AM.If any body have got any objection for grant of the above relief in favor of the said petitioners they may file their objections before the undersigned on the said date. Otherwise the matter will be heard and decided as per Rules.

By Order of the Administrator General Court

Sri M.V.R.Suresh // Neeraj //
Plot No 29 Siddarthanagar
Hyderabad-500 038
Phone 040 238 11409
Mobile 9849164757
Advocate for Petitioners

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. METROPOLITAN MAGISTRATE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT : L.B. NAGAR
O.S. No. 1656 OF 2022

Between:
Sri Bellapukonda Govinda Rajulu and others ... PLAINTIFFS
AND
1. The Tahsildar, MRO Uppal, Ranga Reddy district
2. All Concerned ...DEFENDANTS

To,
The Tahsildar,
Mandal Revenua Officer,
Uppal mandal, R.R District

Please take notice that the above named Plaintiffs filed the above Suit to declare them as Legal Heirs and Successors of Late Smt Bellapukonda Prema Latha before the Hon'ble Court and the above said Suit No.1656 of 2022 stands posted on 21-08-2023. You are directed to appear before the Hon'ble Court either in person through an Advocate with your defence if any at 10:30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the matter will be heard and decided Ex-Parte.

// BY ORDER OF THE HON'BLE COURT//

P. VISHWANATH,
ADVOCATE,
H. No. 7-84/ 50,51P, Near Water Tank, Maruthi Nagar, Dammaiguda, Nagaram, Keesara, Medchal District - 083.
Cell: 9948526949

కోర్టు నోటీసు
ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
IA 1947/22
MVOP 42/19

గర్జం వెంకటనారయ్య ... పిటీషనరు
వర్సెస్
గుండు షేక్ వగైరా .... రెస్పాండెంట్లు

To
R2
తాటిరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి
గూడ్స్ క్యారేజ్ ఓనర్ TS 08/UB 2433, ఇంటి నెంబర్ 11-15-231, JB కాలనీ వీధి నెంబర్ 48,
వైట్ హౌస్ దగ్గర సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ.

పై నెంబర్ న పిటీషనరు పిటీషను దాఖలు చేయగా R2 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసు నిమిత్తం తేది 10.08.2023 కి వాయిదా అయి ఉన్నది కావున మీకేమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును అనితెలుసుకొనేది కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
జి చంద్రశేఖర్
పిటీషనర్ తరపు న్యాయవాది ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, YADADRI BHUVANAGIRI DISTRICT, AT:Bhuvanagiri
O.S.No. 133 OF 2020

BETWEEN:
Kothapally Rupa devi ...Plaintiff
And
Chella Rajendar Reddy and another ...Defendants

To
Bandal Indira D/o.B.P.Mahankali, aged about:48 years, Occupation: Software Employee, R/o.House No.45/121/51/G-6,Flat No.G-6 Manjushankara Apartment, Near Railway Quarters, Moula-Ali, Hyderabad-Telangana-500040.

The plaintiff filed the above O.S.No.133/2020, for Declaration to declare the plaintiff is the absolute owner and perpetual Injunction, the Hon'ble court ordered service of summons by way of paper publication in the Telugu daily newspaper, and the said case is posted on:31-08-2023 for your appearance.

Therefore, you are hereby required to appear before the Hon'ble Addl.Junior civil Judge cum Addl. Judicial Magistrate of First class, Bhuvanagiri on:31-08-2023 at 10.30 A.M., either in person or through Advocate, failing which the case will be adjudicate in your absence according to law.

//By order of the Hon'ble court//

N.RAMAPPA St G.MAMATHA
Advocates
Flat No.103, H.No.1-8-8, Janakirama Apartments, St.No.7,Chikkadpally, Hyd-500020,
Cell No.9849471781.

IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT VISAKHAPATNAM
I.A.355/2022 IN O.S. 1196/2014

Between:
Tenneti Suryanarana ...Petitioner/Plaintiff **And:**
Leela Raghava Rao & others
....Respondents /D1&D2
....Proposed Defendants

Proposed Defendants 3to7

3.Smt.Garimella Rajeswari, w/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

4.Garimella Srirama Krishna, s/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

5. Smt.Garimella Krishnaveni, D/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.
6. Smt.Garimella Sujatha, D/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.
7. Garimella Janakiram, S/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

SUMMONS/NOTICE TO RESPONDENTS 3to7 IN ABOVE I.A. 355/2022

PLEASE TAKE NOTCE THAT THE ABOVE Petition in I.A. 355/2022 under Order 22 Rule 9(2) C.P.C. to Set Aside the order of Abatement against the 2nd Defendant, in the above O.S. against you all and the same stands Posted to **28.08.2023** FOR YOUR NOTICE.

You are here by directed to appear on **28.08.2023** before the Honourable Court by 10:30 a.m. In-Person or through your Advocate, failing which the matter will be decided Exparte.

(BY THE ORDER OF THE COURT)

KANDALA SRINIVASA RAO
KANDALA SARVESWARA SASTRY
ADVOCATES
47-3-10, **"SRINIVAS"**
5TH LANE, DWARAKANAGAR,
VISAKHAPATNAM-16

IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT VISAKHAPATNAM
I.A.356/2022 IN O.S. 1196/2014

Between:
Tenneti Suryanarana ...Petitioner/Plaintiff **And:**
Leela Raghava Rao & others
....Respondents /D1&D2
....Proposed Defendants

Proposed Defendants 3to7

3.Smt.Garimella Rajeswarai, w/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

4.Garimella Srirama Krishna, s/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

5. Smt.Garimella Krishnaveni, D/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.
6. Smt.Garimella Sujatha, D/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.
7. Garimella Janakiram, S/o.Late.Narasimha Somayajulu, 1st Floor, Nagilla Aprtments, Syam Lal, Begumpet, Hyderabad-500016.

SUMMONS/NOTICE TO RESPONDENTS 3to7 IN ABOVE I.A. 355/2022

PLEASE TAKE NOTCE THAT THE ABOVE Petition in I.A. 356/2022 under Order 22 Rule 4 C.P.C. r/w Order 6 Rule 7 CPC r/w Rule 28 of Rules of Practise to bring L.R's of 2nd Defendant and to carry out necessary amendments, in the above O.S. against you all and the same stands Posted to **28.08.2023** for your NOTICE.

You are here by directed to appear on **28.08.2023** before the Honourable Court by 10:30 a.m. In-Person or through your Advocate, failing which the matter will be decided Exparte.

(BY THE ORDER OF THE COURT)

KANDALA SRINIVASA RAO
KANDALA SARVESWARA SASTRY
ADVOCATES
47-3-10, **"SRINIVAS"**
5TH LANE, DWARAKANAGAR,
VISAKHAPATNAM-16

జూబ్లీహిల్స్‌లో భారీ వర్షం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం పలు ప్రాంతాలలో సోమవారం సాయంత్రం భారీగా వర్షం కురిసింది. సుమారుగా అరగంట సేపు అగకుంట కురవడంతో పలు ప్రాంతాలైన శ్రీకృష్ణనగర్ బి బ్లాక్‌ల భారీగా నీరు వచ్చి చేరింది. కృష్ణానగర్‌లో దిగువ ప్రాం తాలైన గాయత్రిహిల్స్, జూబ్లీహిల్స్‌రోడ్ నెంబర్ 10 వంటి ప్రాం తాలు మొత్తం జలమయమ య్యాయి. కొన్ని లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని, ఈ సమస్య గత 30 సంవత్సరాలుగా ఉందని, నాయకులు, అధికారులు ఎవరూ పట్టిం చుకోవటం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. సోమవారం కురిసిన కురిసిన వర్షానికి స్థానికులు ఇండ్ల నుండి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది.

పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని పద్మాలయ అంబేద్కర్‌నగర్ ఫిలింనగర్ (జూబ్లీహిల్స్ డివిజన్) బీఆర్ఎస్‌కి చెందిన అప్పలస్వామి, అప్పన్న, రాజేష్, కిషోర్‌రెడ్డి తదితరులు వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మోహన్ యాదవ్, సాల్మన్ రాజు, వెంకటేష్, బాబా గౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆమె ఆదివారం సాయంత్రం పీర్ల పండుగలో పాల్గొని మోహరం శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు.

వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

-డా.ప్రియాంక



రాష్ట్రంలో పెరుగుతున్న జీవనశైలికి అనుగుణంగా వ్యాధులను అరికట్టడానికి నిరంతర వ్యాయామం తప్పనిసరి అని డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు ఆధ్వర్యంలో ఉచిత వ్యాధి శిబిరాల నిర్వహణ చేపడుతున్నట్లు, ప్రతి ఒక్కరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ అస్టర్ వలంటీర్స్, సీఎస్ఆర్ విభాగ మైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అమీర్‌పేట, సనత్ నగర్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో డా.ప్రియాంక, జనరల్ ఫిజిషియన్ వారి ఆధ్యర్యంలో ఉదయం పార్క్‌లో వ్యాయామానికి, వ్యాహాళికి వచ్చే వారి కోసం వచ్చే వారికి పలు ప్రాథమిక వైద్య పరీక్షలైన షుగర్, బీపీతో పాటూ పల్స్‌రేట్, ఎస్‌పీఓ2 లాంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఓపన్ యన్‌జీఓ వారితో కలసి శిబిరాన్ని నిర్వహించి, ఇతరత్రా ప్రాథమిక పరీక్షలతో పాటూ నేత్రాలకు సంబంధించిన పలు పరీక్షలను కూడా నిర్వహించారు. అనంతరం డా.ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం మధుమేహం,షుగర్ వ్యాధి నానాటికీ ఎక్కువ మందిలో కనిపిస్తోందని, ఈ వ్యాధికి ప్రధానంగా నగరంలోని వేగం, ఒత్తిడితో కూడీన జీవన శైలి కారణమని వివరించారు. ఈ జీవన శైలిలో వస్తున్న మార్పులను ఎదుర్కోవడానికి వీలుగా నిత్యం వ్యాయామం, యోగా, వాకింగ్ చేయడం లాంటివి క్రమం తప్పకుండా చేయాలని శరీరంలో ఏదైనా మార్పులు సంభవిస్తే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి వ్యాధి తొలి దశలోనే గుర్తించి నివారణ చేసుకోవాలని సూచించారు.

భారత లోక్ దళ్ పార్టీ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతలోక్‌దళ్‌పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ డివిజన్ నూతన కార్యవర్గాన్ని, పార్టీ నూతన కన్వీనర్లను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం హిమాయత్‌నగర్‌లో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా కె.రాందాస్ నాయక్, సోమాజిగూడ-గడ్డం శ్రీనివాస్, హిమాయత్ నగర్-నాగభూషణం, బంజారాహిల్స్-మహమ్మద్ రియా జుద్దీన్, ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా నూకారం రాధాకృష్ణ, అడిక్ మెట్-రామచందర్ రావు, గాంధీనగర్-కె.శ్యాముల్, అంబర్‌పేట్ నియోజకవర్గం కన్వీనర్‌గా కృష్ణా రెడ్డి, గోల్నాక-మహమ్మద్ మున్నీర్, కాచిగూడ-భూపేంద్ర చతుర్వేది, నల్లకుంట-రాళ్లపల్లి భీంసేన్ ప్రసాద్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం, బోరబండ-జోసెఫ్ జాన్సన్, యూసఫ్‌గూడ-దేవగిరి శాంతప్ప, సనత్ నగర్ నియోజకవర్గం, అమీర్ పేట్- గొట్టిముక్కుల సుదర్శన్ రావు, బేగంపేట్-సాంబయ్య, పద్మారావునగర్-ఫరూక్ అబ్దుల్లా, సికింద్రాబాద్ నియోజకవర్గం, తార్నాక-వెంకట నర్సయ్య బౌద్ధనగర్- ప్రేమ్ సాగర్ యాదవ్, మారేడుపల్లి-అహ్మద్, సీతాఫల్ మండి-మదన్ మనోహర్ జోషిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

కొప్పు పద్మకు సీపీఐ(ఎం) నగర నాయకత్వం అభినందనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా మత్స్య సహకార సంఘం నూతన చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నిక మాసబ్‌ట్యాంక్‌లోని మత్స్యభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మెన్‌గా ఎన్నికైన పద్మ, వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన బి.వినోద్‌లకు సీపీఐ(ఎం) నగర కమిటీ పూల బొకే అందించి అభినందనలు తెలిపింది. రాబోయే ఐదేండ్ల కాలంలో నగరంలోని మత్స్య కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తారని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ , సీపీఐ(ఎం)కూడాసహకారం అందిస్తుందని నూతన చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లకు శుభాకాంక్షలు సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌తోపాటు నగరకార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, కే.నాగలక్ష్మి, ఎం.మహేందర్, ఎం.వెంకటేష్, ఎం.దశరథ్, ముషీరాబాద్ జోన్ సీపీఐ(ఎం) నాయకులు ఏ.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట



గోల్నాక డివిజన్‌లోని పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని శంకర్ నగర్‌లో కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగిన నివారణ చర్యలతో పాటు పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పర్యవేక్షణ ఉంచాలన్నారు. నల్లాల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు ఘన సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాసరావు ను విధులు నిర్వహించి ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. సోమవారం ఆయనను పలువురు సిబ్బంది గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాం బాబు, ఎస్ఐలు సుధాకర్ శ్రవణ్ కుమార్, సోమశేఖర్ ధర్మారావు, ట్రాఫిక్‌పోలీస్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



మహిళల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మాజీ కార్పొరేటర్ కే.పద్మావతి దుర్గాప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ పరిధి లోని పలువురు మహిళలతో వివిధ ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు పాకనర్సింగరావులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగానే ఉన్నా

-గుమ్మడి విఠల్ ఏ.గద్దర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

గుం డె పోటు రావడంతో గత కొన్ని రోజు లుగా గుమ్మడి విఠల్ ఏ.గద్దర్ అమీర్‌పేట అపోలో స్పెక్ట్రా ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ దాసరి ప్రసాద్ రా వు, ప్రత్యేక వైద్యులతో నిరంతర వైద్యం జరుగు తుందని ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని ఆయన ఆరోగ్యం నిలకడగా ఉం దని త్వరలోనే కోలుకుంటారని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు

వ్యతిరేకంగా పోరాడుదాం

- సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య, జేవీ చలపతిరావు
- సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ లింగన్నకు నివాళి



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ (ఎం-ఎల్)న్యూడె మోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకట రామయ్య, జేవీ చలపతిరావు పిలుపునిచ్చారు. ప్రతి ఘటన పోరాట యోధుడు సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమో క్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పునెం లింగన్న 4వ వర్ధంతి సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విద్యానగర్ మార్క్స్‌భవన్‌లో లింగన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కామ్రే డ్ గుండాల ఏజెన్సీ ప్రాంతంలో కామ్రేడ్ లింగన్న నాయక త్వంలో వేలాది ఎకరాల పోడుభూమిని పేద, ఆదివాసి గిరిజన ప్రజలకు పంచిపెట్టారని, వారి సమస్యల పరి ష్కారం కోసం, ఆది వాసీ ప్రజల తలలో నాలుక వలె తన తుది శ్వాస వరకు పోరాడి తుది శ్వాస విడిచారన్నారు. అడవిలో ఉన్న సహజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టడం కోసం అడవి నుండి ఆదివాసీలను వెళ్లగొట్టడం కోసం కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే నేడు కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమాలు తీసుకొచ్చిందని, కేంద్ర ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను రోజురోజుకు తీవ్రం చేస్తుందన్నారు. గత నాలుగు నెలలుగా మణిపూర్ నెత్తురు గాయమవుతున్న ప్రభుత్వ స్పందించడం లేదని, దేశంలో సంపదంత కొద్ది మంది పెట్టుబడిదారుచేత బంది అయిందని, దీనికి ఆక్స్ ఫామ్ నివేదికే నిదర్శనమన్నారు. దేశంలో నిరుద్యోగం ఆకలి, అసమానతలు గతంలో ఎప్పుడూ లేని విధంగా పెరిగి ందన్నారు. తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే కామ్రేడ్ లింగన్నకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకులు ప్రదీప్, రాష్ట్ర ఉపాధ్య క్షులు అరుణ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ ప్రధానా కార్యదర్శి శ్రీకాంత్, పీడీఎస్‌యూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షలు శ్యామ్ , ప్రధాన కార్యదర్శి శ్రీను ఐఎఫ్‌టీయూ నాయకులు రంజిత్ ,సత్యనారాయణ, అంజయ్య, పీఓడబ్ల్యు నాయకులు లక్ష్మి, పుష్ప, నవ్య తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలను పరిష్కరించండి

డీజీఎంని కలిసిన కార్పొరేటర్ దీపిక నరేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్



డివిజన్‌లోని పలు సమ స్యలని పరిష్కరించాలని హెచ్ఎం డబ్ల్యుఎస్ఎస్‌బీ డీజీఎం కృష్ణను కార్పొరేటర్ కొంతం దీపిక సోమ వారం కలిశారు. మోండా డివిజన్ లోని మురికి కాలువలు, మం చినీటి వంటి పలు సమస్యలను ఆమె వారి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మురికి కాలువలు విషయంలో అధికారులు ప్రత్యేక చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరించండి

శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట



వాటర్ వర్క్స్ డిజీఎం శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి ని కలిసి మెమోరండం సమర్పించిన శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలో కుమ్మరిబస్తీ మైసమ్మ టెంపుల్‌లైన్ పలు సమస్యలను పరిష్కరించాలని శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ వాటర్ వర్క్స్ డీజీఎం శ్రీ విష్ణువర్ధన్‌రెడ్డిని కలిసి మెమోరాండంను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు బస్తీలలో డ్రయినేజ్ పైప్‌లైన్ సైజు చిన్నగా ఉండడం వల్ల మురికి నీళ్ల మంచినీళ్లలో కలుస్తున్నాయని, అవి తాగడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, వెంటనే డ్రయినేజీ పైపులైన్‌ను పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీజీఎం త్వరలో నూతన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ బస్తీ పెద్దలు జె.ఓంకార్, కే.అంజన్ దాస్, గడ్డం అనిల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



లక్షలు ఖర్చు పెట్టి చదువుకున్న తర్వాత పెద్ద కంపెనీలో ఉద్యోగం సంపాదించి హాయిగా జీవితాన్ని గడపాలని చాలా మంది కోరుకుంటారు. అయితే మనకు ఇంత చక్కటి జీవితాన్ని ఇచ్చిన సమాజానికి ఏదో ఒకటి చేయాలని తపించే వారు చాలా తక్కువ మందే ఉంటారు. అలాంటి వారిలో డాక్టర్ **కర్పూరం గోవతి నిఖిల** ఒకరు. ఓ డాక్టర్‌గా సమాజానికి తన వంతు సేవ చేయాలనుకున్నారు. దానికోసమే 'గోవతి ఫౌండేన్' ప్రారంభించారు. మేదాంత ది మెడిసిటీ హాస్పిటల్లో డిస్‌ఫేజియా స్పెషలిస్టుగా చేస్తూ ఎన్నో పరిశోధనలు చేస్తున్నారు. ఆమె చేసిన పరిశోధనలకు గుర్తుగా ఎన్నో అవార్డులు సైతం అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తే వైద్య రంగలో మన రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానంటున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...



అమ్మానాన్న దగ్గరకు వచ్చేశాను. మా తాతయ్య ఎప్పుడూ నన్ను 'నువ్వు పెద్ద డాక్టర్ కావాలి' అని రోజూ అనేవారు. అలా తాతయ్య ప్రోత్సాహంతో మెడికల్ వైపు వెళ్ళాలని కలలు కనేదాన్ని. నేను ఆడుకునే ఆటలు కూడా అలాగే ఉండేవి. డాక్టర్ అంటే ఒక ప్యాషన్‌గా మారిపోయింది.

టూర్‌కి వెళుతున్నానని చెప్పి...

మా ఫ్యామిలీలో మెడికల్ ఫీల్డ్‌లో ఎవ్వరూ లేరు. డాక్టర్ చదువుతానని ఇంట్లో చెబితే అమ్మానాన్న ముందు ఒప్పుకోలేదు. తర్వాత ఎలాగో ఒప్పుకున్నారు. న్యూరో డిజార్డర్ గురించి చదవాలనుకున్నాను. అప్పటికే మా తాతయ్య న్యూరాజికల్ సమస్య వల్ల చనిపోయారు. దానికి అప్పట్లో సరైన చికిత్స, అవగాహన లేదు. దాని గురించి నేను స్టడీ చేయాలని నిర్ణయించుకున్నాను. బీఎస్సీ ఆడియాలజీ పూర్తయ్యాక ఎమ్మెస్సీలో చేరాను. ఎం.ఎస్ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చేశాను. ఫైనల్ ఇయర్ పూర్తయిన వెంటనే ఢిల్లీ మేదాంత హాస్పిటల్ నుండి తమ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరమని కాల్ వచ్చింది. అంత దూరం జాబ్ కోసమంటే ఇంట్లో ఒప్పుకోరని చెప్పకుండా టూర్‌కి అని చెప్పి అమ్మమ్మను తీసుకొని అక్కడకి వెళ్ళాను. వాస్తవానికి అంత దూరం వెళ్ళడం నాకూ ఇష్టం లేదు.

పరిశోధనే ఆమె సేవకు స్ఫూర్తి...

వీర మాత పెంచిన బిడ్డను

నేను ఈ రంగంలోకి వస్తుంటే అమ్మానాన్న ముందు చాలా ఇబ్బంది పడ్డారు. అంత దూరం ఉద్యోగం అంటే కష్టంగా ఒప్పుకున్నారు. అంత దూరం ఒంటరిగా ఆడపిల్లను పంపించడం ఇష్టం లేక అలా అన్నారు. అయితే నా ఆసక్తిని చూసి ఒప్పుకున్నారు. ఇప్పుడు నేను చేస్తున్న రీసెర్చ్, సేవా కార్యక్రమాలు చూసి చాలా సంతోషిస్తున్నారు. ఇన్ని సేవా కార్యక్రమాలు చేయగలిగానంటే నా ఫ్యామిలీ సపోర్ట్ వల్లనే. అలాగే మేదాంత హాస్పిటల్ వాళ్ళు నాకు ఎంతో సపోర్ట్ చేశారు. నా రీసెర్చ్ వర్క్‌కు బోర్డ్ నుండి చాలా అవార్డులు తీసుకున్నాను. 2020లో గ్లోబల్ హెల్త్ అవార్డ్ అందుకున్నాను. యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, శ్రీ సమ్మాన్ కౌన్సిల్ అవార్డులు అందుకోగలిగాను. ఇటీవలె భారత్ గౌరవరత్న అందుకున్నాను. దీన్ని నన్ను పెంచిన మా అమ్మమ్మ సుమతికి అంకితం చేశాను. అమ్మమ్మను అందరం వీరమాత అంటారు. అంటే నేను వీర మాత చేతుల్లో పెరిగి డాక్టర్ అయ్యాను.

నేను పుట్టింది హైదరాబాద్. సీతాఫల్‌మండిలో పెరిగాను. మాది జాయింట్ ఫ్యామిలీ. అమ్మమ్మ, తాతయ్య పిన్నులు, అన్నయ్య, వదినా అందరూ ఉండేవారు. మా అమ్మ అనితా పద్మినీ, నాన్న హరిరాజ్ కుమార్. ఇద్దరూ ఉద్యోగస్తులే. నాకు ఒక చెల్లి ఉంది. అయితే నాకు చిన్నప్పటి నుండి తాతయ్య అంటే చాలా ఇష్టం. 10వ తరగతి వరకు అమ్మమ్మ తాతయ్య దగ్గరే పెరిగాను. అన్నీ వాళ్ళే చూసుకునేవారు. కాలేజీకి వచ్చిన తర్వాత





అయితే ఒకసారి చూసి వద్దాం అనుకున్నాను. కానీ అక్కడికి వెళ్ళి చూస్తే హాస్పిటల్ వాతావరణం, అక్కడి సౌకర్యాలు నాకు బాగా నచ్చాయి. ఇంటర్వ్యూలో సెలక్ట్ చేశారు. ఇంటికి వచ్చి చెబితే అస్సలు ఒప్పుకోలేదు. అతి కష్టంగానే వాళ్ళను ఒప్పించి జాబ్‌లో చేరాను.

చాలా నేర్చుకున్నాను...

మేదాంతలో జాబ్ నాకు ఒక మంచి అవకాశంగా అనిపించింది. అక్కడి పెద్ద పెద్ద డాక్టర్ల నుండి మంచి అనుభవాలు నేర్చుకోగలిగాను. ఒక మంచి సోర్స్ నాకు దొరికింది. అక్కడ అందరూ బాగా సపోర్ట్ చేశారు. చాలా నేర్చుకున్నాను. 31 రీసర్చ్ పేపర్లు తయారు చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్స్‌లో పాల్గొన్నాను. అనేక జర్నల్స్‌లో నా ఆర్టికల్స్ పబ్లిష్ అయ్యాయి. చాలా క్యాంపుల్లో పాల్గొనగలిగాను. ఇలా రీసెర్చ్ చేస్తున్న సమయంలోనే పేదలకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలని భావించాను. అక్కడ నేను నేర్చుకున్న విషయాలన్నీ హైదరాబాద్ వచ్చిన ప్రతి సారి ఇక్కడి వాళ్ళకు చెబుతుండేదాన్ని.

గోవతి ఫౌండేషన్ స్థాపించి

పేద ప్రజలకు వైద్యంలో మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కరోనా కంటే రెండు మూడు నెలల ముందు గోవతి పేరుతో ఒక ఫౌండేషన్ మొదలుపెట్టాను. దీని ఆధ్వర్యంలో వైద్యం అందుబాటులో లేని పేదవారికి, అవగాహన లేని వారికి సహాయం చేస్తున్నాను. కరోనా సమయంలో ఈ సేవలు మరింత అవసరమాయ్యాయి. సుమారు 5000 మందికి ఫ్రీగా మెడికల్ ట్రీట్‌మెంట్ చేయించాను. జనరిక్ మెడిసన్, కిట్స్, ఆక్సిజన్ సప్లయ్ చేయడం లాంటివి చాలా చేశాను. కంటి, మోకాలి అపరేషన్స్ కూడా చేయించాను. క్యాన్సర్, గుండె సమస్యలపై అవగాహన కల్పించాను. ఇవన్నీ చేయడానికి నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, పెద్ద వాళ్ళు చాలా మంది నాకు సహకారం చేశారు.

అవగాహన లేకనే...

వైద్యం అందని వారు మన దేశంలో చాలా మంది ఉన్నారు. ఎంతోమంది సాయం కోసం నా దగ్గరకు వస్తున్నారు. ఫోన్లు చేస్తున్నారు. ఒక్కదాన్నే అన్నీ చేయలేను. కాబట్టి నాకు సపోర్ట్ చేసేవారు కావాలి. ముఖ్యంగా తెలంగాణ నుండి సపోర్ట్ కావాలి. ఫౌండేషన్ నుండి ఒక వెహికల్ ఏర్పాటు చేసి 'డోర్ స్టెప్స్' పేరుతో ఒక ప్రాజెక్ట్ ప్రారంభించబోతున్నాను. దీని ఆధ్వర్యంలో అందరికి మెడికల్ చెకప్ చేయడం, ఉచితంగా మందులు ఇవ్వడం చేసేందుకు ప్లాన్ చేస్తున్నాను. నా పరిశోధన మొత్తం డిస్‌ఫేజియాపై ఉంటుంది. అంటే మింగటంలో వచ్చే సమస్యలు. దీని లక్షణాలు చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే నేను ఎక్కువగా దీనిపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నాను. అన్నం గొంతులో ఇరుక్కు పోవడం, తినేటపుడు దగ్గు, వాంతులు, ఛాతిలో మండడం, దమ్ము రావడం, చెమటలు పట్టడం, నమలలేకపోవడం, తిన్న వెంటనే మోషన్ రావడం, తిన్న తర్వాత గొంతులు గరగర అనిపించడం ఇలా ఏవైనా లక్షణాలు ఉంటే దాన్ని డిస్‌ఫేజియా అంటారు. ఇలాంటివి గుర్తిస్తే వెంటనే సంబంధింత డాక్టర్ దగ్గరకు వెళ్ళి చికిత్స చేయించుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే శ్వాస సమస్యలు వచ్చి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. 50 ఏండ్లు దాటిన వారికి ఎక్కువగా ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. అయితే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో దీనికి సంబంధించిన చికిత్స లేకుపోవడం మన దగ్గర ఒక పెద్ద సమస్య.


– సలీమ

ఇమ్యూనిటీతోనే...

వర్షాకాలం రోగాల కాలం అంటారు. చిన్న చిన్న చినుకులకు తడవడం లేదా ముసురు పట్టి ఎండ తగలకపోవడం వల్ల చిన్న పాటి ఇన్‌ఫెక్షన్స్ వస్తూనే ఉంటాయి.. జలుబు, ఫ్లూ వంటి వైరస్‌లు వేధిస్తూ ఉంటాయి. వీటికి సాధ్యమైనంత దూరంగా ఉండాలంటే... శరీరంలో ఇమ్యూనిటీని కాపాడుకోవాలి. ఇమ్యూనిటీ బాగుంటే చిన్న పాటి ఫ్లూలు వచ్చినా పెద్దగా ప్రభావం చూపించవు. అనారోగ్య సమస్యలు వేధించవు. కాబట్టి రోగనిరోధక వ్యవస్థకు కావాల్సిన శక్తిని అందించడం చాలా అవసరం. ఇందుకు ఖరీదైన ఆహారం తీసుకోవల్సిన అవసరం లేదు. వంటగదిలోనే సులభంగా లభించే వాటితోనే రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవచ్చు. అవేంటంటే...



నల్ల మిరియాలు : నల్ల మిరియాలను కాలిమిర్చి అని పిలుస్తారు. ఇవి రుచి కోసమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా అందిస్తాయి. ఘాటుగా ఉండే ఈ నల్ల మిరియాలు ఏదో ఒక రూపంలో రోజూ భోజనంలో తీసుకుంటే అనేక లాభాలున్నాయి. మసాలాలో సహజంగా విటమిన్ సి అధికంగా ఉంటుంది. మిరియాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఎక్కువగా ఉన్నాయి.



వెల్లుల్లి : వ్యాధినిరోధక శక్తి పెంచడంలో వెల్లుల్లి పవర్‌ఫుల్‌గా పని చేస్తుంది. అలాగే జింక్, సల్ఫర్, సెలీనియమ్, విటమిన్ ఏ ఈ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ వంటి గుణాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా జీర్ణాశయంలో పుండ్లు, క్యాన్సర్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాను వెల్లుల్లి బాగా ఎదుర్కొంటుంది. కాబట్టి రోజుకి ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బని తినడం వల్ల జలుబు, దగ్గును దరిచేరనివ్వదు.



అల్లం : మనం నిత్యం కూరల్లో వాడే వాటిల్లో అల్లం కూడా ఒకటి. వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం గొంతు, ఛాతి సమస్యలకు ఉపశమనం ఇస్తుంది. అలాగే మన శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తికి అందిస్తుంది. అయితే అల్లాన్ని పచ్చిగా తినడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేస్తే ఇన్‌ఫెక్షన్లు మన దరి చేరకుండా కాపాడుతుంది.



నిమ్మ : అనారోగ్య సమస్యల నుంచి బయటపడటానికి, వైరస్, బ్యాక్టీరియా నుంచి కూడా కాపాడటానికి విటమిన్ సి చాలా అవసరం. సాధారణ జలుబును దూరంగా ఉంచడానికి సిట్రస్ అద్భుతంగా పని చేస్తుంది. నిమ్మ మంచి యాంటీ ఫంగల్, క్రిమినాశిని. ఇందులో అధికంగా లభించే విటమిన్ సి కంటెంట్ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది.



పసుపు : పసుపుని మనం వంటలకు మాత్రమే కాక దెబ్బలకు తగిలిన ప్రాంతంలో కూడా ఉపయోగిస్తాం. ఎన్నో రకాల సమస్యలకు పసుపు మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. వ్యాధిని కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌లకు వ్యతిరేకంగా పోరాడేందు శరీరాన్ని సిద్ధం చేస్తుంది.



తేనె : తేనె చేసే మేలు గురించి ఎంత చెప్పకున్నా తక్కువే. తేనెలో అద్భుతమైన ఔషధ గుణాలున్నాయి. ఫలితంగా వ్యాధులను తగ్గించే గుణాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని సూక్ష్మ క్రిములను నాశనం చేసే శక్తి తేనెకి ఉంది. తేనెలో హైడ్రోజన్ పెరాక్సైడ్, పుప్పొడి ఉన్నాయి. ఇవి క్రిమినాశక మందులుగా తయారవుతాయి. వీటితో కాలానుగుణంగా వచ్చే అలెర్జీల నుండి ఉపశమనం లభిస్తుంది.

వీటితో పాటు ఆరోగ్యంగా ఉండటానికి, సహజంగా రోగనిరోధక శక్తిని పెంచడానికి వ్యాయామం చేస్తూ ఉండాలి. బరువు, రక్తంలో చక్కెర శాతాలను పరిశీలించుకుంటూ ఉండాలి. ఆహారంలో తగినన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. కచ్చితంగా 8 గంటలు నిద్రపోవాలి.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాణ, ఆస్తి నష్టం

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిసినప్పటికీ అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క విమర్శించారు. ప్రాణ, పంట, ఆస్తి నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 69 చెరువులు తెగిపోయి, వాగులు పొంగడంతో మోరంచపల్లి ఊరు మునిగిందనీ, చెరువుల నిర్వహణపై ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమని వాపోయారు. సాంకేతికపరమైన ఆలోచనలతో కాకుండా రాజకీయపరమైన అవసరాల కోసం చెక్ డ్యామ్‌లను నిర్మించారని చెప్పారు. సాంకేతికంగా అధ్యయనం చేయకుండా, శాస్త్రీయంగా ఇంజనీరింగ్ డిజైన్ చేయకుండా సీఎం కేసీఆర్ సొంత ఆలోచనలతో కాళేశ్వరంపై చెక్ డ్యాముల మాదిరిగా సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులను నిర్మించారని తెలిపారు. ఫలితంగా బ్యాక్ వాటర్‌తో మంథని, చెన్నూరు, మంచిర్యాల నియోజకవర్గాల్లో లక్షల ఎకరాల పంట నీట మునిగిందని వివరించారు. కాంగ్రెస్ శాసనసభ్యులు సీతక్క, పొదెం వీరయ్య, శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు తదితరులు గోదావరి వరదలతో తమ నియోజకవర్గాలకు ముప్పు పొంచి ఉందని వెంటనే రెస్క్యూ టీంలను పంపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆపరోపించారు. బీఆర్ఎస్ రాజకీయ సభల కోసం ప్రత్యేక విమానాలను పొరుగు రాష్ట్రాలకు పంపించిన కేసీఆర్ తెలంగాణ ప్రజలు అల్లాడిపోతుంటే మాత్రం పట్టించుకోకుండా గాలికొదిలేశారని విమర్శించారు. భద్రాచలం ముంపు నివారణకు రూ.వెయ్యి కోట్లు ఇస్తామని నయా పైసా ఇవ్వలేదన్నారు. వరద భీభత్సంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించాలని కోరారు. వరదలపై సమీక్షించి తగిన నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం

- శేరిలింగంపల్లిలో 5.7 సెంటీమీటర్లు నమోదు
- వచ్చే రెండ్రోజులు వర్షాలు!



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. సోమవారం రాత్రి పది గంటల వరకు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో అత్యధికంగా 7.18 సెంటీమీటర్ల వర్షం పడింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శేరిలింగంపల్లిలో అత్యధికంగా 5.75 సెంటీమీటర్లు, తిరుమలగిరిలో 5.48 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ చుట్టూతా, ఆనుకుని ఉన్న సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతాల్లో వర్షం పడింది. సోమవారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 411 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. గ్రేటర్ పరిధిలోనే 104 ప్రాంతాల్లో వర్షం కురిసింది. రాష్ట్రంలో వచ్చే రెండ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు, ఒకటెండ్రు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు.

అదే సీన్...

- మణిపూర్‌పై పార్లమెంట్‌లో కొనసాగిన ప్రతిపక్షాల ఆందోళన
- పట్టింపులేని ప్రభుత్వం
- వాయిదాల పర్వంలో ఉభయ సభలు



న్యూఢిల్లీ : మణిపూర్‌పై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని, చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన సోమవారమూ కొనసాగింది. గత ఏడు రోజులమాదిరిగానే సోమవారం కూడా ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. లోక్‌సభ ప్రారంభంకాగానే ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించాయి. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ సినిమాటోగ్రఫీ బిల్లును ప్రవేశపెట్టారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లును ఆమోదించుకున్నారు. అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే సీను కొనసాగింది. రాజ్యసభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు తమ ఆందోళన కొనసాగించారు. చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ రూల్ 267 కింద 65 మంది ఎంపీలు నోటీసులు ఇచ్చారని తెలిపారు. 65 మంది ఎంపీల పేర్లను చైర్మెన్ ధన్‌ఖర్ చదవడంపై అధికార బీజేపీ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ గందరగోళం మధ్య సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. అయితే ప్రతిపక్షాలు నినాదాలతో సభ అట్టుడికింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అధికార బీజేపీ కోరినట్టుగా, మణిపూర్‌పై ఎటువంటి సమాధానం, ఓటింగ్ లేని రూల్ 176 కింద చర్చను చైర్మెన్ ఆమోదించారు. అయితే, ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రతిపక్షాలు రూల్ 267 కింద (ప్రభుత్వం నుంచి సమాధానం, ఓటింగ్) చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మణిపూర్ కాలిపోతోందనీ, రూల్ 267 ప్రకారం చర్చ జరగాలని అన్నారు. అయితే దానికి చైర్మెన్ అనుమతించలేదు. దీంతో ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. వెంటనే సభను మధ్యాహ్నం 230 గంటలకు వాయిదా వేశారు. తరువాత మధ్యాహ్నం 330 గంటలకు మరోసారి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు, అధికార పక్షాల నినాదాలమధ్య సభను మంగళవారానికి వాయిదా వేశారు.

మణిపూర్‌పై చర్చకు ప్రభుత్వం దూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సుర్జేవాలా విమర్శించారు. మణిపూర్‌పై చర్చకు 65 మంది పార్లమెంటు సభ్యులు నోటీసులు ఇచ్చారనీ, అయితే ప్రభుత్వం దాని నుంచి పారిపోతోందని విమర్శించారు. 'ప్రభుత్వం చర్చను కోరుకుంటుంది. కానీ అది గంటకు మించి ఉండకూడదట. ప్రతిపక్షాలు మాట్లాడకుండా నిరోధించాలన్నది వారి ఉద్దేశం. అయితే, ప్రధాని సభకు వచ్చి ఈ అంశంపై మాట్లాడాలి' అని ఆయన అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్ చద్దా మాట్లాడుతూ 'మణిపూర్‌పై చర్చను ప్రభుత్వం కోరుకోవడం లేదు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 20న ప్రారంభమయ్యాయి. గత 11 రోజుల్లో కనీసం ఒక్కసారైనా మణిపూర్‌పై చర్చ జరిగి ఉంటే, మిగిలిన రోజుల్లో సభా కార్యకలాపాలు జరిగేవి' అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, 'మణిపూర్ అంశంపై చర్చలో ప్రతిపక్షాలు పాల్గొనడానికి ఇష్టపడటం లేదు. ఈ అంశం పార్లమెంట్‌లో చర్చకు రాగానే ప్రతిపక్షాలు చర్చకు దూరంగా వెళ్లిపోయాయి' అన్నారు. టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ మాట్లాడుతూ పార్లమెంటులో మణిపూర్ సమస్యను ప్రస్తావించాలని ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. 'పండిట్ (జవహర్ లాల్) నెహ్రూ వచ్చి రాజ్యసభలో అనేక ముఖ్యమైన విషయాలపై మాట్లాడారు. చర్చలో పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి వచ్చి రాజ్యసభలో చర్చించారు. మన్మోహన్ సింగ్ కూడా పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ కూడా వచ్చి రాజ్యసభలో బోఫోర్స్ గురించి చర్చించారు. మణిపూర్‌పై అత్యవసర రూల్ కింద పూర్తి స్థాయి చర్చ జరగాలని కోరుకుంటున్నాం' అని అన్నారు.

పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభం కాకముందు ప్రతిపక్షాలు సమావేశం అయ్యాయి. మణిపూర్‌లో రెండు రోజులు పర్యటించిన ఎంపీలు తమ అనుభవాలు వివరించారు. మణిపూర్ సమస్యపై రాష్ట్రపతిని కలిసేందుకు ప్రతిపక్ష ఎంపీల ప్రతినిధి బృందం ప్రయత్నిస్తున్నది. ఈ మేరకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మణిపూర్‌లో పర్యటించాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ మణిపూర్‌పై చర్చించాలనే అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చామని, దానిపై వీలైనంత త్వరగా చర్చకు అనుమతించాలని కోరారు.

ఎఫ్ఐఆర్ దాఖలుకు 14 రోజులు ఎందుకు పట్టింది?

(మొదటిపేజీ తరువాయి)

వణుకు పుట్టించే వాస్తవాలు అనేకం వెలుగులోకి వస్తున్నాయన్నారు. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌ఘడ్, కేరళ్లో కూడా ఇదే రీతిలో సంఘటనలు జరుగుతున్నందున, భరతమాత కుమార్తెలందరినీ ఈ న్యాయ స్థానం కాపాడాలి, కేవలం మణిపూర్‌కే ఈ యంత్రాంగం పరిమితం కాకూడదని స్వరాజ్ కోరారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, దేశంలోని ఆడపిల్లలందరినీ రక్షించాలని అంటున్నారా లేక ఎవరినీ కాపాడవద్దని అంటున్నారా అని ప్రశ్నించారు. దానిపై స్వరాజ్ స్పందిస్తూ దేశంలోని ఆడపిల్లలందరి రక్షణకు చర్యలు తీసుకోవాలని వివరణ ఇచ్చారు.

కుకీ మహిళల తరపున దాఖలైన పిటిషన్‌పై వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఇలాంటి కేసులు ఎన్ని నమోదయ్యాయని చెప్పడానికి ప్రభుత్వం వద్ద డేటా లేదన్నారు. ప్రభుత్వం స్థితిగతులు, వ్యవహారాలు ఆ రకంగా వున్నాయని వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టు పర్యవేక్షణతో కూడిన దర్యాప్తు చేపట్టాలని ఆయన అభ్యర్థించారు.

వరద బాధితులకు రెవెన్యూ ఉద్యోగుల ఆపన్న హస్తం

- సీఎం సహాయ నిధికి ఒక రోజు వేతనం ప్రకటించిన ట్రెసా

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

వరద బాధితులకు రెవెన్యూ ఉద్యోగులు అండగా నిలిచారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఒకవైపు వరద బాధితుల సహాయ చర్యల్లో ప్రత్యక్షంగా విధులు నిర్వహిస్తూనే, మరో వైపు వాటి వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి రెవెన్యూ ఉద్యోగులంతా ఆగస్టు నెలలో ఒక రోజు వేతనాన్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్‌కుమార్, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ ద్వారా సీఎం సహాయనిధికి సంబంధించిన అంగీకార పత్రాన్ని ప్రభుత్వానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు మన్నె ప్రభాకర్, ఉపాధ్యక్షులు కె.నిరంజన్, రమేష్‌పాక, కార్యదర్శి చిల్లా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ నజీమ్‌ఖాన్, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.రామకష్ణ, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కండ్లకలక కలవరం

- రోజు రోజుకు పెరుగుతున్న రోగులు
- జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న డాక్టర్లు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

వ్యాధికారక సూక్ష్మజీవుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి అంటుకునే కండ్లకలక కేసులు రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో అతి పెద్ద ప్రభుత్వ కంటి ఆస్పత్రి సరోజినీ దేవి ఆస్పత్రికి సాధారణంగా ప్రతి రోజు మూడు, నాలుగు వచ్చేవి. అయితే గత కొద్ది రోజులుగా కండ్లకలకకు చికిత్స కోసం 300 నుంచి 400 మంది వస్తుండటం వ్యాధిగ్రస్తులు అనూహ్యంగా పెరిగిన తీరుకు అద్దం పడుతున్నది. వైరస్, బాక్టీరియా వల్ల ఈ కలకలు ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తుంటాయి. ముఖ్యంగా పాఠశాలల్లో చదివే పిల్లలు, గుంపులుగా ఉన్న ప్రదేశాల్లో దీని వ్యాప్తి తీవ్రత ఎక్కువ. వైరస్, అలర్జీ వల్ల వచ్చే కలకలు కొద్ది రోజుల్లో తగ్గుతాయి. అయితే బాక్టీరియా వల్ల వస్తే కంటిపై ఎక్కువగా ప్రభావం చూపించడమే కాకుండా, దీంతో చూపు కూడా దెబ్బతినే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఒక వ్యక్తి ముక్కులో నుంచి ఆ వైరస్ ఇతరులకు కంటిస్రావాలు, చేతుల ద్వారా చేరుతుంది. చేతులను కండ్లలో పెట్టుకోవడం కూడా వ్యాధి సోకడానికి కారణమవుతున్నది. కాంటాక్ట్ లెన్స్ వాడే అలవాటు ఉన్న వారు వాటిని సరిగ్గా శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



ఒక కన్ను లేక రెండు కండ్లు ఎర్రగా మారడం, కండ్లలో మంట, నొప్పి, లేక దురద, కను రెప్పలు వాపు రావడం, కంటి రెప్పలు అతుక్కోవడం, ఎక్కువ వెలుగును చూడలేక పోవడం, కండ్ల నుంచి నీరు లేక చిక్కటి ద్రవం కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బ్యాక్టీరియా కారణంగా వచ్చే కండ్లల కలకలో చీము వచ్చే అవకాశం ఉంటుంది. ఆ ఇన్ఫెక్షన్ కను గుడ్డులో వ్యాప్తి చెందితే చూపు పోయే ప్రమాదం ఉంది. కండ్ల కలకలకు కారణమైన వైరస్ వల్ల సాధారణ జలుబు కూడా వస్తుంటుంది. చిన్న పిల్లల్లో జ్వరం వంటి లక్షణాలు కూడా గుర్తించవచ్చు. కండ్లకలక వచ్చినట్టుగా గుర్తిస్తే కండ్లు నలపడం, కంటిలో చేతులు పెట్టడం చేయకూడదని సరోజినీ దేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజలింగం ఈ సందర్భంగా సూచించారు. శుభ్రమైన కర్చీఫ్ ఉపయోగించి కండ్లు తుడుచుకోవాలి. నల్లటి అద్దాలు పెట్టుకోవాలి. కాంటాక్ట్ లెన్స్ వాడే అలవాటున్న వారు వాటిని ఆపేయాలని తెలిపారు. తప్పనిసరిగా వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలే...తప్ప సొంత వైద్యానికి వెళ్లొద్దని కోరారు.


ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందే కండ్లకలక బారిన పడకుండా చేతులు తరుచూ శుభ్రంగా కడుక్కోవాలి. తరుచూ కండ్లను ముట్టుకోడం మానేయాలి. కండ్లద్దాలు వాడడం వల్ల కండ్లు ముట్టుకోవడం తగ్గి, ఇలాంటి ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సమస్య ఉన్నప్పుడు జనంలో తిరగడం, స్విమ్మింగ్ పూల్స్ వాడడం వంటివి మానుకుంటే మంచిదని సూచించారు. కండ్ల కలకలు ఉన్న వారు వాడిన టవల్స్, కర్చీఫ్ లేదా చద్దర్లను ఇతరులు వాడకూడదని డాక్టర్ రాజలింగం హెచ్చరించారు.

అదనంగా పని చేస్తున్న సిబ్బంది

సాధారణ ఓపీ సమయం సరిపోకపోవడంతో అదనంగా వస్తున్న రోగుల కోసం సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో అదనపు సమయంలో కూడా సిబ్బంది పని చేస్తున్నారు. సోమవారం ఒక్కసారిగా రద్దీ పెరగడంతో వచ్చిన ప్రతి రోగిని చూడాలని సూపరింటెండెంట్ ఆదేశించారు. దీంతో మూసేసిన ఓపీ సేవలను మధ్యాహ్నం తిరిగి తెరిచారు.

'ఐలూ' నేత ఇస్మాయిల్ ఆకస్మిక మరణం

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో


ఫైల్

ఆలిండియా లాయర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. అప్పటివరకు స్నేహితులు, కుటుంబసభ్యులతో ఉల్లాసంగా ఉన్న ఆయన ఒక్కసారిగా గుండెనొప్పితో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. ఇస్మాయిల్ ఆకస్మిక మరణవార్త తెలియగానే 'ఐలూ' రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం ప్రకటించింది. ఆయన మరణాన్ని నమ్మలేకపోతున్నామనీ, ఇది అత్యంత బాధాకరమని ఐలూ రాష్ట్ర కార్యదర్శి కే పార్థసారధి అన్నారు. ఇటీవల నిర్వహించిన 'ఐలు' రాష్ట్ర మహాసభలకు సహకరించడంతోపాటు, ఆయన రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారని తెలిపారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా ఆయన నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని నివాళులు అర్పించారు. ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



సమాజ సేవలో ముందడుగు





నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలపై నిత్యం వెలికి తీసే ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని మాజీ కార్పొరేటర్ కే పద్మావతి దుర్గాప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం వారు నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ సమాజ సేవలో, కార్మికుల పక్షాన, నిరంతరం పోరాడుతూ, పేదల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని నవ తెలంగాణ దినపత్రిక ముందుందన్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజల సమస్యలు వెలికి తీసి ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని, రాబోయే రోజుల్లో మరింత కొత్తదనంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




సబితమ్మ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు..

బీఆర్ఎస్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువజన విభాగం ప్రధానకార్యదర్శి .కె శిశుపాల్ రెడ్డి.

నవతెలంగాణ - మీర్‌పేట్



మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అభివఅద్ధి పరుగులు తీస్తుందనిబీఆర్ఎస్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువజన విభాగం ప్రధానకార్యదర్శి కె శిశుపాల్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, ఉద్యోగులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు ప్రచురిస్తూ అధికారులకు, పాలకులకు తెలియజేసేందుకు కఅషి చేస్తున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వందల కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి ఎన్నడు లేని విధంగా అభివఅద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కారం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకురాలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల అభివఅద్ధికి పాటుపడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డినే గెలిపించాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేసినా పట్టించుకోకుండా ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందిన ప్రజా నాయకురాలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని కొనియాడారు.









Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

జర్నలిస్టుకు పాలిటిక్స్ ఎఫెక్ట్

'రాజకీయాల' కారణంగా ఉద్యోగాలు ఊస్ట్



- సగం మందికి పైగా జర్నలిస్టుల ఆందోళన
- మీడియా సంస్థలు అధికార బీజేపీకే అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని వెల్లడి
- తాజా నివేదిక సమాచారం

న్యూఢిల్లీ: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజంలో బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న జర్నలిస్టులు ఉద్యోగ పరంగా అభద్రతా భావంతో ఉంటున్నారు. రాజకీయ అభిప్రాయాలు, ఒత్తిళ్ల కారణంగా ఉద్యోగాలు కోల్పోవటంపై ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. భారతీయ మీడియా లోక్‌నీతి, సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ సర్వేలో ఈ విషయం వెల్లడైంది. దాదాపు సగం మంది జర్నలిస్టులు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తమ ఉద్యోగాలను కోల్పోతున్నారనే ఆందోళనతో వివిధ స్థాయిలలో బాధపడుతున్నారని సర్వేలో చెప్పారు. 16 శాతం మంది జర్నలిస్టులు తమ సంస్థలోని వ్యక్తులను రాజకీయ ఒరవడి కారణంగా ఉద్యోగం నుంచి నిష్క్రమించాలని కోరబడ్డారని చెప్పారు. 'ఇండియన్ మీడియా: ట్రెండ్స్ అండ్ ప్యాటర్న్స్' పేరుతో జరిపిన అధ్యయనంలో కీలకమైన అంశం ఏమిటంటే సర్వేలో పాల్గొన్న వారిలో 82 శాతం మంది తమ మీడియా సంస్థ అధికార బీజేపీకి మద్దతు ఇస్తున్నదని ప్రతిస్పందించారు.

స్వతంత్ర జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటే బీజేపీకి అనుకూలంగా ఉండే వార్తా సంస్థల సంఖ్య 89 శాతానికి పెరిగింది. ఇంగ్లిష్ న్యూస్ ప్లాట్‌ఫారమ్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులలో ఐదింట నాలుగు వంతుల మీడియా సంస్థలు సాధారణంగా బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. సగం మంది ఆంగ్ల భాషా జర్నలిస్టులు తమ రాజకీయ అభిప్రాయాల ఆధారంగా కార్యాలయంలో వివక్షను ఎదుర్కొంటున్నట్టు నివేదించారు. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు స్వతంత్ర జర్నలిస్టులలో నలుగురికి పైగా (82 శాతానికి పైగా) వార్తా ప్రసార మాధ్యమాలు సాధారణంగా కవరేజ్ విషయానికి వస్తే కొన్ని రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. ఒక వార్తా సంస్థలో పనిచేసిన వారి విషయానికి వస్తే ఈ సంఖ్య 70 శాతంగా ఉన్నది. 74 శాతం మంది సీనియర్ జర్నలిస్టులు ఒకే రాజకీయ పార్టీకే మొగ్గు చూపుతున్నారని చెప్పారు. హిందీ జర్నలిస్టుల (64 శాతం మంది) కంటే ఎక్కువ మంది ఆంగ్ల జర్నలిస్టులు (81 శాతం) వార్తా ప్రసార మాధ్యమాలు నిర్దిష్ట పార్టీకి అనుకూలంగా ఉన్నాయని విశ్వసించారు. జర్నలిస్టులు, ముఖ్యంగా ఆంగ్ల మాధ్యమంలో పనిచేస్తున్నవారు పత్రికా స్వేచ్ఛ లేకపోవడం గురించి ఆందోళన చెందుతున్నామని చెప్పారు సహజంగానే అధిక సంఖ్యలో మహిళా జర్నలిస్టులు మగవారితో పోలిస్తే లింగ-సంబంధిత వివక్షను ఎదుర్కొంటున్నట్టు తేలింది. దాదాపు పది మందిలో ఏడుగురు జర్నలిస్టులు వారి ప్రస్తుత ఉద్యోగం కారణంగా వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపినట్టు తెలిపారు. ఇది పురుషుల (66 శాతం) కంటే ఎక్కువ మంది స్త్రీలను (89 శాతం) ప్రభావితం చేస్తుందని వెల్లడించటం గమనార్హం.సర్వేలో అభిప్రాయాలను పంచుకున్న జర్నలిస్టులలో 69 శాతం మంది సోషల్ మీడియాలో ప్రసారం చేయబడిన సరికాని సమాచారం ద్వారా తప్పుదారి పట్టించే అవకాశం గురించి చాలా ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా జర్నలిస్టులు పని చేసే విధానాన్ని మరొక విధంగా ప్రమాదంలో పడేస్తుందన్నారు. టీవీ, ప్రింట్ జర్నలిస్టులతో పోలిస్తే డిజిటల్ జర్నలిస్టులు ఆన్‌లైన్ వేధింపుల రేట్లు ఎక్కువగా ఎదుర్కొంటున్నారని తేలింది. అలాగే, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో గోప్యతకు సంబంధించి ఐదింట రెండు వంతుల మంది జర్నలిస్టులు అధిక స్థాయిలో అభద్రతను వ్యక్తం చేస్తున్నారని వెల్లడైంది. భారతీయ వార్తా మాధ్యమాలలో మహిళలు, గ్రామీణ ప్రాంతాలు, రైతులు, ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, పేదలు వంటి అణగారిన వర్గాలపై తగిన దృష్టి లేదని జర్నలిస్టులు భావిస్తున్నారని నివేదిక పేర్కొన్నది. "అంతేకాకుండా, సర్వేలో పాల్గొన్న జర్నలిస్టులలో సగానికి పైగా తమ న్యూస్ మీడియా ఉద్యోగాలను పూర్తిగా విడిచిపెట్టి మరేదైనా కొనసాగించాలని ఆలోచిస్తున్నారనే వాస్తవం ఆందోళన కలిగిస్తుంది. ఇది వృత్తి పట్ల లోతైన అసంతృప్తిని సూచిస్తున్నది. అంతర్లీన కారణాల గురించి ప్రశ్నలను లేవనెత్తుతున్నది"అని నివేదిక వివరించింది.

ఐఐపీఎస్ చీఫ్ సస్పెండ్‌పై ప్రతిపక్షాలు ఆగ్రహం

- కేంద్రం తీరుపై విమర్శలు

న్యూఢిల్లీ : ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్(ఐఐపీఎస్) డైరెక్టర్ కె.ఎస్ జేమ్స్‌ను కేంద్రం సస్పెండ్ చేయడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. మోడీ సర్కారు తీరును తప్పుబట్టాయి. మోడీ ప్రభుత్వం తన సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండని వారితో కలిసి పనిచేయదని ఆరోపించాయి. జేమ్స్ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలకు పాల్పడినట్టు పేర్కొంటూ మోడీ సర్కారు అతనిని సస్పెండ్ చేసింది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ నిర్వహించిన సర్వేలలో వెల్లడైన కొన్ని డేటా సెట్‌ల గురించి తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం జేమ్స్‌ను రాజీనామా చేయమని కోరిన తర్వాత సస్పెన్షన్ ఆర్డర్ వచ్చిందని సంస్థలోని అధికారి ఒకరు వెల్లడించారు.అయితే జేమ్స్ తన రాజీనామాను సమర్పించేందుకు నిరాకరించటం గమనార్హం. కేంద్రం ఈ విధంగా దురదృష్టకరమనీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జైరామ్ రమేష్ అన్నారు. "జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్ఎఫ్‌హెచ్ఎస్)-5 కొన్ని ఫలితాలపై మోడీ ప్రభుత్వం అసంతృప్తిగా ఉన్నది. ఈ ఏడాది జూన్ 2023లో ప్రారంభం కావాల్సి ఉన్న ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6ను కేంద్రం నిరవధికంగా నిలిపివేయాలని కోరుకునే అవకాశం ఉన్నది" అని ఆయన తెలిపారు.

క్రాస్ ఎగ్జామినేషన్‌కు బండి సంజయ్

- గంగుల ఎన్నికపై కేసులో ఉత్తర్వులు

నవతెలంగాణ -హైదరాబాద్

మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక చెల్లదంటూ హై కోర్టులో బీజేపీ నాయకుడు బండి సంజయ్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ ఆగస్టు 21కి వాయిదా పడింది. ఈ నెల 12 నుంచి 17 వరకు ఆరు రోజులపాటు బండి సంజయ్‌ను కోర్టు కమిషనర్ క్రాస్ ఎగ్జామ్ చేయాలంది. గతంలోనే క్రాస్ ఎగ్జామ్ చేయాలని హైకోర్టు నిర్ణయిస్తే.. ఎంపీగా ఉన్నందున పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావాలని బండి సంజయ్ చెప్పడంతో ఇప్పుడు ఆ తేదీలను నిర్ణయిం చింది. ఈ మేరకు జస్టిస్ సీహెచ్ సుమలత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి శైలజతో ఏర్పాటు చేసిన అడ్వకేట్ కమిషన్ క్రాస్ ఎగ్జామ్ చేయాలనీ, దాని రిపోర్టును సమర్పించాలని కమిషన్‌ను ఆదేశించారు. తదుపరి విచారణ ఆగస్ట్ 21కు వాయిదా వేశారు.

శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికపై కేసు 7కి వాయిదా

రాష్ట్ర మంత్రి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ ఎన్నికల పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్ రాఘవేంద్రరాజు చేస్తున్న ఆరోపణలకు సాక్షులు, సాక్ష్యాలు సమర్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అదే మాదిరిగా 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు శ్రీనివాస్‌గౌడ్ వేసిన అఫిడవిట్లను పరిశీ లించి విచారణ చేస్తామంది. విచారణను ఆగస్టు 7కి వాయిదా వేస్తూ జస్టిస్ ఎం. లక్ష్మణ్ ఆదేశాలు జారీ చేశారు. ఆస్తులు, అప్పుల గురించి ఎలక్షన్ అఫిడవిట్‌లో అ సమగ్రంగా ఇచ్చారనీ, శ్రీనివాస్‌గౌడ్ తన భార్య పేరిట ఉన్న సాగు భూములు, బ్యాంకు లావాదేవీలు సమర్పించలేదనీ, ఒకసారి ఎలక్షన్ అఫిడవిట్ దాఖలు చేశాక రూల్స్‌కు వ్యతిరేకంగా దానిని వాపస్ తీసుకుని మళ్లీ ఇచ్చారని పిటిషన్ లో పేర్కొన్నారు.

నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీని స్థాపించండి

- గ్లోబల్ లాజిక్ సంస్థను కోరిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో ప్రారంభం కానున్న నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీని స్థాపించాలంటూ అంతర్జాతీయంగా పేరొందిన ప్రముఖ హిటాచీ గ్రూపు సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. సోమవారం కవితతో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గురు కమకొలను, కంటెంట్ ఇంజినీరింగ్ విభాగం వైస్ ప్రసిడెంట్ కృష్ణ మోహన్ వీరవల్లి హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, షకీల్ పాల్గొన్నారు. కవిత విజ్ఞప్తిని పరిగణించిన ఆ కంపెనీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. నిజామాబాద్ ఐటీ హబ్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. అక్కడి రవాణా, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలతోపాటు శాంతి భద్రతల గురించి కంపెనీ ప్రతినిధులకు కవిత వివరించారు. రవాణా సౌకర్యం విషయంలో ఆర్టీసీ బస్సులను ఐటీ హబ్ వరకు వేయించడానికి కృషి చేస్తానని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో తాము కల్పించే ఉద్యోగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కంపెనీని తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు. మంగళవారం నాడు కంపెనీ ప్రతినిధులు నిజామాబాద్ ఐటీ హబ్‌ను సందర్శించనున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ లాజిక్ సంస్థకు హైదరాబాద్‌లో రెండు ప్రాంగణాలున్నాయి. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్‌లో ఉన్న ఆ కంపెనీలో దాదాపు మూడు వేల మంది పనిచేస్తున్నారు.

కేజీబీవీ సిబ్బందికి టైంస్కేల్ వర్తింపచేయండి

- మంత్రి సబితకు పీఆర్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న సిబ్బందికి టైం స్కేల్ వర్తింపచేయాలని పీఆర్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కేజీబీవీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి మోడల్ స్కూల్ హాస్టల్ అదనపు బాధ్యతలను త్వరలోనే తొలగిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కేజీబీవీల్లో కేర్‌టేకర్లను నియమిస్తామనీ, ఫైనాన్షియల్ గైడ్‌లైన్స్‌ను సవరిస్తామనీ, బియ్యం నేరుగా పాఠశాలకు సరఫరా చేస్తామనీ, ప్రత్యేక అధికారిని పేరును ప్రిన్సిపాల్‌గా మారుస్తూ త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని వివరించారని పేర్కొన్నారు. మినిమం టైం స్కేల్ వర్తింపు విషయంలో అదనపు బడ్జెట్ వివరాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రతినిధులు ఝాన్సీ, మాధవి, సబిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథలో.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు డిమాండ్
- భువనగిరి ఎస్ఈ కార్యాలయం ముట్టడి
- నల్లగొండ కలెక్టరేట్ వద్ద మహాధర్నా



నవతెలంగాణ -భువనగిరి/ నల్లగొండ కలెక్టరేట్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, టార్చ్‌లైట్, హెల్మెట్ ఇవ్వాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం ముట్టడి, నల్లగొండ కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేశారు. భువనగిరిలో వంగూరి రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడారు. కార్మికులకు రూ.9924 మాత్రమే వేతనం ఇస్తున్నారని, కానీ జీఓ నెం.60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్‌కి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తూ అనాజిపురం, బొమ్మలరామారంలో కార్మికులు పాము కాటుకు గురై చావు అంచుదాక వెళ్లి వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను తదితరులు పాల్గొన్నారు. నలగొండ జిల్లాలో ఎనిమిది రోజులు రిలే నిరాహార దీక్షలు చేసిన మిషన్ భగీరథ కార్మికులు పెద్దఎత్తున కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేశారు. మిషన్ భగీరథ కార్యాలయం నుంచి కార్మికులు కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 మంది కార్మికులు 18 ఏండ్ల నుంచి పని చేస్తున్నా కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్టు ఏజెన్సీలు కార్మికులను మోసం చేస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ రంగంలో ఏజెన్సీలు టెండర్స్‌లో పేర్కొన్న వేతనాలు అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నాయని చెప్పారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలు రాఘవ, జీవీపీఆర్‌లో ఆరు మాసాలుగా వేతనాలు పెండింగ్‌లో పెట్టి కార్మికులను పస్తులు ఉంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారాంతపు సెలవులు, గుర్తింపు కార్డులు, జాతీయ సెలవులు, పండుగ సెలవులు అమలు చేయకుండా చట్టబద్ధ హక్కులను కాలరాస్తున్నారన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ రంగంలో 2021 పీఆర్సీ ప్రకారం 30 శాతం వేతనాలు పెంచి అమలు చేయడం లేదని తెలిపారు. ప్రస్తుతం కార్మికులకు కాంట్రాక్టు ఏజెన్సీలు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నాయని చెప్పారు. కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు బి.నరసింహ, మిషన్ భగీరథ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ జంజరాల శ్రీనివాస్, కో చైర్మెన్లు టి.కృష్ణ, బత్తుల వెంకటేశం, కార్యదర్శులు కుడుతాల సైదులు, మహమ్మద్ జానీ, ఎన్.శ్రీనివాసులు, ఉయ్యాల మురళి పాల్గొన్నారు.

వాల్‌మార్ట్‌కు ఫ్లిప్‌కార్ట్‌లోని మరిన్ని వాటాలు..!

- టైగర్ గ్లోబల్ వాటాలు స్వాధీనం



న్యూఢిల్లీ : ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లోని మరిన్ని వాటాలను వాల్‌మార్ట్ స్వాధీనం చేసుకుందని సమాచారం. ఆ సంస్థలోని టైగర్ గ్లోబల్ నుంచి దాదాపు రూ.11 వేల కోట్ల పైగా విలువ చేసే వాటాలను వాల్‌మార్ట్ స్వాధీనం చేసుకోవడానికి ఒప్పందం చేసుకుందని వాల్‌స్ట్రీట్ ఓ కథనంలో వెల్లడించింది. తాజా ఒప్పందంలో ఫ్లిప్‌కార్ట్ విలువను 35 బిలియన్ డాలర్లుగా లెక్కించారు. 2021లో వాల్‌మార్ట్, ఇతర ఇన్వెస్టర్లు తమ వాటాలను సాఫ్ట్‌బ్యాంక్‌కు విక్రయించే సమయంలో ఫ్లిప్‌కార్ట్ విలువను 38 బిలియన్ డాలర్లుగా పేర్కొన్నారు. 2009లో టైగర్ గ్లోబల్ తొలి సారి ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు పెట్టింది. 2018లో వాల్‌మార్ట్ 16 బిలియన్ డాలర్లు వెచ్చించి ఫ్లిప్‌కార్ట్‌లో 77 శాతం వాటాలను దక్కించుకుంది. తాజాగా కొనుగోలు చేసిన వాటా మొత్తం తెలియాల్సి ఉంది.

టెలిఫోటో కెమెరాతో ఒప్పో రెనో10 5జీ



హైదరాబాద్ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీదారు ఒప్పో కొత్తగా మార్కెట్లోకి ఒప్పో రెనో10 5జీని విడుదల చేసినట్టు తెలిపింది. దీన్ని పొట్రెయిట్ ఫోటోగ్రఫీకి కొత్త నిర్వచనం ఇచ్చేలా టెలిఫోటో కెమెరాతో డిజైన్ చేసినట్టు ఒప్పో ఇండియా ప్రొడక్ట్ మార్కెటింగ్ లీడ్ కరణ్ దువా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఒప్పో రెనో10 5జీని కరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 8జీబీ, 256జీబీ ర్యామ్ కలిగిన దీని ధరను 32,999గా నిర్ణయించినట్లు వెల్లడించారు. 64 ఎంపి ఒవి64 అల్ట్రా క్లియర్ మెయిన్ కెమెరా, 32 ఎంపి ఐఎంఎక్స్709 టెలిఫోటో పొట్రాయిట్ కెమెరా, 8ఎంపి కెమెరాలతో సహా సెల్ఫీ కోసం 32 ఎంపి ఒవి32సి అల్ట్రా క్లియర్ కెమెరాతో విడుదల చేశామన్నారు. 5000 ఎంఎహెచ్ బ్యాటరీ కలిగిన ఈ ఫోన్ 47 నిమిషాల్లోనే ఫుల్ చార్జింగ్ అవుతుందన్నారు.

గెయిల్‌కు రూ.1,414 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ: దేశంలో దిగ్గజ గ్యాస్ సరఫరా సంస్థ గెయిల్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ.1,412 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలోని రూ.2,915 కోట్ల లాభాలతో పోల్చితే.. 52 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన క్యూ1లో సంస్థ రెవెన్యూ రూ.32,227 కోట్లుగా చోటు చేసుకుంది. 2022 జూన్ త్రైమాసికంలో రూ.35,572 కోట్ల రెవెన్యూ ఆర్జించింది.

కేంద్రానికి ఐడీబీఐ బ్యాంక్ భారీ డివిడెండ్



న్యూఢిల్లీ : ఎల్ఐసీ, ప్రభుత్వ రంగంలోని ఐడీబీఐ బ్యాంక్ కేంద్రానికి భారీ డివిడెండ్‌ను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)కు గాను రూ.488.98 కోట్ల విలువ చేసే చెక్కును ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆ బ్యాంక్ ఎండీ, సీఈఓ రాకేష్ శర్మ ఇతర ఉన్నతాధికారులు అందజేశారు.

ఐదేండ్లలో 96వేల కంపెనీల మూత

న్యూఢిల్లీ : దేశంలో గడిచిన ఐదేండ్లలో దాదాపు లక్ష కంపెనీలు తమ కార్యకలాపాలను మూసివేసుకున్నాయి. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. 2018 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు 96,261 కంపెనీలు స్వచ్ఛందంగా నిష్క్రమించాయి. ఆర్థికంగా సరైన మద్దతు లభించకపోవడం, వస్తు ఉత్పత్తులకు డిమాండ్ పడిపోవడం తదితర కారణలు. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీల స్వచ్ఛంద నిష్క్రమణ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సీపీఏసీఈ)ని ఏర్పాటు చేసింది.

ఎల్ఐసీ ఎంఎఫ్ చేతికి ఐడీబీఐ ఎంఎఫ్

- పూర్తయిన స్వాధీన ప్రక్రియా
- పలు పథకాల విలీనం

LIC MUTUAL FUND

హైదరాబాద్ : ఐడీబీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థను దిగ్గజ ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ స్వాధీనం చేసుకుంది. దీనికి సంబంధించిన విలీన ప్రక్రియ జులై 29న పూర్తయ్యిందని ఎల్ఐసీ ఎంఎఫ్ సోమవారం వెల్లడించింది. దీంతో మ్యూచువల్ ఫండ్ పథకాలను మరింత విస్తరించడానికి వీలు దక్కిందని తెలిపింది. వృద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమలో అవకాశాలను ఒడిసిపట్టడంలో రెండు సంస్థల సమ్మిళిత బలం ఎల్ఐసీ ఎంఎఫ్‌కి సహాయపడతాయని తెలిపింది. అదే విధంగా పెట్టుబడిదారులు, పంపిణీ భాగస్వాముల విలువను పెంచనున్నాయని పేర్కొంది. 2023 జూన్ 30 నాటికి ఎల్ఐసీ ఎంఎఫ్ ఎయుఎం రూ.18,400 కోట్లు, ఐడీబీఐ ఎంఎఫ్ ఎయుఎం రూ.3,650 కోట్లుగా ఉంది. విలీనం పూర్తయిన తర్వాత ఐడీబీఐ ఎంఎఫ్‌లోని 20 పథకాల్లోని 10 ప్లాన్లు ఎల్ఐసీ ఎంఎఫ్‌ల్లోని ఫీచర్లతోనే ఉన్నాయని వాటిని విలీనం చేయనున్నారు. మరో 10 పాలసీలను ఎల్ఐసీ ఎంఎఫ్ కొనసాగించనుంది. ఇకపై మొత్తం ఎల్ఐసీ ఎంఎఫ్‌లో 38 స్కీములు అందుబాటులో ఉండనున్నాయని ఆ సంస్థ వెల్లడించింది. "భారతదేశంలోని కీలక మార్కెట్‌లలో పెట్టుబడి అవసరాలను తీర్చడానికి విభిన్నమైన మ్యూచువల్ ఫండ్ హౌస్‌గా సేవలందించేలా మా సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కృషి చేస్తున్న క్రమంలో ఇది మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్, గోల్డ్ ఫండ్, పాసివ్ ఫండ్ సెగ్మెంట్‌లు మొదలైన వాటిలో మా స్కీమ్ ఆఫర్‌లను విస్తృతం చేయాలనే మా లక్ష్యాన్ని ఈ విలీనం తీర్చనుంది. ఈ విలీనం విస్తృత శ్రేణి మార్కెట్‌లో చేరుకునేందుకు తోడ్పడనున్నాయి. అభివృద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమలో మరిన్ని అవకాశాలను ఒడిసి పట్టడంలో, పెట్టుబడిదారులు, పంపిణీ భాగస్వాముల కోసం విలువను పెంచడంలో మా సంయుక్త బలం మాకు సహాయపడుతుంది." అని ఎల్ఐసీ ఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ టి ఎస్ రామకృష్ణన్ అన్నారు.

రైలు ప్రమాదంలో ట్రాన్స్‌జెండర్ మృతి

జనగాం: రైలు నుంచి జారి పడి ఓ ట్రాన్స్‌జెండర్ దుర్మరణం చెందిన సంఘటన రఘునాథపల్లి రైల్వేస్టేషన్‌లో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సంగెం మండలం ఎల్గూరుస్టేషన్ తూర్పుతండాకు చెందిన ట్రాన్స్‌జెండర్ బాదావత్ అనిల్ అలియాస్ దివ్య (25) సికింద్రాబాద్ నుంచి శాతవాహన రైలులో కాజీపేటకు వస్తుంది. దివ్య రఘునాథపల్లి రైల్వేస్టేషన్ రెండోప్లాట్‌ఫాంపై చేరుకోగానే నెమ్మదిగా రైలు వెళ్తున్న క్రమంలో కిందికి దిగబోతూ ప్రమాదవశాత్తు కాలుజారి రై లు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అదే రైలులో ప్రయాణిస్తున్న మృతుడి స్వగ్రామానికి చెందిన బాలు అతని తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ ఘటనపై రైల్వేపోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాశ్మీర్ లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు

జమ్మూ. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'తేజస్' యుద్ధవిమానాలను తాజాగా భారత వైమానిక దళం జమ్మూకాశ్మీర్‌కు తరలించింది. పాకిస్థాన్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఈ ప్రాంతంలోని లోయల్లో గగనవిహార అనుభవాన్ని పైలట్లు పెంచుకునేలా చూడటానికి దీన్ని చేపట్టినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం విస్తృత స్థాయిలో ఈ యుద్ధవిమానాలు నింగిలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని వివరించాయి. జమ్మూ కాశ్మీర్‌లో భారత వైమానిక దళానికి అనేక స్థావరాలున్నాయి. చైనా, పాక్‌లను ఎదుర్కోవడానికి ఇవి చాలా కీలకం కానున్నాయి. జమ్మూకాశ్మీర్‌లోనే కాకుండా లడ్డాక్‌కూ భారత వైమానిక దళం యుద్ధ విమానాలను తరలిస్తోంది. అక్కడి ప్రత్యేక భౌగోళిక పరిస్థితుల్లో గగనవిహార అనుభవాన్ని ఈ యుద్ధవిమానాల పైలట్లు గడించడం దీని ఉద్దేశం. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చెందిన తేజస్‌కు వైమానిక దళం ఎంతో ప్రాధాన్యతనిస్తోంది.

మంచినీళ్లు అడిగిన వికలాంగుడిపై జవాన్ల దాడి

లక్నో : దాహం తీర్చుకునేందుకు మంచి నీళ్లు అడిగిన ఓ వికలాంగుడ్ని ఇద్దరు జవాన్లు చితక బాదిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని దేవరీయా ప్రాంతంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే, 2016లో జరిగిన ఓ రైలు ప్రమాదంలో సచిన్ అనే వ్యక్తి తన రెండు కాళ్లూ కోల్పోయాడు. ప్రస్తుతం అతడు స్థానిక రెస్టారెంట్‌లో డెలివరీబాయ్‌గా జీవనం సాగిస్తున్నాడు. కాగా, తన వాహనంపై ఇంటికి బయలుదేరిన అతడికి రోడ్డు మీద ఓ తాబేలు కనిపించింది. అతడు దాన్ని తీసుకుని ఆలయ సమీపంలోని కొలనులో విడిచిపెట్టాడు. ఆ తరువాత అక్కడ కనిపించిన ఇద్దరు ప్రాంతీయ రక్షక్ జవాన్లను మంచినీళ్లు అడిగాడు. ఈ మాత్రానికే వారు రెచ్చిపోయి అతడిని చితక్కొట్టారు. సమీపంలోని ఓ వ్యక్తి ఈ ఉదంతాన్ని రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టడంతో ఇది వైరల్‌గా మారింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో వారు రంగంలోకి దిగారు. నిందితులను రాజేంద్ర మణి, అభిషేక్ సింగ్‌గా గుర్తించారు. వారిని విధుల నుంచి తొలగించినట్టు జిల్లా ఎస్పీ మీడియాకు తెలిపారు.

తిరుచ్చి ఎయిర్‌పోర్టులో 47 కొండచిలువలు స్వాధీనం

చెన్నై: తమిళనాడులోని తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి వద్ద భారీ సంఖ్యలో సర్పాలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కౌలలంపూర్ నుంచి మహమ్మద్ మొయినుద్దీన్ అనే ప్రయాణికుడు తిరుచ్చి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. మొయినుద్దీన్‌ను అనుమానాస్పదంగా కనిపించడంతో.. అతని లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. అతని వద్ద 47 కొండచిలువలు ఉన్నట్లు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఎయిర్‌పోర్టుకు చేరుకుని 47 కొండచిలువలను స్వాధీనం చేసుకున్నారు. మళ్లీ ఈ కొండచిలువలను మలేషియా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మొయినుద్దీన్‌ను విచారిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రూ.21లక్షల టమాటా లోడ్ లారీ మిస్సింగ్

- జైపూర్‌లో ఘటన

జైపూర్ : టమాటాలు ప్రస్తుతం బంగారమయ్యాయి. అందుకు కారణం భారీగా ధరలు పెరగడమే. ప్రస్తుతం మార్కెట్ లో కిలో టమాటా ధర రూ.200 పైనే పలుకుతోంది. దీంతో సామాన్యులు కొనాలంటేనే జంకుతున్నారు. అయితే, టమాటా రైతులు మాత్రం కాసులు పోసుకుంటున్నారు. ఏకంగా రాత్రికి రాత్రే కోటీశ్వరులైపోతున్నారు. అదే సమయంలో చాలా చోట్ల టమాటాలను కొందరు దొంగతనం చేస్తున్న ఘటనలూ చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రూ.21 లక్షల విలువైన టమాటాలతో వెళ్తున్న ఓ లారీ మిస్సైంది. ముగ్గురు వ్యాపారులు రూ.21లక్షల విలువైన 735 టమాటా బాక్సులను కొనుగోలు చేశారు. 15 కిలోల బరువున్న ఈ ఒక్కో టమాటా బాక్సును రూ.2 వేల నుంచి రూ.2,150కి కొనుగోలు చేశారు. వాటిని జులై 27వ తేదీన మధ్యాహ్నం సమయంలో లోడ్ చేసి.. రాజస్థాన్ రాష్ట్రంలోని కోలార్ నుంచి జైపూర్ కు తరలించారు. ఇందుకోసం ప్రయివేటు రవాణాను వినియోగించారు. లారీ డ్రైవర్ ఫోన్ నంబర్ ఇతర వివరాలను తీసుకున్నారు. ఈ ట్రక్కు శనివారం రాత్రి 11 గంటలకంతా జైపూర్ కు చేరుకోవాల్సి ఉంది. అయితే కోలార్ నుంచి బయల్దేరిన తర్వాత శనివారం ఉదయం వరకూ వ్యాపారులతో టచ్ లో ఉన్న డ్రైవర్.. మధ్యాహ్నం తర్వాత ఆచూకీ లేకుండా పోయాడు. ట్రక్కుకు అమర్చిన జీపీఎస్ ట్రాకర్ లో కూడా ఎలాంటి మార్పు కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన వ్యాపారులు వెంటనే కోలార్ పోలీసులను ఆశ్రయించారు. వ్యాపారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనపై విచారణ చేపడుతున్నారు.

హెరాయిన్ తరలిస్తున్న పాక్ డ్రోన్ పట్టివేత

ఖేమ్‌కరన్: పంజాబ్‌లో సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ జవాన్లు.. పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్‌ను పట్టుకున్నారు. ఆ డ్రోన్ ద్వారా సుమారు మూడు కిలోల హెరాయిన్‌ను సరఫరా చేస్తున్నారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌తో పాటు పంజాబ్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. టార్న్ తరన్ జిల్లాలోని ఖేమ్‌కరన్ గ్రామంలో పోలీసులు ఆ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పంట పొలాల్లో డ్రోన్‌ను సీజ్ చేశారు. ఎల్లో రంగు టేప్ చుట్టి డ్రోన్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఇటీవల పంజాబ్‌లో పాక్ నుంచి వస్తున్న అనేక డ్రోన్లను జవాన్లు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

వరదలకు 6 వేల ఎకరాలు నీట మునక

- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

హైదరాబాద్ : భారీ వర్షాలు, వరదలతో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం కంట్రోల్ రూమ్స్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని, గత విచారణలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా గోదావరి పరీవాహక ప్రాంతంలో ఇప్పటివరకు ఏం సహాయక చర్యలు చేపట్టారో చెప్పాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదిక సమర్పించింది. వరదలకు 41 మంది చనిపోయారని, 5 ఇండ్లు పాక్షికంగా, 250 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పింది. ఆరు వేల ఎకరాల్లో పంట భూములు నీట మునిగాయని, సర్వే తర్వాతే పంట నష్టం తెలుస్తుందని చెప్పింది. సర్వే జరుగుతోందని, రిపోర్టు వచ్చాక అర్హులైన బాధితులను ఆదుకుంటామని స్పష్టం చేసింది.జాతీయ విపత్తుల నిర్వహణ చట్టం కింద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలేదంటూ డాక్టర్ చెరుకు సుధాకర్ 2020లో దాఖలు చేసిన పిల్‌లో అత్యవసర మధ్యంత పిటిషన్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ ఆలోక్ రాదే, జస్టిస్ టి.వినోద్ కుమార్ లతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం విచారించింది.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,280	▲ 100
22 క్యారెట్లు	- 55,250	▲ 100
కిలో వెండి	- 80,000	▲ 0



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 108
రిటైల్ (లైవ్)	రూ. 130
స్కిన్‌తో	రూ. 189
స్కిన్‌లెస్	రూ. 215

లచ్చీరాంనాయక్ సేవలు మరువలేనివి..
- కమ్యూనిస్టుల పోరాట ఫలితాలే నేటి సంక్షేమ ఫలాలు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-మద్దిరాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు బానోత్ లచ్చీరాంనాయక్ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, నేటి యువతరానికి ఆయన జీవితం స్ఫూర్తి అని కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం చౌళ్లతండాలో సోమవారం బానోత్ లచ్చీరాం సంతాప సభలో ఆయన మాట్లాడారు. నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తుంగతుర్తి ప్రాంతం ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పారు. దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిగిన ప్రాంతం తుంగతుర్తి నియోజకవర్గమని, ఈ ప్రాంతంలో ఏ చెట్టును, పుట్టను అడిగినా అమరవీరుల త్యాగాలు గుర్తు చేస్తాయని అన్నారు. దొరల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి, మల్లుస్వరాజ్యం కలిసి నడిచిన ఈ ప్రాంత ఎర్రమందారం బానోతు లచ్చీరాంనాయక్ అన్నారు. నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టిన ఆయన చివరి వరకు నీతి, నిజాయితీగా ప్రజల కోసం పని చేశారని చెప్పారు. శత్రువుల నుంచి పార్టీ కార్యకర్తలను కాపాడేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కర్రసాము నేర్పి సాయుధులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

సావిత్రీబాయి పూలేపై
అవాకులు...చవాకులు
- కించపరిచేలా వ్యాసాలు
- రెండు వెబ్‌సైట్లపై కేసులు

ముంబయి : భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి సావిత్రీబాయి పూలేకు దురుద్దేశాలు ఆపాదిస్తూ ఇండియా టేల్స్, హిందూ పోస్ట్ వెబ్‌సైట్లలో ప్రచురితమైన అభ్యంతరకరమైన, అడ్డగోలు వ్యాసాలపై ముంబయిలో తీవ్ర నిరసన ధ్వనులు వినిపిస్తున్నాయి. 'సావిత్రీబాయి పూలేకు ముందు గుర్తింపు లేని హిందూ మహిళా ఉపాధ్యాయులు' అనే పేరుతో ప్రచురితమైన వ్యాసాలలో...ఆమె పాఠశాల బ్రిటన్ మిషనరీల స్పాన్సర్‌షిప్ పొందిందని ఆరోపించారు. తద్వారా ఆమె వ్యక్తిత్వాన్ని కించపరిచారు. బ్రిటీష్ పాలకులు తమ సైనికుల లైంగిక అవసరాల కోసం భారతీయ మహిళలను వినియోగించారని కూడా ఆ వ్యాసాలలో అవాకులు చవాకులు పేల్చారు. అసలు సావిత్రీబాయి పూలే భారత దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలేనా అని హిందూ పోస్ట్ జనవరి ఐదవ తేదీన ప్రచురించిన వ్యాసంలో అనుమానం వ్యక్తం చేసింది. వాస్తవానికి బెంగాలీ హిందూ వితంతువు అయిన హోతీ విద్యాలంకర్ దేశంలోనే తొలి మహిళా అధ్యాపకురాలని ఆ వెబ్‌సైట్ తెలిపింది. సంస్కృత కవిత్వం, న్యాయ శాస్త్రం, గణితం, ఆయుర్వేదంలో ఆమె గొప్ప పండితురాలని కీర్తించింది. అదే సమయంలో సావిత్రీబాయి పూలే బ్రిటీష్ వలసవాద పాలనను, క్రైస్తవాన్ని కీర్తిస్తూ కవితలు రాశారని ఆరోపించింది. ఈ వ్యాసాలపై ఎన్సీపీకి చెందిన సీనియర్ నేతలు, అనేక సామాజిక సంస్థలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. వెబ్‌సైట్ల పైన, వ్యాసాలు రాసిన రచయితల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. అయినప్పటికీ మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు.



(ఫైల్)

దీంతో జాప్యాన్ని నిరసిస్తూ గత నెల 27న మరోసారి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో మహారాష్ట్ర హోం మంత్రి, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ శాసనసభలో స్పందిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యాసాలు రాసిన వారిని గుర్తించేందుకు పోలీసులు ట్విటర్ ఇండియాను సంప్రదిస్తు న్నారని చెప్పారు. ట్విటర్, వెబ్‌సైట్ల పైన కేసులు కూడా నమోదు చేశామని తెలిపారు. బాధ్యులను గుర్తించిన వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు సభ నుండ వాకౌట్ చేశారు. మోడీ ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీపై వెంటనే చర్యలు తీసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు దోషులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. కాగా సావిత్రీ బాయి పూలేపై ప్రచురించిన వ్యాసాన్ని తొలగించామని ఇండియా టేల్స్ వివరణ ఇచ్చింది. మరోవైపు ఇండియా టేల్స్, హిందూ పోస్ట్, ట్విటర్ ఇండియాలపై ఆజాద్ మైదాన్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఇప్పటి వరకూ ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

వృత్తిదారులకు రూ.లక్ష సహకారమందించాలి
నిధుల పెంపుపై అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటన చేయాలి : తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య



హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద నిరసన

నవతెలంగాణ-సిటీబ్యూరో

కులవృత్తుల ఆర్థిక పథకం దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని, అర్హత కలిగిన వృత్తిదారులకు తక్షణమే రూ.లక్ష ఆర్థిక సహకారం అందించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్‌కు, బీసీ అభివృద్ధి అధికారి ఆశన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ.. జీవో 5 ప్రకారం కులవృత్తుల ఆర్థిక సహకారం పథకం కింద అందిన ఆన్‌లైన్ దరఖాస్తులను గ్రేటర్ హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ ద్వారా వెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. నెల రోజులు గడుస్తున్నా పాతబస్తీలోని చార్మినార్, యాకుత్‌పూర, చాంద్రాయణగుట్ట, మలక్‌పేట్, నాంపల్లి ఏరియాలో జీహెచ్ఎంసీ అధికారులు వెరిఫికేషన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా వెరిఫికేషన్ పూర్తయిన లబ్దిదారులకు వెంటనే లక్ష రూపాయల చెక్కు అందించాలని డిమా ండ్ చేశారు. తమ అనుచరులకే లబ్ది చేకూర్చేలా స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరే టర్లు, ఇతర ప్రజాప్రతినిధుల జోక్యం పెరిగిం దని, అలాకాకుండా అర్హత కలిగిన వృత్తిదారులకు, పేదలకు ఈ పథకం వర్తించే విధంగా అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కులవృత్తుల ఆర్థిక పథకం (బీసీ బంధు) నిధుల పెంపుపై ఆగస్టు 3 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశంలో ప్రకటన చేయాలని కోరారు.

టీఆర్‌వీఎస్ గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.బాలకృష్ణ మాట్లాడుతూ.. ఇండ్లు, ఇంటి స్థలాలు లేని వృత్తిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ ఆస్ప త్రులు, పోలీస్ శాఖలో కులవృత్తి కాంట్రాక్ట్‌ను స్థానిక సొసైటీలకు ఇచ్చేవిధంగా గైడ్‌లైన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు పి.రాములు, జిల్లా ఉపాధ్యక్షులు పి.సంజీవ జిల్లా కమిటీ సభ్యులు జి.వెంకటేష్, కె.శ్రీనివాస్, పి.రజిత, టి.హేమలత, టి.మల్లికార్జున్, ఆర్.బాబు, ఎస్.బాలేష్, ఎన్.బాబు సూరిబాబు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా కొప్పు పద్మ
- జిల్లా ఉపాధ్యక్షులుగా బైరి వినోద్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ జిల్లా మత్స్య, పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా కొప్పు పద్మ, ఉపాధ్యక్షులుగా బైరి వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని మత్స్యశాఖ రాష్ట్ర కార్యాలయం వద్ద తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం(టీఎమ్‌కేఎమ్‌కేఎస్) రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎమ్‌కేఎమ్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన పాలక వర్గం రాబోయే ఐదేండ్ల కాలంలో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. చేపల మార్కెటింగ్, ఫిష్‌ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేసి మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కోటి మంది ప్రజలకు పౌష్టికాహారమైన చేపలు మార్కెటింగ్‌లో అధునాతన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎన్నికైన పాలక వర్గం మత్స్యకారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ అభినందన సభలో నూతన డైరెక్టర్లు కర్రెల్లి లలిత, ముఠ దశరథ, పి. నాగమణి, మెట్టు విజయ లక్ష్మీ, కట్ట లింగం, ఎ.సుదా రాణి, కె.అరుణ, పి.వరలక్ష్మి, సంఘం నాయకులు అర్వపల్లి. శ్రీరాములు, గుడిపల్లి. కనకతార, చంద్రి, పుష్పా, బక్కి బాలమణి, రాజమణి, కె.శశిరేఖ పాల్గొన్నారు.

శాసన సభ సమావేశాలు
30 రోజులు నడపాలి : రఘునందన్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసన సభలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమావేశాలను 30 రోజుల పాటు నిర్వహించాలని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తామని చెప్పారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్‌రావును హోంగార్డులు కలిశారు. తమ సమస్యలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడారు. కిరణ్ కుమార్ రెడ్డి శిష్యుడు కిషన్‌రెడ్డి అంటూ వస్తున్న వార్తలకు కౌంటర్ ఇస్తూ కేసీఆర్ సంజయ్‌గాంధీకి శిష్యుడు కాదా? అని ప్రశ్నించారు. నేర్చుకునేటప్పుడు ఎవరు ఎవరికైన శిష్యుడిగా ఉండొచ్చన్నారు. ఇక్కడ పనిచేయనోళ్లు మహారాష్ట్రలో ఏం చేస్తరు? అని నిలదీశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రజా సమస్యలు చర్చించే శాసన సభను నెల రోజులు నడపకపోవడం దురదృష్టకరమన్నారు. మంద బలం ఉంది కదా? 30 రోజులు సభ నడపలేరా? అని ప్రశ్నించారు. రైతులు, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని రంగాల వారినీ బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. హైదరాబాద్ లో అమ్మిన భూములు ఎంత? దాని విలువ ఎంత? ఆ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారు ? అనే అంశంపై చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు.

కేవీకే కి అనుసందానంగా హార్టికల్చర్ డిగ్రీ కాలేజి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహబూబాబాద్ జిల్లా మాల్యాల గ్రామంలోని కృషి విజ్ఞాన్ కేంద్రం(కేవీకే)కి అనుసంధానంగా హార్టికల్చర్ డిగ్రీ కాలేజీ మంజూరు అయింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సీఎం కేసీఆర్‌ను కలిసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ....రాష్ట్రంలోనే మొట్టమొదటి హార్టికల్చర్ డిగ్రీ కళాశాల మహబూబాబాద్‌కు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు.

ప్రమాణస్వీకారం చేసిన ముగ్గురు కొత్త జడ్జీలు

నవతెలంగాణ -హైదరాబాద్

హైకోర్టుకు నూతనంగా నియమితులైన ముగ్గురితో అదనపు న్యాయమూర్తులుగా చీఫ్ జస్టిస్ అలోక్ అరధే సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు. లాయర్ల కోటా నుంచి లక్ష్మీనారాయణ అలిశెట్టి, అనిల్‌కుమార్ జూకంటి, లా ఆఫీసర్ల కోటా నుంచి సుజన కళాసికంలతో అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేయించారు. వీళ్లంతా భగవంతుని సాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు. తొలుత వీళ్లను జడ్జీలుగా నియమిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన వారెంట్‌ను హైకోర్టు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ జనరల్ చదివారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో న్యాయమూర్తుల (ఫుల్‌కోర్టు) సమావేశం జరిగింది. కొత్త జడ్జీల ఫ్యామిలీ మెంబర్స్, న్యాయాధికారులు, ఏజీ బీఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ చైర్మెన్ నర్సింహారెడ్డి, బార్ అసోసియేషన్ చైర్మెన్ పల్లె నాగేశ్వర్‌రావు ఇతరులు హాజరయ్యారు.

కంప్యూటర్ సైన్స్‌కే
భారీ డిమాండ్
సీఎస్ఈ, అనుబంధ కోర్సుల్లో 94.40 సీట్లు భర్తీ
- 32 కాలేజీల్లో నిండిన వంద శాతం
- రెండోవిడత కౌన్సెలింగ్‌లో 7,417సీట్లు కేటాయింపు
- ఇంజినీరింగ్‌లో మిగిలిన సీట్లు 12,013
- రేపటి వరకే సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న రెండోవిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో సోమవారం సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో కొత్తగా 7,417 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. 25,148 మంది అభ్యర్థులు వారి సీట్లను మార్చుకున్నారని పేర్కొన్నారు. 174 ఇంజినీరింగ్ కాలేజీల్లో 82,702 సీట్లుంటే, 70,689 (85.47 శాతం) మందికి సీట్లు కేటాయించామని వివరించారు. ఇంజినీరింగ్‌లో ఇంకా 12,013 (14.53 శాతం) సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. నాలుగు యూనివర్సిటీలు, 28 ప్రయివేటు కాలేజీల్లో మొత్తం 32 ఇంజినీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లు నమోదు చేయకపోవడం వల్ల 4,701 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించలేదని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 5,610 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు బుధవారంనాటికి ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువుందని సూచించారు. ఈనెల నాలుగో తేదీ నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల తుది విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అనుబంధ కోర్సులకే భారీగా డిమాండ్ ఉన్నది. ఆయా కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. సీఎస్ఈ, ఐటీ అనుబంధ కోర్సుల్లో 56,059 సీట్లుంటే 52,922 (94.40 శాతం) సీట్లు భర్తీ అయ్యాయని వివరించారు. కేవలం 3,137 (5.6 శాతం) సీట్లు మాత్రమే మిగిలిపోయాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అనుబంధ కోర్సుల్లో 17,320 సీట్లకుగాను 13,515 (78.03 శాతం) సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఇంకా 3,805 (21.97 శాతం) సీట్లు మిగిలిపోయాయని వివరించారు. సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ అనుబంధ కోర్సుల్లో 8,125 సీట్లుంటే, 3,533 (43.48 శాతం) సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. ఇంకా 4,592 (56.52 శాతం) మిగిలిపోయాయని పేర్కొన్నారు. ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 1,198 సీట్లకుగాను 719 (60.02 శాతం) సీట్లు కేటాయించామని వివరించారు. ఇంకా 479 (39.98 శాతం) సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు వివరాలు

విద్యాసంస్థ	సంఖ్య	సీట్లు	కేటాయింపు	శాతం	మిగిలినవి
యూనివర్సిటీ	16	5,145	4,178	81.20	967
ప్రయివేటు వర్సిటీ	2	1,359	1,129	83.07	230
ప్రయివేటు కాలేజీలు	156	76,198	65,382	85.80	10,816
మొత్తం	174	82,702	70,689	85.47	12,013

ఇంటర్ ప్రవేశాల
గడువు 16 వరకు పొడిగింపు
- ఆలస్య రుసుం లేకుండా 6 వరకు అవకాశం
- ప్రయివేటు కాలేజీల్లో చేరాలంటే రూ.500 కట్టాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల గడువును ఈనెల 16 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల ఆరో తేదీ వరకు ఆలస్య రుసుం లేకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో చేరేందుకు అవకాశముందని సూచించారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను చేర్చుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వ కాలేజీల్లో ఆలస్య రుసుం లేకుండా ఈనెల 16 వరకు చేరేందుకు అవకాశముందని వివరించారు. ఈనెల ఏడు నుంచి 16 వరకు ప్రయివేటు కాలేజీల్లో చేరాలంటే రూ.500 కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశాలు పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆ కాలేజీల జాబితాను పొందుపర్చామని వివరించారు.

ఇంటర్ బోర్డు కార్యదర్శికి టిప్స్ కృతజ్ఞతలు

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ప్రవేశాలకు అవకాశం కల్పించిన ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్‌కు తెలంగాణ ఇంటర్ విద్యాపరిరక్షణ సమితి (టిప్స్) కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు టిప్స్ కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్, సమన్వయకర్త మైలారం జంగయ్య, టీజీజేఎల్ఏ-475 ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాల కారణంగా ఇంటర్ ప్రవేశాల గడువును పెంచాలంటూ తమ విజ్ఞప్తికి స్పందించిన కార్యదర్శి పై నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

రేపటి వరకు
ఈసెట్ ధ్రువపత్రాల పరిశీలన
ప్రాసెసింగ్ ఫీజు చెల్లించిన వారు 12,053 మంది

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ద్వితీయ సంవత్సరంలో (లాటరల్ ఎంట్రీ) ప్రవేశాలకు నిర్వహించిన ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఈసెట్) కౌన్సెలింగ్ ప్రక్రియలో ఇప్పటి వరకు 12,053 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకునేందుకు మంగళవారం వరకే గడువుందని తెలిపారు. బుధవారం వరకు ధ్రువపత్రాల పరిశీలనకు గడువుందని పేర్కొన్నారు. ఈనెల నాలుగు వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని వివరించారు. ఎనిమిదిన తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఇప్పటి వరకు 123 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని తెలిపారు. పూర్తి వివరాలకు https://tsecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

మల్టీపర్పస్ సెంటర్స్
విధానాన్ని రద్దు చేయాలి
గురుకుల అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలి
స్థానిక జిల్లాల్లోనే అభ్యర్థులకు పరీక్ష కేంద్రాలుండాలి
- ప్రభుత్వం హెలికాప్టర్ సౌకర్యం కల్పించాలి
- డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకుల బోర్డు ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుంచి 23 వరకు నిర్వహించే రాతపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మల్టీపర్పస్ సెంటర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరాయి. పరీక్షా కేంద్రాలను స్థానిక జిల్లాల్లోనే ఏర్పాటు చేయాలని సూచించాయి. ఒకే అభ్యర్థికి మూడు, నాలుగు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను కేటాయించడంతో నిరుద్యోగుల్లో గందరగోళం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ప్రతీ అభ్యర్థికీ హాల్‌టికెట్లను ఇవ్వాలని కోరాయి. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని గురుకుల భవన్ వద్ద ఉన్న గురుకుల బోర్డ్ కన్వీనర్ మల్లయ్య బట్టు కార్యాలయ ఆవరణలో అభ్యర్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. వారితో పోలీసులు వాగ్వాదానికి దిగారు. అనంతరం గురుకుల బోర్డ్ డిప్యూటీ కార్యదర్శి తిరుపతయ్యకు ఆయా యువజన సంఘాల బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ ప్రదీప్ మాట్లాడుతూ జేఎల్, డీఎల్, టీజీటీ, పీజీటీ, లైబ్రేరియన్ పరీక్షలు రాసే వారికి కేటాయించిన మల్టీపర్పస్ (ఒకే అభ్యర్థి మూడు జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం) విధానంతో అభ్యర్థులు నష్టపోయే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానంతో సుదూర ప్రాంతాలకు వెళ్లలేని గర్భిణీలు, వికలాంగులు, పిల్లల తల్లులతోపాటు ఆర్థిక స్తోమతలేని నిరుద్యోగులకు ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తోన్న వారికి ఈ విధానాలు నష్టం చేకూరుస్తున్నాయని విమర్శించారు. ఒకవేళ ఇదే నిబంధనలు విధిస్తే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, గురుకుల నియామక బోర్డ్ అభ్యర్థులందరికీ హెలికాప్టర్ సౌకర్యం ద్వారా పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో గత రెండు వారాలుగా భారీ వర్షాల వల్ల పరీక్ష కేంద్రాలన్నీ దుర్భర స్థితిలో ఉన్నాయనీ, ఇలాంటి సమయంలో గురుకుల బోర్డ్ తీసుకున్న నిర్ణయం అభ్యర్థులకు శాపంలా మారుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మల్లయ్య బట్టు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనీ, నిరుద్యోగులకు నష్టం వాటిల్లే విధానాలు అనుసరిస్తున్నారని వాపోయారు. అభ్యర్థులకు అందుబాటులో లేకుండా ఉంటున్నారని విమర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కన్వీనర్‌ను తొలగించాలనీ, జవాబుదారీతనంగా వ్యవహరించే అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నిర్లకంటి శ్రీకాంత్, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావీద్, పీవైఎల్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి కృష్ణ, నాయకులు రవి కుమార్ తదితర పాల్గొన్నారు.

ఒకే జిల్లాలో పరీక్ష కేంద్రాలుండాలి : టీపీటీఎల్ఎఫ్

గురుకుల పోస్టుల రాతపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఒకే జిల్లాలో కేంద్రాలను కేటాయించాలని టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. అభ్యర్థులకు వేర్వేరు జిల్లాల్లో కేంద్రాలు వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునాఉనరని ఒక ప్రకటనలో తెలిపారు.

రేపటినుంచి దోస్త్ ఇంట్రా కాలేజీ విడత
- 7 నుంచి ప్రత్యేక విడత కౌన్సెలింగ్
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఇంట్రా కాలేజీ విడత కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నుంచి ఈనెల నాలుగో తేదీ వరకు ఇంట్రా కాలేజీ విడతలో అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని తెలిపారు. ఐదున సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈనెల ఏడు నుంచి ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఈనెల 13 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశముందని తెలిపారు. ఏడు నుంచి 14 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 17న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. అదేరోజు నుంచి 21 వరకు సీట్లు కేటాయించిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కోరారు. 18 నుంచి 21 వరకు కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు.

ఉత్తర చైనాలో రెడ్ అలర్ట్

- తుపాను ధాటికి వణికిపోతున్న బీజింగ్, చుట్టుపక్కల ప్రాంతాలు
- ఇద్దరి మృతి, పలుచోట్ల ముంచెత్తిన వరదనీరు

బీజింగ్, చుట్టుపక్కల బ్రీజింగ్ : గత కొద్ది రోజులుగా దోక్సూరి తుపాను ప్రభావంతో బీజింగ్, దాని చుట్టుపక్కల ప్రాంతాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. పశ్చిమ బీజింగ్‌లోని మెంటొగు ప్రాంతంలో శనివారం నుండి అతి భారీ వర్షాలు కురిశాయి. శనివారం రాత్రి 8గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు నగరంలో సగటు వర్షపాతం 176.9 మి.మీగా గా నమోదవగా మెంటొగు జిల్లాలో సగటున 322.1మి.మీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో బీజింగ్‌లో వరద హెచ్చరికలు జారీ చేశారు. మెంటొగులో అత్యంత భారీ వర్షపాతం నమోదు కావడంతో అకస్మాత్తుగా వరదలు సంభవించాయి. పలు పల్లపు ప్రాంతాలు, శివారు ప్రాంతాలు నీట మునిగాయి. ఇద్దరు మరణించారు. వరద నీటి ప్రవాహానికి అనేక కార్లు కొట్టుకుపోయాయి. వంతెన పైనుండి వరద నీరు ప్రవహించడం కనిపిస్తోంది. పలు రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలోకి నీరు వచ్చేసింది. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో దాదాపు 5వేల మందిని పర్వత ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇంకా మరికొంతమంది తమను అక్కడ నుండి తరలించడం కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా ఉత్తర చైనాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. భారీ వర్షపాతం కారణంగా ఎక్కడికక్కడ పెద్ద మొత్తంలో నీరు నిలిచిపోవడంతో పాటూ అనేక రహదారులు దెబ్బతిన్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో బీజింగ్‌తో సహా ఉత్తరచైనాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. మెంటొగు, ఫెంగ్‌తాయ్ జిల్లాల్లో భవనాలు కూలిపడే అవకాశం వుందని, కొండ, మట్టి చరియలు విరిగిపడే ప్రమాదమందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మెంటొగుతో పాటూ బీజింగ్‌లోని ఇతర శివారు ప్రాంతాలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఫంగ్‌షాన్ జిల్లాలోని జౌకుడియన్ పట్టణంలో ఒక కంపెనీకి చెందిన 80మంది ఉద్యోగులు వరద నీటిలో చిక్కుకుపోయారు. వారిని రక్షించే చర్యలు కొనసాగుతున్నాయి.

ఏపీలో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ

- కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు ప్రతిఏడాదీ పెరుగుతున్నాయి. 2022-23లో రాష్ట్రంలో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు 2022-23లో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 20021-22లో 38,191 ఉపాధ్యాయ పోస్టులు, 2020-21లో 22,609 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 7,47,565 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణలో 11,348, బీహార్‌లో 1,87,209, ఉత్తరప్రదేశ్‌లో 1,26,028, ఝార్ఖండ్‌లో 74,357, మధ్యప్రదేశ్‌లో 69,667, పశ్చిమ బెంగాల్‌లో 54,900 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

జగన్ సర్కార్ అప్పు రూ.1,77,991 కోట్లు

నాలుగేండ్లలో రాష్ట్రంలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.1,77,991 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ఎంపీ రఘురామ కృష్ణరాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆర్థిక సంఘం సిఫారసులకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసిందని తెలిపారు. 2019 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్ అప్పులు రూ.2,64,451 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.4,42,442 కోట్లకు పెరిగిందని అన్నారు. 2014-15లో జీఎస్‌డిపిలో రాష్ట్ర అప్పుల వాటా 28.33 శాతం ఉండగా, 2023-24 బడ్జెట్ అంచనాల్లో 32.95 శాతానికి అప్పులు పెరిగాయని టీడీపీ ఎంపీ కె రామ్మోహన్‌నాయుడు అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిచ్చారు.

వైజాగ్ స్టీల్ ప్లాంటులో 5,540 పోస్టులు ఖాళీ

- ఆర్ఐఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ

ఎన్యూఢిల్లీ .వైజాగ్ స్టీల్ ప్లాంటులో 5,540 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర స్టీల్ శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. సీపీఐ(ఎం) ఎంపీ ఎఎ రహీం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023 జులై 1 నాటికి దేశంలోని స్టీల్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 8,947 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఒక్క వైజాగ్ స్టీల్ ప్లాంటులోనే 5,540 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంటులోని పెట్టుబడుల ఉపసంహరణకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని అన్నారు.

సెయిల్‌లో వైజాగ్ స్టీల్ ప్లాంటు విలీనం చేయం

సెయిల్‌లో వైజాగ్ స్టీల్‌ప్లాంటు విలీనం చేసే ప్రణాళిక లేదని కేంద్ర మంత్రి ఫగ్గస్ సింగ్ కులస్తే తెలిపారు. బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధనం ఇచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంటులో వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంటు 2021-22లో రూ.3,174.54 కోట్ల నికర విలువ ఉండగా, రూ.913.19 కోట్లు లాభం ఆర్జించిందని లోక్‌సభలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీలు జి.రంజిత్ రెడ్డి, వెంకటేష్ నేత అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కరాడ్ తెలిపారు.

రైల్వేలో 2,61,233 పోస్టులు ఖాళీలు

రైల్వేలో 2,61,233 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జులై 1 నాటికి మొత్తం రైల్వేలో 2,61,233 ఖాళీలుండగా, అందులో ఆపరేషనల్ సేఫ్టీ కేటగిరిలో 53,178 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

నడ్డాతో 'బండి' భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ సోమవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా అవకాశమిచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జేపీ నడ్డాను సన్మానించారు. పార్టీ నూతన జాతీయ ప్రధానకార్యదర్శి రాధామోహన్ అగర్వాల్‌తో కలిసి 15 నిమిషాల పాటు నడ్డాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాతీయ నాయకత్వం ఆదేశాల ప్రకారం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బండి హామీనిచ్చారు. కేంద్రంలో మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీనిచ్చారు. పార్టీ హైకమాండ్ ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధమని నొక్కిచెప్పారు.

చంద్రబాబును కలిసిన మంచు మనోజ్ దంపతులు

నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడును సీనియాక్టర్ మంచు మనోజ్ దంపతులు సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. దివంగత భూమా నాగిరెడ్డి రెండో కూతరు భూమా మౌనికారెడ్డిని మనోజ్ ఇటీవలే వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే పెండ్లి అనంతరం నగరంలో బాబును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మనోజ్ రాజకీయాల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం టీడీపీ శ్రేణుల్లో జరుగుతున్నది.

బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

- వ్యక్తిపూజ చేసే వారికే పదవులిస్తున్నారని సీనియర్ల మండిపాటు
- పార్టీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఎంపీ అరవింద్, పార్టీ జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మినర్సయ్య ఒంటెద్దుపోకడలకు పాల్పడుతూ.. పార్టీ కోసం పని చేసే వారికంటే.. వ్యక్తిగత పూజ చేసే నాయకులకే పదవులు కట్టబెడుతున్నారని బీజేపీ సీనియర్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాలకు చెందిన బీజేపీ నాయకులు జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు.

ఆర్టీసీ విలీన ప్రకటనను స్వాగతించిన కార్మిక సంఘాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడాన్ని కార్మిక సంఘాలు స్వాగతించాయి. దీనికోసం ప్రభుత్వం నియమించిన కమిటీలో యూనియన్లకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరాయి.

సంతోషం...కానీ...
వీఎస్ రావు, టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్)

టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ప్రకటన, కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయాలను స్వాగతిస్తున్నాం. కానీ తక్షణం ఆర్టీసీ కార్మికులకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలపై రాష్ట్ర మంత్రివర్గం ఎలాంటి వివరణ ఇవ్వలేదు. కార్మికులకు రెండు వేతన సవరణలు చెల్లించాల్సి ఉంది. క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ (సీసీఎస్), పెన్షన్, ఎస్‌ఆర్‌బీటీ తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలి. ప్రభుత్వం నియమించిన కమిటీ నిర్ణీత గడువులోగా నివేదిక ఇవ్వాలి.

మంచి నిర్ణయం
కే రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రం నుంచే మా యూనియన్ ఈ డిమాండ్‌ను వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ విలీనం తర్వాత, ఇక్కడ కూడా



అలాంటి నిర్ణయం తీసుకోవాలని చాలా పోరాటాలు చేశాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ తరహా నిర్ణయం తీసుకోవడం సంతోషం.

మేమే చివరి ఉద్యోగులం కాకూడదు
పీ కమాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఎన్ఎమ్‌యూ

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ప్రకటనను స్వాగతిస్తున్నాం. కానీ సంస్థకు మేమే చివరి ఉద్యోగులం కాకుండా ఉండాలని కోరుకుంటున్నాం. సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలి. అదే సమయంలో కార్మికులకూ న్యాయం చేయాలి. పెన్షన్ సహా అనేకం అంశాలపై స్పష్టత రావల్సి ఉంది.

కార్మికుల చిరకాల కోరిక
థామస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, టీఎమ్‌యూ

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే కార్మికుల చిరకాల కోరికను నెరవేర్చిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుకు కృతజ్ఞతలు. తెలంగాణ ఉద్యమకాలం నుంచి ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం పక్షాన అండగా నిలిచారు. కొంత జాప్యం జరిగినా సీఎం కేసీఆర్ కార్మికులకు మేలు చేశారు.

ఇంకా స్పష్టత రావాలి
వీ తిరుపతి, అధ్యక్షులు, టీఎమ్‌యూ

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని మంత్రివర్గం నిర్ణయించడం సంతోషం. దీనికి సంబంధించిన విధివిధానాలు వచ్చాకే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు పదేండ్లుగా కొట్లాడుతూనే ఉన్నారు. ఈ నిర్ణయం ఇప్పటికే తీసుకొని ఉంటే, అనేక ప్రాణాలు పోకుండా నిలువరించినట్టు అయ్యుండేది.

థాంక్స్...
కే హన్మంతు, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎమ్‌యూ)

ఈ డిమాండ్ సాధన కోసమే మేం యూనియన్ స్థాపించాం. ఇన్నేండ్లకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. దాన్ని స్వాగతిస్తున్నాం. విధివిధానాల ఖరారులో కార్మిక సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

కార్మిక సంఘాలకు స్థానం కల్పించండి
కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి, సీపీఐ

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. అదే సందర్భంలో ప్రభుత్వం నియమిస్తున్న కమిటీలో కార్మిక సంఘాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలి. తక్షణం ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలి.

ఎకరాకు రూ.20 లక్షలు పరిహారమివ్వాలి

- వరద ప్రాంతాల్లో సీఎం పర్యటించాలి : కాసాని జ్ఞానేశ్వర్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన బాధిత రైతులకు ఎకరాకు రూ. 20 లక్షల నష్టపరిహారంతోపాటు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే సీఎం కేసీఆర్ వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరారు. ఏరీయల్ సర్వే నిర్వహించడం ద్వారా ప్రజలు, రైతుల సమస్యలను అధ్యయనం చేసి ఆ మేరకు నిధులు కేటాయించాలని కోరారు. గ్రామాలకు గ్రామాలే మునిగిపోవడంతో ఆస్తి, ప్రాణ నష్టం పెద్ద ఎత్తున జరిగిందన్నారు సోమవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ లాంటి నగరంలోకి పోవాలన్నా రోడ్లు, డ్రయినేజీలన్నీ స్థంభించి పోయాయని గుర్తు చేశారు. చెరువులు, కుంటలే కాకుండా రోడ్లపై కూడా జనం నడవడానికి వీల్లేని పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకుని ఉండి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదికాదన్నారు. ఒక గ్రామంలో రైతు కలెక్టర్‌కు ఫోన్ చేస్తే స్పందించని దారుణ పరిస్థితి ఉందన్నార. కుంభవృష్టితో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినా, సర్కారుకు సోయి లేకుండా పోయిందన్నారు. వరద బాధిత ప్రాంతాలలో ప్రభుత్వం తక్షణ సహాయాన్ని బాధితులకు అందించాలని కోరారు. 200లకు పైగా ఉన్న ఇండ్లు



ఉన్న మొరంచపల్లి గ్రామమే లేకుండా పోయిందన్నారు. హెలికాప్టర్లను పంపి ఉంటే, ప్రజల విలువైన ప్రాణాలు దక్కిఉండేవన్నారు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విపత్కర పరిస్థితులను రాష్ట్రంలోని రైతాంగం, రైతు కూలీలు,చేతి వత్తుల వారు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల నుంచి వీరిని బయట పడవేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు జక్కిలి ఐలయ్య యాదవ్, షేక్ ఆరిఫ్, నల్లగొండ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరదబాధితుల సహాయార్థం చెక్కు అందజేత

టీడీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న వరద సహాయక చర్యల కోసం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు చెక్కును అందజేశారు.ఇందులో సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పొలంపల్లి అశోక్, పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం

- ఆక్రమణలపై త్వరలో హైకోర్టులో పిల్: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసైన్డ్ భూములతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. పేదలకు చెందిన 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను బలవంతంగా సర్కారు గుంజుకున్నదని ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం



బలవంతంగా గుంజుకుంటున్నదని తెలిపారు. బహుజన వాదిననే ముసుగులో దళితులను పదేండ్ల నుంచి కేసీఆర్ నిండా ముంచుతున్నారని విమర్శించారు. భీమ్ ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్‌ను ఉత్తర భారతదేశం నుంచి అరువుకు తెచ్చుకుంటున్నారని ఆరోపించారు. పేదల భూముల్లో స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు కడుతున్న ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్, కవిత ఫామ్ హౌస్‌లలో డంపింగ్ యార్డ్‌లు,స్మశాన వాటికలు కడితే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. పేద రైతుల దగ్గర భూములను గుంజుకుని బడా బాబులకు బినామీలకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములపై విచారణ జరిపిస్తామన్నారు. బలవంతపు ఆక్రమణలపై త్వరలోనే హైకోర్టులో పిల్ వేస్తామని తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ క్వీన్, రాష్ట్ర సెక్రెటరీ గుండెల ధర్మేంధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాచమల్ల జయసింహ, భూ రక్షణ సమితి నాయకులు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో నేరచరితులకు టికెట్లు ఇవ్వొద్దు

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చర్చావేదికలో పలువురు వ్యక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో నేరచరిత్ర ఉన్న రాజకీయ నాయకులను గుర్తించి ప్రజల దష్టికి తీసుకెళ్లాలని పలువురు వక్తలు అన్నారు. అలాంటివారికి టికెట్లు ఇవ్వొద్దంటూ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో 'ఎన్నికలు- అభ్యర్థుల ఎంపిక' అనే అంశంపై సోమవారం ఆ సంస్థ చైర్మెన్ పద్మనాభరెడ్డి అధ్యక్షతన చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకసత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీకి డబ్బు, కులం ప్రధాన అంశంగా మారిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే కనీసం రూ.40 కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే చెబితేనే కేసులు నమోదు చేయడంతోపాటు తొలగింపు, విచారణ జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. నేర వ్యవస్థను తొలగించాలంటే చట్ట బద్ధ పాలన జరగాలన్నారు. ఎన్నికల వ్యవస్థ మారాలని, నేరం చేసిన వాళ్లు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవాలని సూచించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కూతురే స్వయంగా తన తండ్రి కబ్జాదారు అని చెప్పడం శుభ పరిణామమన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిలకు ఎన్నికల్లో పోటీచేసే అర్హతలేదన్నారు. బాండ్ పేపర్‌పై ఎమ్మెల్యే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను రాసి సభలలో ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు కాకుండా 40 నియోజకవర్గాలలో రూ.200 కోట్లకుపైగానే ఖర్చు చేస్తున్నారనీ, అయినా ఎన్నికల సంఘం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సీనియర్ సంపాదకులు దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు, రాజకీయాలు పూర్తిగా వ్యాపారమయమయ్యాయని వాపోయారు. ఎలక్షన్లు ఇన్వెస్ట్‌మెంట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ప్రాఫిట్ మేకింగ్ మేనేజ్‌మెంట్‌గా మారాయని చెప్పారు. అవినీతికి పాల్పడినవారిక ఎన్నికల్లో టికెట్లు ఇవ్వొద్దని పార్టీలకు సుప్రీంకోర్టు సూచించిందనీ, అయినా అది ఎక్కడా అమలుకావడంలేదన్నారు. మునుగోడు ఎన్నికలలో ఓటు వేయడానికి లైన్లో ఉన్న ప్రజలకు డబ్బులు పంచినా ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదన్నారు.

డాంటెస్క్ నగరంపై ఉక్రెయిన్ దాడులు

- ముగ్గురు మృతి, పదిమందికి గాయాలు
- రష్యా క్షిపణి దాడిలోనూ ఇద్దరి మృతి

దాన్‌బాస్ : డాంటెస్క్ నగరంపై ఉక్రెయిన్ జరిపిన దాడిలో ముగ్గురు మరణించగా, మరో 10మంది గాయపడ్డారని జాయింట్ సెంటర్ ఫర్ కంట్రోల్ అండ్ కోఆర్డినేషన్ (జెసిసిసి) సోమవారం తెలిపింది. డాంటెస్క్ పొరుగున గల గోర్లోవ్కా పట్టణంలో మరో పౌరుడు చనిపోయాడని పేర్కొంది. నగరంలోని రెండు జిల్లాలపై మొత్తంగా బాంబు దాడులు జరిగాయని, అనేకమంది చనిపోయారని, ఒక బస్సు నాశనమైందని డాంటెస్క్ పీపుల్స్ రిపబ్లిక్ (డిపిఆర్) తాత్కాలిక అధినేత డెనిస్ పుషిలిన్ తెలిపారు. ఆ నేపథ్యంలో జెసిసిసి ప్రకటన వెలువడింది. డాంటెస్క్ రీజియన్‌లోని యసినొవతాయ పట్టణంలో నీటి ప్లాంట్ కూడా ఈ దాడిలో ధ్వంసమైందని చెప్పారు. ఈ బాంబు దాడుల్లో అనేక భవనాలు దెబ్బతిన్నాయని, విద్యుత్ సరఫరా లైన్ తెగిపోయిందని డాంటెస్క్ మేయర్ చెప్పారు. సంఘటనా స్థలంలో కాలిపోయిన అనేక వాహనాల ఫోటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తుండడం కనిపిస్తోంది. మొత్తంగా డాంటెస్క్ నగరంపై అరడజను శతఘ్నులు, క్షిపణుల దాడులు జరిగాయని జెసిసిసి తెలిపింది.

ఆదివారం సాయంత్రం నుండి సోమవారం ఉదయం వరకు ఉక్రెయిన్ 72 రౌండ్ల శతఘ్ని దాడులు జరిపింది. డాంటెస్క్, ఇతర దాన్‌బాస్ నగరాలు నిరంతరంగా ఉక్రెయిన్ దాడులకు గురవుతున్నాయి.

నివాస భవనంపై క్షిపణి దాడి :కీవ్ ఆరోపణలు

క్రివాయ్ రోగ్ నగరాన్ని లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు రెండు క్షిపణులతో దాడులు జరిపాయని హోం మంత్రి ఇగర్ క్లిమెంకో తెలిపారు. రెండో క్షిపణి ఒక పాఠశాలను తాకిందని, ఆ దాడిలో ఇద్దరు మరణించగా, 31మంది గాయపడ్డారని జనరల్ సెర్గి లిసాక్ తెలిపారు. శాంతియుతంగా వున్న నగరాలను రష్యా భయోత్పాతానికి గురి చేస్తోందని పేర్కొంటూ జెలెన్స్కీ కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. కాగా ఈ ఆరోపణలపై రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు. మిలటరీ లక్ష్యాలు మినహా పౌర లక్ష్యాల్యపై తామెన్నడూ దాడులు చేయలేదని రష్యా గతంలో కూడా పదే పదే స్పష్టం చేస్తూనే వుంది.

ఆగస్టు 15 నుంచి కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె

- టీయుఎంహెచ్ఇయూ
- కుటుంబ సంక్షేమ కమిషనర్‌కు సమ్మె నోటీస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర కేంద్రాల్లో పని చేస్తున్న ఐదు వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ- సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. వైద్యారోగ్యశాఖలో 1,520 ఏఎన్ఎంల పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ ఆగస్టు 15 నుంచి సమ్మె చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సమ్మె నోటీస్‌ను యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ. ఫసియొద్దీన్, కె.యాదానాయక్ నేతృత్వంలో నాయకులు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతామహంతికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎ.కవిత, జి.సుధాకర్, సుగుణ, కిరణ్మయి, సంపూర్ణ, సరోజ, అనిల్, శ్రీనివాస్ తో పాటు ఆదిలాబాద్, వరంగల్, హనుమకొండ, గద్వాల, నాగర్ కర్నూల్, నిజామాబాద్, హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి ఉద్యోగులు పాల్గొన్నారు. వైద్యారోగ్యశాఖలో రాష్ట్రవ్యాప్తంగా 1,520 ఏఎన్ఎంల పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌తో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఏఎన్ఎంలకు చాలా అన్యాయం జరుగుతుంది. 20 ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగాలు క్రమబద్ధీకరణ కావడం లేదు.రాత పరీక్ష, 20 మార్కుల సర్వీసు వెయిటేజి విధానం వల్ల న్యాయం జరగదు. ఈ నోటిఫికేషన్ రద్దు చేసి, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను సీనియారిటీ ప్రకారం ఖాళీ పోస్టుల్లో రెగ్యులర్ చేయాలని.... యూనియన్ ఈ సందర్భంగా డిమాండ్ చేసింది. సోమవారం కోఠిలో నిర్వహించిన సమావేశంలో భూపాల్ మాట్లా డుతూ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. ఫసియొద్దీన్, యాదానాయక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరూ సమ్మె పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్‌కేవీ, ఏఐటీయూసీ, ఇతర సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

మణిపూర్ హింసాకాండకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం

కోల్‌కతా : మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను ఖండిస్తూ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సోమవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సోవాందేవ్ చటోపాధ్యాయ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, సభలో చదివి వినిపించారు. ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 'మణిపూర్ పరిస్థితిపై ప్రధానమంత్రి ప్రకటన చేయాలి. ప్రధానమంత్రి విదేశీ పర్యటనలకు వెళ్లతున్నారు. కానీ, మణిపూర్‌కు మాత్రం వెళ్లలేకపోతున్నారు' అని మమతా విమర్శించారు. ఒకవేళ ప్రధానమంత్రికి మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించడం సాధ్యం కాకపోతే, అందుకు తమను (ఇండియా కూటమి) అనుమతించాలని అన్నారు. కాగా, ఈ తీర్మానాన్ని బిజెపి వ్యతిరేకించింది. తీర్మానంపై చర్చలో పాల్గొన్న బిజెపి, ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభ నుంచి వాకౌట్ చేసింది.

లాలూ కుటుంబానికి చెందిన రూ. 6 కోట్ల ఆస్తులు జప్తు

న్యూఢిల్లీ : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి చెందిన రూ. 6 కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి జప్తు చేసింది. ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో సోమవారం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య, మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవి, కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులకు చెందిన ఆస్తులు ఇందులో ఉన్నాయి. అయితే ఎన్ని ఆస్తులను జప్తు చేశారు, వాటి ఖచ్చితమైన విలువ ఇంకా వెల్లడి కాలేదు. రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో 2004 నుంచి 2009 వరకూ లాలూ ప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు , అభ్యర్థులకు రైల్వేలో ఉద్యోగాలు ఇచ్చి వారి వద్ద నుంచి అతి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేశారనే ఆరోపణలతో ఈ కేసు నమోదయింది. ముందుగా ఈ కేసులో సిబిఐ విచారణ ప్రారంభించింది. ప్రస్తుతం ఇడి దర్యాప్తు చేస్తోంది.

ఆగస్టు, సెప్టెంబరుల్లో సాధారణ వర్షపాతమే : ఐఎండి అంచనా

- జూలైలో అంచనాకు మించి వర్షపాతం నమోదు

న్యూఢిల్లీ : రుతుపవనాల కారణంగా రానున్న ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో దేశంలో ఎక్కువ ప్రాంతాల్లో సాధారణ వర్షపాతమే నమోదు కానుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే తూర్పు, మధ్య భారతదేశంతో పాటు, ఈశాన్యంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని తెలిపింది. హిమాలయాల వెంబడి కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్రా ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను తెలిపారు. జూలై నెలలో దేశవ్యాప్తంగా 13 శాతం అధికంగా వర్షపాతం నమోదయిందని చెప్పారు. అయితే తూర్పు, ఈశాన్య భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో 1901 సంవత్సరం కంటే తక్కువ వర్షపాతం నమోదవగా, వాయువ్య భారతదేశంలో 2001 తరువాత అత్యధిక వర్షపాతం (258.6 మీమీ) నమోదయిందని తెలిపారు. మొత్తంగా ఈ రుతుపవనాల సీజన్‌లో జూన్‌లో దేశవ్యాప్తంగా 9శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, జులైలో 13శాతం అధికంగా వర్షపాతం నమోదయిందని చెప్పారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ అంచనా వేసిన వర్షపాతం కంటే 5 శాతం అధికంగా (445.8 మీమీ) వర్షపాతం కురిసిందని చెప్పారు. భారత్‌లో రుతుపవనాల సీజన్ మొత్తం నాలుగు నెలల్లో తొలి రెండు నెలలను జూన్, జూలైను తొలి అర్ధభాగంగానూ, ఆగస్టు-సెప్టెంబరు నెలలను రెండో అర్ధభాగంగానూ పేర్కొంటారు.

మణిపూర్ హింసాకాండపై ఆందోళన

- గోవాలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై రెండు రోజుల వేటు

పనాజీ : మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసినందుకు గోవా అసెంబ్లీ నుంచి మొత్తంగా ఏడుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రెండు రోజుల పాటు స్పీకర్ సస్పెండ్ చేశారు. సోమవారం సభలో ప్రశ్నోత్తరాల సమయం తరువాత మణిపూర్ హింసాకాండపై చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. సభ్యులంతా నల్లటి దుస్తులు ధరించి ఆందోళనకు దిగారు. 'మణిపూర్ సమస్యపై కేంద్ర హోం శాఖ దృష్టి పెట్టింది, పార్లమెంట్‌లో చర్చ జరుగుతుంది. కాబట్టి అసెంబ్లీలో చర్చించనవసరం లేదు' అని స్పీకర్ రమేష్ తవాడ్కర్ సమాధానం ఇచ్చారు. ఈ సమాధానంతో సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు 'మణిపూర్', 'మణిపూర్' అంటూ నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించారు. అధికార సభ్యులు వారిని మాట్లాడకుండా అడ్డుకున్నారు. దీంతో మార్షల్స్‌తో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను స్పీకర్ బయటకు పంపించారు. అనంతరం ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, ఇతర మంత్రులు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో కాంగ్రెస్, ఆప్, గోవా ఫార్వర్డ్ పార్టీ, రివల్యూషనరీ గోన్స్ పార్టీ ఎమ్మెల్యేలను సోమవారం నుంచి రెండు రోజుల పాటు స్పీకర్ సస్పెండ్ చేశారు. గోవా అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జులై 18న ప్రారంభయ్యాయి. ఆగస్టు 10 వరకూ జరగనున్నాయి.

నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
August 01 to 31
నవతెలంగాణ
వార్షికోత్సవం
ప్రత్యేక అనుబంధం
హైదరాబాద్ | మంగళవారం | 01 ఆగస్టు | 2023 | www.navatelangana.com | ADVT FEATURE



ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



సరళీకరణ దోపిడీ విధానాలకు ప్రజా ప్రత్యామ్నాయంగా, నగర ప్రజల సమస్యలను, పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపుతూ, కార్మిక పోరాటాలకు అండగా నిలబడి తొమ్మిదో వసంతంలోకి ప్రవేశిస్తున్న నవ తెలంగాణకు అభినందనలు. **ఎం.శ్రీనివాస్. కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ, సీపీఐ(ఎం).**



నిజాలని నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక. ప్రజా పక్షం వహిస్తూ పాలక ప్రభుత్వాల విధానాలను నిశితంగా విమర్శిస్తూ గట్టి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న నవ తెలంగాణ దినపత్రిక అంచెలంచెలుగా మరింత ఎదగాలని ఆకాంక్షిస్తూ 8వ వార్షికోత్సవం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. **పి.సత్యం, కార్యదర్శి, మేడ్చల్- మల్కాజిగిరి కమిటీ, సీపీఐ(ఎం).**



నిజమైన ప్రజా గొంతుకగా, వారి సమస్యలను సమాజానికి తెలియజేయడంలో విశేష కృషి చేస్తున్న నవతెలంగాణ దినపత్రిక నిర్వాహకులకు పత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. **మహమ్మద్ అబ్బాస్, కార్యదర్శి హైదరాబాద్ సౌత్ జిల్లా, సీపీఐ(ఎం).**

ప్రజల పక్షాన

నిత్యం పోరాటం

▶ 9వ వసంతంలోకి "నవతెలంగాణ" ▶ ప్రజల సమస్యలు పాలకుల దృష్టికి

నవతెలంగాణ - సిటీ బ్యూరో

నవతెలంగాణ ప్రజల గొంతుక.. ప్రగతిశీల భావాలకు వేదిక. కార్పొరేట్ పత్రికల్లా దీనికి పెట్టుబడిదారులు లేరు. దీనికి ప్రజలే పునాది. నిఖార్సయిన జర్నలిజం, నిబద్ధతతో కూడిన సిబ్బంది, విలేకర్ల అంకితభావమే పత్రికకు కొండంత ధైర్యం. అందుకే ఎవరికీ భయపడకుండా, దేనికి తలగ్గ కుండా తెలంగాణ ప్రజల కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్నది. అణగారిన వర్గాల గొంతుకగా, అణిచివేయబడిన కార్మికులకు అండగా ముందుకు సాగుతున్నది. విద్యార్థి, మేధావుల చర్చలకు వేదికగా, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల వైఖరిపై ఎప్పటికప్పుడు కథనాలను ప్రచురిస్తూనే ఉంది. అనుదినం..జనస్వరంతో ఎనిమిది వసంతాలు పూర్తి చేసుకుని సగర్వంగా తొమ్మిదో వసంతంలోకి అడుగుపెట్టింది.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించాక ఎన్నో పత్రికలు పుట్టుకొచ్చాయి. అందులో ఎన్ని ప్రజా సమస్యలు వెలికి తీస్తున్నాయి. ఎన్ని ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయనేది జగ మెరిగిన సత్యం.కాలంతో పాటు ప్రింట్‌మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో మార్పులు వచ్చాయి. యూట్యూబ్ ఛానళ్లు పెరిగాయి. సోషల్ మీడియాలో ఎవరికివారే నచ్చింది రాసుకుంటున్నారు. అవసరమే కావచ్చు. కానీ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాల్సిన పత్రికలు పెట్టుబడిదారు లకు కొమ్ముకాస్తున్న పరిస్థితి కూడా చాలానే చూస్తున్నాం. ప్రజల చేత



ఎన్నుకోబడిన పాలకులు వారి బాగోగులు పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తే తట్టి లేపాల్సిన బాధ్యతను పత్రికలు విస్మరిస్తుంటే ప్రజల బాధలు ఎవరికి చెప్పుకోవాలి? వారి జీవితాలు ఏం కావాలి? అనేది నేడు ఆందోళనకరం. అవును.. ప్రశ్నిస్తే ప్రకటనలు ఇవ్వరేమోనని యాజమాన్యాల ఆందోళన. పాల కులకు 'జీ హుజూర్' అంటూ వార్తలు రాస్తూ దిగజారుతున్న దుస్థితి. కానీ నవతెలంగాణ లాంటి నిజాయితీ గల పత్రికకు ప్రజలతోనే తప్ప ప్రభుత్వాలతో పని లేదని చెప్పక తప్పదు.అందుకే సమా జంలో జరుగుతున్న కులవివక్ష, అణచివేత, అంటరానితనం, శ్రమ దోపిడీ, మూఢత్వం, మత తత్వం, విద్వేషపు రాజకీయాలన్ని రూపు మాపేందుకు పత్రిక నిరంతరం కృషి చేస్తున్నది. అందుకే ఎవరెన్ని ఉచ్చులు బిగించినా, పత్రిక గొంతు నొక్కాలని చూసినా అది సాధ్యం కాలేదు కదా. మరింత పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో ఉజ్వలిస్తున్నది. ప్రజలకు దగ్గరవుతున్నది. నేడు దేశాన్ని కాషాయికారణ చేయాలనే కుట్రలు జరుగుతున్నాయి. కులం,మతం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారు. విభజించి, పాలించడం వారు చెప్పుకుంటున్న ధర్మం. మైనార్టీ ప్రభుత్వాలను పడగొట్టి అధికారంలోకి రావడం వారికి వెన్నతో పెట్టిన విద్య. చట్టసభల్లో ఉన్నవారే ప్రజాస్వామ్యపు హక్కులను నిర్భందంగా కాలరాయడం వారి విధి నిర్వహణలో ఓ భాగమైంది. ప్రజలకు ఇష్టమైన తిండి తినే హక్కులేదు. నచ్చిన బట్ట కట్టుకునే పరిస్థితి లేదు.ఇలాంటి దేశంలో మనం జీవిస్తున్నామా అనే సందేహం రాకముందే కుల,మత రాజకీయాలకు ఓ అడ్డుకట్ట వేయాలి. నాడు బ్రిటీష్ వారిని దేశం నుంచి తరిమికొట్టడానికి ప్రజలు జాతీయోద్యమం నిర్వహించి విజయం సాధించారు. అదే స్ఫూర్తితో చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఈ నేల వేదికయింది. నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడింది. అలాంటి తెలంగాణలో నేడు మతం మాటున హింస పెట్రేగిపోతుంటే సంధించాల్సిన అక్షరం పెట్టుబడి మీడియాలో వీగి పోతుంటే 'నవతెలంగాణ' లాంటి పత్రిక ప్రజల్ని చైతన్యం చేసే బాధ్యతను తన మీద వేసుకున్నది. రోజు రోజుకూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు పాలకులు అనేక ప్రయత్నాలు చేస్తు న్నారు. ఎన్నికలు ఇప్పుడు కండ్ల ముందు కనిపిస్తుంటేఉచితాలు, పథకాల మీద చర్చలు జరుగుతుంటే ప్రజలు ప్రశ్నించడం మానేసి ఆశించేలా ఉండాలనేది వన్నాగం. వారి ప్రలోభాల్లో కొట్టుకుపోయే ప్రమాదం ముంచు కొస్తున్నది. ఇలంటప్పుడే ప్రజాస్వామ్య నాలుగో స్తం భంగా పిలువబడుతున్న

మిగతా 2వ పేజీలో...

ప్రజల పక్షాన నవతెలంగాణ నిత్యం పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

మీడియా తన సత్తా చూపాలి. అందుకే ప్రజా ఉద్యమాలు పెల్లుబుకుతున్న తరుణంలో వారికి అండగా నిలబడి వారి హక్కులకు మన గొంతుకను కలపాల్సిన అవసరం ఉన్నది. ప్రజా ఆకాంక్షలకనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అసంతృప్తితో ఉన్న మాట వాస్తవం. కానీ అంతకన్నా ముందుగా మతతత్వాన్ని ఎదుర్కోకుంటే ప్రశ్నించే హక్కును కూడా హరించే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే ఎంతో మంది సాహితీకారులు, మేధావులపై ఉపా చట్టాన్ని ప్రయోగిస్తే వారంతా చెరసాలల్లో బంధీలుగా మగ్గుతున్నారు. ఇలాంటి సున్నితమైన, విపత్కర పరిస్థితుల్లో పత్రికలు అక్షరాలకు మరింత పదును పెట్టాలి.మతం మాటున జరుగుతున్న అరాచకాల్ని, అధికార వ్యామోహాన్ని ప్రజలకు అర్థం చేయించాలి. వారిని సరైన మార్గంలో నడిపించాలి.



మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌స్పెక్టర్లు

నవతెలంగాణ-బేగంపేట్



బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన పలువురు సీఐలు సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసంలో మంత్రిని మహంకాళి సీఐగా బదిలీ పై వచ్చిన కే పరశురాం, ఎస్ఆర్‌నగర్ సీఐగా వచ్చిన పీవీ రాంప్రసాద్, మోండా మార్కెట్ సీఐగా వచ్చిన రామకృష్ణలు కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ దోత్రా ఐఏఎస్ సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను రాష్ట్ర సచివాలయంలోని చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.



"క్యాచ్ ద మసాలా" ఆఫర్ ప్రకటించిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తన వినియోగదారుల కోసం కొత్త "ఫ్రీడమ్ క్యాచ్ ద మసాలా" ప్రమోషనల్ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఆఫర్‌లో వినియోగదారుడు 1 లీటర్ పౌచ్/ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బాటిల్ కొంటే రూ. 10 విలువైన 1 క్యాచ్ గరం మసాలా ప్యాక్‌ను ఉచితంగా పొందుతారు. ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, విటమిన్లు ఏ అండ్ డీ తో సమృద్ధి చేశారు. దీనిలో సహజంగా లభించే విటమిన్ ఈ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది మొత్తం కుటుంబానికి ఆరోగ్యకరమైన ఎంపిక. సన్‌ఫ్లవర్ ఆయిల్ కు సంబంధించి ప్రముఖ బ్రాండ్ ఫ్రీడమ్. ప్రస్తుతం భారతదేశంలో సన్‌ఫ్లవర్ ఆయిల్ కేటగిరీలో మార్కెట్ వాటా ప్రకారం నెంబర్ 1 స్థానంలో ఉంది.

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ తాము కొత్త ఆఫర్‌ను అందిస్తున్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. వినియోగదారులకు విలువను పెంచడంతో పాటుగా వారికి ఉత్సాహాన్ని సృష్టించడానికి, నిర్వహించడానికి తాము ఎల్లప్పుడూ మార్గాలను అన్వేషిస్తామని చెప్పారు. ఫ్రీడమ్ క్యాచ్ ద మసాలా ఆఫర్‌తో కస్టమర్లకు ఫ్రీడమ్ టు ఈట్, ఫ్రీడమ్ టు ఎంజాయ్ లభిస్తుందని తాము ఆశిస్తున్నామని అన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-నాచారం



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్ఎఫ్ సి నగర్ లో రూ. 12.4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు. కాలనీలోని ప్రధాన రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధిలో మల్లాపూర్ డివిజన్‌ను గ్రేటర్ లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, నాయకులు వై మల్లేష్, అరుణ, మల్కయ్య, స్వామి, సాంబశివరావు పాల్గొన్నారు.







అవార్డులలో పీర్జాదిగూడ మేటి

- మూడేండ్లలోనే రూ.3వందల కోట్లతో అభివద్ధి
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి సారథ్యంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు
- తాజాగా ఆకుపచ్చని నగరంగా హరితహారం అవార్డు
- మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్ అవార్డు
- జాతీయ స్థాయిలో ఇండియాన్ స్వచ్ఛతా లీగ్ అవార్డు
- ప్లాస్టిక్ ఫ్రీ పట్టణంగా పీసీబీ నుంచి అవార్డు



(కల్మూరి ఎల్లయ్య)

హైదరాబాద్ పేరు వినగానే చార్మినార్.. వరంగల్ పేరు వినగానే వెయ్యి స్థంబాల గుడి గుర్తుకు వచ్చినట్టుగానే ప్రస్తుతం పీర్జాదిగూడ పేరు వినగానే చాలా మంది ప్రజలకు అభివృద్ధి గుర్తుకు వస్తుంది. పల్లె నుంచి నగరంగా మారిన పీర్జాదిగూడ అనతి కాలంలోనే అభివృద్ధికి చిరునామాగా మారింది. మేయర్ జక్క వెంకట్ రెడ్డి సారథ్యంలోని పాలకవర్గ సభ్యులు ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. కొద్ది సంవత్సరాల కిందటి వరకు సకల సమస్యలకు నెలువుగా ఉన్న పీర్జాదిగూడ నేడు రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా గుర్తింపును సొంతం చేసుకుంది. ఈ క్రమంలోనే జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయిలో గతంలో ఏ మున్సిపాలిటీకి రానన్ని అవార్డులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ దక్కించుకుంది. 2019 జూలై 23వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన పీర్జాదిగూడలో 2020 జనవరి 27వ తేదీన మేయర్ జక్క వెంకట్ రెడ్డి సారథ్యంలో తొలి పాలకవర్గం కొలువు దీరింది. 2014 నుంచి నేటి వరకు [illegible] రూ.3వందల కోట్ల నిధులతో ఈ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు జరుగగా, గడిచిన మూడేండ్లలో అద్వితీ యమైన ప్రగతిని నమోదు చేసుకొని అభివృద్ధిలో అనేక మెట్రో నగరాలతో పోటీ పడుతుండటం విశేషం.



ఆకుపచ్చని పట్టణంగా...

పీర్జాదిగూడలో మొత్తం జనాభా 1,25,000 ఉంటే సుమారు 1,250 మందికి ఒక పార్కు చొప్పున మొత్తం 26 డివిజన్లలో సుమారు రూ.90.90 లక్షల నిధులు వెచ్చించి 100 పార్కులను నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో సుమారు 85 శాతం పార్కులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరో 15శాతం పార్కుల పనులు వివిధ దశలలో ఉన్నాయి. రూ.164 లక్షలను వెచ్చించి సుమారు 31 ప్రాంతాల్లో ఒపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. కార్పొరేషన్ పరిధిలో 115 గుర్తింపు పొందిన కాలనీలుండగా, 258.54 కిలోమీటర్ల పొడవున రోడ్లు విస్తరించి ఉన్నాయి. రూ.4,483.78 లక్షల నిధులతో అన్ని కాలనీల్లోను సీసీ, బీటీ రోడ్లను నిర్మించారు. రూ.89.82 లక్షలతో డివైడర్‌లను నిర్మించి బ్యూటిఫికేషన్ చేశారు. కార్పొరేషన్ పరిధి లో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుంది. రూ.3.80కోట్లతో సమీకృత వ్యర్థ పదార్థాల పార్కును నిర్మించి తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువును, పొడిచెత్తను రాంకీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి తరలిస్తున్నారు. అలాగే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ.1.03 కోట్ల నిధులను వెచ్చించి ఎఫ్ఎస్‌టీపీ (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మించారు.

పబ్లిక్ టాయిలెట్స్...

రూ.114.5 నిధులతో సుమారు 13 (48 సీట్లు) పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించారు. ఇందులో ప్రత్యేకంగా మహిళలకు షీ టాయిలెట్‌ను కూడా నిర్మించారు. సర్వ కులాలు, సకల మతాల ప్రజల కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3కోట్ల స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్, మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన వైకుంఠదామం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని సాక్షాత్తు ముఖ్యమంత్రి కేటీఆర్ ప్రకటించారు. రూ.7.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మాంసాహార, శాఖాహార మార్కెట్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రూ.87.85 లక్షల నిధులతో 88 స్ట్రీట్ వెండింగ్ జోన్ల (88 షాపులు)ను నిర్మించారు. రూ.12లక్షలతో కమ్యునిటీ హాల్‌ను, రూ.15లక్షలతో తెలంగాణ క్రీడా ప్రాంగణంను నిర్మించారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా (స్థానిక సంస్థలలో) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రూ.30లక్షలతో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.26లక్షల నిధులతో బస్తీ దవాఖానను, రూ.12లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. రూ.1.50 కోట్ల మున్సిపల్ నిధులతో పాటు, సీడీపీ, పోలీసు శాఖ నిధులతో అన్ని కాలనీల్లో సీసీ కెమరాలను ఏర్పాటు చేశారు. ఖాళీ స్థలాలను గుర్తించి పార్కులను, జిమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు సుమారు 64 ఖాళీ ల్యాండ్ పార్సిల్స్‌ను గుర్తించి రూ.540.2లక్షల నిధులతో కాపౌండ్‌వాల్స్‌ను నిర్మించారు. టీఎస్‌బీపాస్‌లో భాగంగా 100శాతం ఆన్‌లైన్‌లో విధానంలో పారదర్శకంగా ఇంటి అనుమతుల జారీ.

ఆహ్లాదంగా మినీ ట్యాంక్ బండ్....

రూ.14.90కోట్ల నిధులతో పీర్జాదిగూడ పెద్ద చెరువుకు రిటైనింగ్ వాల్‌ను నిర్మించడంతో పాటు మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజలందరికీ రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో రూ.39.10 కోట్లతో రిజర్వాయర్లను నిర్మించడంతో పాటు అనుమతి ఉన్న ప్రతీ ఇంటికి అర్బన్



మిషన్ భగీరథలో భాగంగా నల్లా కనెక్షన్లను అందించడం జరుగుతుంది. పేదలకు ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్‌ను జారీ చేస్తున్నారు. వరద నీటికి శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రూ.110కోట్ల నిధులతో భూగర్భ పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. కోవిడ్ - 19 మహమ్మారి విలయతాండవం చేస్తున్న సమయంలో దేశంలోనే ప్రప్రథమంగా ఒక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోవిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి కోవిడ్ రోగులకు మెరుగైన చికిత్స అందించిన ఘనత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు దక్కింది. అలాగే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసిన సమయంలో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించారు. సెట్విన్‌ను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 1200 మంది మహిళలకు, యువతకు ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పించారు.

స్వీకరించిన ప్రధాన అవార్డులు

- మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ నుంచి స్వచ్ఛ నగరంగా జాతీయ అవార్డు.

- స్వచ్ఛ భారత్ మిషన్- స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా 2018లో సౌత్‌జోన్‌లోనే బెస్ట్ సిటీ ఇన్ ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీస్ విభాగంలో స్వచ్ఛ సిటీ జాతీయ స్థాయి అవార్డు.

- మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ నుంచి 2019లో బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో భాగంగా స్వచ్ఛ్ సిటీ జాతీయ అవార్డు.

- కేంద్ర ప్రభుత్వం నుంచి ఇండియన్ స్వచ్ఛతా లీగ్-2022 అవార్డు.

- తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు-2023ను ఇటీవల మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్వీకరించారు.

- రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి 2022-23లో ఉత్తమ సాలిడ్ వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నగరంగా రాష్ట్ర స్థాయి అవార్డు.

- తెలంగాణ ప్రభుత్వం నుంచి 2022 ఓడీఎఫ్ ం ం నగరంగా రాష్ట్ర స్థాయి అవార్డు. వీటితో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పీర్జాదిగూడ అనేక అవార్డులను, ప్రశంస పత్రాలను అందుకుంది.

అద్వితీయమైన ప్రగతి...



తక్కువ కాలంలోనే అద్వితీయమైన అభివృద్ధిని సాధించాం. మా సంకల్పానికి సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి సహకారం తోడవడంతో నేడు పీర్జాదిగూడ ఒక మోడల్ సిటీగా మారింది. భవిష్యత్తులో పీర్జాదిగూడను దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి చేస్తామనే నమ్మకం ఉంది. కార్పొరేషన్ పాలకవర్గ సభ్యులందరం ప్రగతిశీల స్ఫూర్తిని కొనసాగిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాం.

-జక్క వెంకట్ రెడ్డి, మేయర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్వరూపం

కార్పొరేషన్ ఆవిర్భావం	- 2019 జూలై 23
విస్తీర్ణం	- 11.05 చదరపు కిలోమీటర్లు
మొత్తం జనాభా	- 1,25,000
మొత్తం ఇండ్లు	- 34000
మొత్తం వార్డులు	- 26
కోఆప్షన్ సభ్యుల సంఖ్య	- 5
మొత్తం ఉద్యోగులు	- 353 (రెగ్యలర్ ఉద్యోగులు - 16, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు - 337).

నవతెలంగాణ
వార్షికోత్సవం
ప్రత్యేక అనుబంధం
హైదరాబాద్ | మంగళవారం
01 ఆగస్టు - 2023
IV
ADVT FEATURE



సమస్యలు పరిష్కరించడంలో ముందున్న నవతెలంగాణ

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

నిరంతరం ప్రజల్లో మమేకమై వారి సమస్యల పట్ల వార్తా కథనాలను అందించి ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుంటుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య సామాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆయన సోమవారం నవతెలంగాణతో మాట్లాడుతూ సమాజం పట్ల , ప్రజా సమస్యలపై మంచి అవగాహన పట్టు ఉన్న పాత్రికేయులను కలిగి ఉన్న నవ తెలంగాణ దినపత్రిక ఆవిర్భవించి ఎనిమిది సంవత్సరాలు పూర్తిగా చేసుకుందని.. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నిజాన్ని నిర్భయంగా విశ్లేషించిన వార్త కథనాలతో నవతెలంగాణ పత్రిక ప్రజల్లో నమ్మకాన్ని సంపాదించుకుందని ఆయన పేర్కొన్నారు. నవతెలంగాణ పత్రిక ఎల్లప్పుడూ కార్మిక, కర్షక, బడుగు ,బలహీన వర్గాలు, పేద ,మధ్యతరగతి ప్రజల సమస్యలను వెలికి తీయడంలో నిరంతరం కృషి చేస్తున్నదని అన్నారు. నవతెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని మరింత అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.

స్వచ్ఛ మీర్ పేట్ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- నవతెలంగాణ యాజమాన్యానికి శుభాకాంక్షలు
- మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణి



నవతెలంగాణ - మీర్ పేట్

స్వచ్ఛ మీర్‌పేట్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ అల్లూరి వాణి అన్నారు. పరిసరాల పరిశుభ్రతనే ఆరోగ్యానికి రక్షణ ఇస్తూ మనిషి జీవిత కాలన్ని పెంచుతుందని అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పత్రికలో పనిచేసే ఉద్యోగులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం వర్షాలు భాగా కురుస్తున్నాయన్నారు. అంటూ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, ప్రజలు గమనించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని జీవిత కాలం పెరుగుతుందని పేర్కొన్నారు. అందుకే కార్పొరేషన్ లో ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై, గల్లీలల్లో చెత్త వేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వచ్ మీర్ పేట్ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యస్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని, చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎస్ఎస్‌సీ పరీక్షలలో ఉత్తీర్ణులు ఆయన విద్యార్థులకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు పంపిణి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర రోడ్డులో చిరు వ్యాపారం చేసుకునే 262 మంది వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులను సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తన నివాసం వద్ద కార్యాలయంలో పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వీటి పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన కృషి స్ట్రీట్ వెండర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ మహేష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జెనరల్ సెక్రెటరీ కృపాలాని, జాయింట్ సెక్రటరీ రవి వర్మ సూర్య నారాయణ, శివ, ట్రెజరర్ ఏ. రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు ప్రజాశక్తిగా నేడు నవతెలంగాణగా..
నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం

(ఐనేని భగవంతరావు)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తిగా తెలుగు దినపత్రికగా ఆవిర్భవించి రాష్ట్ర విభజన అనంతరం నవతెలంగాణ దినపత్రికగా ప్రారంభమై నాటి నుంచి నేటి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై విశ్లేషించిన వాస్తవిక కథనాలతో వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల పక్షాన నిలుస్తుంది నవ తెలంగాణ.

నవ తెలంగాణ దిన పత్రిక రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ ప్రధానంగా కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల, పేద ,మధ్య తరగతి వర్గాలకు పక్షాన నిలుస్తూ వారి సమస్యలపై దృష్టి సారించి విశ్లేషించి, వాస్తవిక కథనాలు పరిచరిస్తూ, ప్రభు



త్వాలకు ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తుంది. ఎటువంటి వ్యాపార దక్పథం లేని నవతెలంగాణ పత్రిక నేడు వ్యాపార దక్పథంతో ఉన్న యజమాన్యాల నిర్వహణలో నడుస్తున్న పలు పత్రికలకు ధీటుగా దూసుకెళ్తోంది. రాజకీయం ,సమాజం పట్ల అవగాహన ,నిరంతరం ప్రజా సమస్యలపై విశ్లేషించే పాత్రికేయులను కలిగిన నవతెలంగాణ దినపత్రిక ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వార్తా కథనాలను ప్రచురిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వారి పక్షాన నిలుస్తుంది. స్వాతంత్ర్యం ,ప్రజా స్వామ్యం కోసం మన దేశ ప్రజలు సాగించిన సుదీర్ఘ పోరాటంలో శత్రువులకు వ్యతిరేకంగా బలమైన ఆయుధంగా పత్రికలు ఘనమైన పాత్రను పోషించాయి. ప్రధానంగా కమ్యూనిస్టు పత్రికలు ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించాయి. కమ్యూనిస్టు ఉద్యమంలో కమ్యూనిస్టు పత్రికల చరిత్ర ముడిపడి ఉంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పత్రికలు వీరోచిత ,రాజీలేని పోరాటం సాగించాయి. దాంతో కమ్యూనిస్టు పత్రికలు పాలకుల అణిచివేత విధానాలకు గురయ్యాయి. దేశంలో జరిగిన వీరోచిత పోరాటాలన్నింటిలో కమ్యూనిస్టు పత్రికల పాత్ర స్లాగనీయమైనదని చరిత్ర చెబుతోంది.